ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 81 పేజీలు: 16 వెల: 6.50

అంబర్ కోటను సందర్శించిన జెడి వాన్స్ ఫ్యామిలీ
5లో
పార్లమెంటే సుప్రీం: ధన్‌ఖడ్ వ్యాఖ్యల దుమారం



# కాశ్మీర్‌లో పర్యాటకులపై 'ఉగ్ర' దాడి

**శ్రీనగర్, ఏప్రిల్ 22 :** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు మళ్లీ రెచ్చిపోయారు.. ప్రముఖ టూరిస్ట్ స్పాట్ పహల్ గాంవ్ పర్యాటకులను టార్గెట్ చేస్తూ కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 27 మందికిపైగా చనిపోయారు.మరో 20 మందిపరిస్థితి విషమంగా ఉంది. జమ్ముకశ్మీర్‌లో ఇటీవలికాలంలో జరిగిన అతిపెద్ద ఉగ్రకాల్పుల ఘటన ఇదేనని సిఎం ఓమర్ అబ్దుల్లా అన్నారు. ఈసంఖ్య మరింతగాపెరగవచ్చని అంచనా. మృతుల్లో ఒడిశా, కర్ణాటకనుంచి వచ్చిన యాత్రీకులు కూడా ఉన్నారు. అంతేకాకుండా అమర్‌నాథ్ యాత్ర కావడంతో దేశంలోని పలు రాష్ట్రాలనుంచి వచ్చిన యాత్రీకులున్నారు. ఒడిశా, తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి వచ్చిన యాత్రీకులు బైసారన్‌ప్రాంతంలో ఉన్నట్లు అంచనా. మరో 20 మందికి పైగా గాయాలయ్యాయి. మొత్తం 27మంది మృతి చెందారని తెలుస్తోంది. గాయపడ్డ వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మిని

## అనంత్‌నాగ్ జిల్లా పహాల్‌గాంవ్‌లో 27 మందిమృతి మరో 20 మందికి గాయాలు

స్విట్జర్లాండ్‌గా పేర్కొంటున్న పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ఉగ్రమూకలు లక్ష్యంచేసుకున్నాయి. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి భారీగా భద్రతా బలగాలు చేరుకున్నాయి. కాల్పులు జరిపిన ఉగ్రవాదుల కోసం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు జల్లెడపడుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలప్రాంతంలో బైసరన్‌ప్రాంతంలో ఉన్న సుమారు 40 మంది పర్యాటకులను అటవీ ప్రాంతంనుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. ఆ తర్వాత విచక్షణరారహితంగా >>2


మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు వేంకటేశ్వరస్వామి ప్రతిమను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# అమిత్‌షాతో చంద్రబాబు భేటీ

## బిజెపి రాజ్యసభ సీటు తమిళనాడు అన్నామలైకి ఖరారు?

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సమగ్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలుగా అండగా ఉందని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి రాష్ట్రం చేపట్టిన ప్రతి కార్యచరణకు కేంద్రం మద్దతుగా నిలుస్తోందన్నారు.విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన చంద్రబాబు మంగళవారం ఢిల్లీలో పర్యటించారు.కేంద్ర అంతరంగిక (హోమ్) శాఖ మంత్రి అమిత్‌షాను ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు అమిత్‌షా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంటకుపైగానే అమిత్ షాతో చంద్రబాబు మాట్లాడారు. >>2

# కసిరెడ్డిపై సిట్ విచారణ పూర్తి

## రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరచనున్న సిట్



**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిపై సిట్ విచారణ ముగిసింది.సిట్ కార్యాలయంలో దాదాపు 12 గంటల పాటు విచారణ సాగింది. ఈ కేసుకు సంబంధించి సిట్ సేకరించిన ఆధారాలను చూపించి రాజ్ కసిరెడ్డిని అధికారులు ప్రశ్నించారు. కొన్ని అంశాలు తనకు తెలియదని, సంబంధం లేదని కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి నుంచి సిట్ బృందం కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన తర్వాత వైద్య పరీక్షల నిమిత్తం రాజ్‌ను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కసిరెడ్డిని విజయవాడకోర్టులో సిట్‌అధికారులు హాజరు పర్చనున్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ >>2

# నేడు టెన్త్ ఫలితాలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను నేడు ఉదయం విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. టెన్త్ రెగ్యులర్‌తో పాటు సార్వత్రిక విద్యాపీఠం పది, ఇంటర్మీడియట్ ఫలితాలు కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక, ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 6.19 లక్షల మంది విద్యార్థులు >>2

# సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు



**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ హయాంలో ముంబయి నటిపై నమోదైన అక్రమ కేసులో సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులును సిఐడీ పోలీసులు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో అరెస్ట్ చేశారు. జగన్ హయాంలో పిఎస్సార్ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. జగన్‌కు ఆయన అత్యంత సన్నిహితుడిగా వ్యవహరించారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న ఆంజనేయులును హైదరాబాద్ నుంచి ఎపి సిఐడి కార్యాలయానికి తరలించారు. ముంబయి నటి కేసులో ఆయన్ను సిఐడి పూర్తి స్థాయిలో విచారించనుంది.
పిఎస్ఆర్‌తో పాటు పలు కీలకపత్రాలను సిఐడి పోలీసులు వెంట తీసుకొచ్చారు. ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న కేఆర్ సూర్యనారాయణను తుపాకితో బెదిరించారని పిఎస్ఆర్ ఆంజనేయులుపై గుంటూరు సిఐడి పిఎస్‌లో మరో కేసు నమోదయ్యింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని పిఎస్ఆర్ ఇంటి వద్ద సోమవారం సిఐడి పోలీసులు పరిశీలించారు. దీన్ని గమనించిన పిఎస్ఆర్ బేగంపేటలోని ఆయన >>2

# డిస్కంల ఆర్థిక పరిపుష్టికి సంస్కరణలు తప్పనిసరి


మంగళవారం విజయవాడలో జరిగిన నాలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రమంత్రి శ్రీపాద యశో నాయిక్

## కేంద్ర విద్యుత్‌మంత్రి శ్రీపాద యశోనాయిక్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ నోవాటెల్ హోటల్లో విద్యుత్ రంగ సంస్కరణలపై వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్‌శాఖ మంత్రుల నాలుగవ సమావేశం మంగళవారం విజయవాడ లోని ఓ సభా ప్రాంగణంలో జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ అధ్యక్షత వహించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి విద్యుత్ శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు, సుస్థిరాభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగంలో కీలక సంస్కరణల అమలుకు నాంది పలికినట్లు స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయిక్ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక స్థితి, యాజమాన్య, నిర్వహణ సమస్యలను అధిగమించడానికి సమన్వయంతో సంస్కరణలు చేపట్టడం ఆవశ్యకమని అన్నారు. దీనికోసం రెగ్యులేటరీ సంస్కరణలు, రుణ పునః రూపకల్పన, పునరుత్పాదక విద్యుత్‌ఇంటిగ్రేషన్, విద్యుత్ స్టోరేజి పరిష్కారాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి విద్యుత్ పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ >>2

# ద్వితీయ విఘ్నం అధిగమించిన ఇస్రో

## అంతరిక్షంలో రెండోసారి ఉపగ్రహాల అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** అంతరిక్షంలో రెండోసారి స్పేడెక్స్ ఉపగ్రహాల అనుసంధానం విజయవంతంగా పూర్తయింది. ఇస్రో శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ఈ ఉపగ్రహాలను ఒకచోటికి చేర్చారు. గతంలో ఇటువంటి డాకింగ్, అన్‌డాకింగ్ ప్రక్రియను సక్సెస్ చేసిన శాస్త్రవేత్తలు మళ్లీ కార్యక్రమాన్ని చేపట్టారు. పవర్ ట్రాన్స్‌ఫర్ కూడా ఈ ప్రక్రియలో విజయవంతంగా నిర్వహించారు. రెండవ ప్రదర్శన అనంతరం కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలను, ప్రత్యేకించి ఛైర్మన్ వి.నారాయణన్‌ను అభినందించారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ ద్వారా డిసెంబర్ 30న రెండు స్పేడెక్స్ జంట ఉపగ్రహాలను ప్రయోగించిన ఇస్రో వాటిని కొంచెం దూరంగా విడిచిపెట్టి అనంతరం దగ్గరకుచేర్చే ప్రక్రియ అనుసంధానాన్ని విజయవంతం చేసింది.
జనవరి 16న ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ఆ తర్వాత మార్చి 13న దగ్గరగా ఉన్న ఉపగ్రహాలను మళ్లీ దూరం జరిపారు. ప్రస్తుతం రాబోయే రెండు వారాల్లో మరిన్ని కీలక ప్రయోగాలను భూకేంద్రాల నుంచి చేసేందుకు సిద్ధమవుతున్నట్లు కేంద్ర యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్స్ డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

# విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళిక

## హోం మంత్రి అనిత ఆదేశాలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** వడదెబ్బ కారణంగా ఏ ఒక్క ప్రాణం పోకూడదు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్లే ఎపికి విపత్తులు సంభవిస్తున్నాయన్నారు. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్షను నిర్వహించారు. వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై ఈ సమీక్షలో హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ వాతావరణ మార్పులకు తగ్గట్లు అధికార యంత్రాంగంసంసిద్ధంగా ఉండాలి. ప్రణాళికతో సమయం నిర్దేశించుకుని ముందు కెళ్లాలి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడ గాల్పులు ఎక్కువగా ఉండే అవకాశంఉంది. గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నట్లు సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ మంత్రికి తెలిపారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళుతున్నట్లు సిడిఎంఎ డైరెక్టర్ సంపత్‌తెలిపారు,.రాబోయే రోజుల్లో



వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి ఆరాతీసారు.సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. పాఠశాలల్లో నీటితో పాటు, ఎన్జీవో,విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీకి ఏర్పాటు చేశామన్నారు. వడగాల్పుల ద్వారా వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం 5,145 పడకలను, 768 అంబులెన్సులు, సిద్ధం >>2



23-4pg2exHMNWJQERS.qxd:23-4pg2exHMNWJQERS.qxd 1/1/02 7:32 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌తో చంద్రబాబు భేటీ దృశ్యం

# కేంద్ర న్యాయశాఖ మంత్రితో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. కర్నూలులో ఏపీ హైకోర్టు అంశంపై కేంద్ర మంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో అమరావతి రాజధానిని అత్యాధునీకంగా అభివృద్ధి చేసే క్రమంలో నూతన హైకోర్టు భవనాల నిర్మాణం,డిజైనింగ్ తదితరంశాలపై సీఎం,కేంద్రమంత్రి మధ్య ప్రస్తావనకు వచ్చింది. కర్నూలు ప్రాంతంలో న్యాయవిశ్వవిద్యాలయం గురించి చర్చించారు.ఈ సందర్భంలోనే ఒక ఆస్తికర సంఘటన చోటు చేసుకుంది. కేంద్ర మంత్రి ఇంటి లోపల హాల్‌లో అందమైన సైకిల్ బొమ్మను ఎంపీ అప్పలనాయుడు గమనించారు. ఈ సమయంలో తమ తెలుగుదేశం పార్టీ సింబల్‌ను చూసి సంతోషంతో, చంద్రబాబు సమక్షంలోనే మంత్రితో ఉల్లాసంగా ఈ విధంగా అన్నారు, "సార్, మీ ఇంటి హాల్‌లో మా పార్టీ సింబల్ అయిన సైకిల్ బొమ్మ పెట్టుకున్నం దుకు ధన్యవాదాలు!" అని సరదాగా వ్యాఖ్యానించి అందరినీ నవ్వించారు.అప్పుడు రామ్మోహన్ నాయుడు ఒక ఆసక్తికరమైన విషయం వెల్లడించారు. "అప్పలనాయుడు, మీకు తెలుసా? మేఘవాల్ ఒకప్పుడు పార్లమెంటుకు సైకిల్‌పైనే వెళ్లే వారు!" అని చెప్పారు. ఈ మాట వినగానే సీఎం చంద్రబాబు ఎంపీ అప్పలనాయుడు పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. "అవును, మీరు చెప్పింది నిజమే! మన అప్పలనాయుడు కూడా తన ప్రమాణ స్వీకారం రోజు నుంచి ఈ రోజు వరకు సైకిల్‌పైనే పార్లమెంటుకు వెళ్తున్నారు. కాలుష్య నియంత్రణ గురించి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందనీయం. అప్పలనాయుడు ఒక నిజమైన సమాజ సేవకుడు!" అని ప్రశంసించారు. ఈ మాటలు అక్కడున్న వారందరినీ ఆలోచింపజేశాయి. మే 2న ప్రధాని మోడీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిత్ షాతో చంద్రబాబు చర్చించనున్నారు.

## కేంద్ర జల్‌శక్తి మంత్రితో చంద్రబాబు చర్చలు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో సిఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. అట్లాంటా నుంచి ఢిల్లీ సోమవారం అర్ధరాత్రి కుటుంబసభ్యులతో కలిసి ఆయన ఢిల్లీ చేరుకున్నారు.రాత్రి ఆయన కుటుంబసభ్యులతో కలిసి తమకు కేటాయించిన నివాసంలో బసచేసారు.మంగళవారం ఉదయం నుంచి రాష్ట్ర సమస్యలపై పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఢిల్లీలలో తొలుత కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ క్రమంలో బనకచర్ల, పోలవరం ప్రాజెక్టులపై చర్చించారు.ఈ ప్రాజెక్టు నిర్మాణాలవలన రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సాగు,మంచినీరు సమస్య తీరుతుందని చంద్రబాబుకేంద్రమంత్రి పాటిల్‌కి వివరించారు.

# కసిరెడ్డిపై సిట్ విచారణ పూర్తి

>> కసిరెడ్డి కీలక సూత్రధారిగా సిట్ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు రాజ్‌కు నోటీసులు ఇచ్చినప్పటికీ దుమ్మొకొట్టేశారు. సిట్ అధికారులకు సహకరించకుండా తప్పించుకుని తిరుగుతుండటంతో అతడిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో నిన్న శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కసిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈరోజు తెల్లవారుజామున నాలుగు గంటల వరకు కసిరెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. మద్యం కుంభకోణానికి సంబంధించి వివిధ రూపాల్లో రాజ్‌ను విచారించారు. విచారణలో భాగంగా సాంకేతికపరమైన అంశాలతో పాటు మద్యం లావాదేవీలపై కూడా, డిస్టలరీ కంపెనీలకు అనుమతులు ఏ విధంగా ఇచ్చారు అనే దానిపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు. కొన్ని మంతనాలు చేసినట్టు కసిరెడ్డి ఒప్పుకున్నప్పటికీ మరికొన్నింటిలో తనకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొంత మంది నుంచి సేకరించిన స్టేట్‌మెంట్ల ఆధారంగా మరికొన్ని ప్రశ్నలు సంధించినప్పటికీ కసిరెడ్డి తనకు తెలియదు అనే సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మరోసారి ఈరోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో విడతగా విచారణ జరిపారు. పదే పదే అనేక అంశాలు ప్రస్తావించినప్పటికీ కూడా కసిరెడ్డి పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వనట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో పలువురి వద్ద నుంచి సేకరించిన స్టేట్‌మెంట్లను కసిరెడ్డి ముందు ఉంచి విచారించారు సిట్ అధికారులు.

# మరో 3వేలు పెరిగిన పసిడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** భారత్‌లో బంగారం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇదంతా ట్రంప్ సుంకాల ప్రభావమేనని తెలుస్తోంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లు సవరణ ఫలితాలు కూడా బులియన్‌పై ప్రభావంచూపుతున్నాయి. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులన్నింటినీ విత్‌డ్రాచేసి బులియన్‌పైనే పెడుతుండటంతో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. సోమవారం సాయంత్రం దేశ చరిత్రలో తొలిసారి లక్ష రూపాయలు దాటిన పదిగ్రాముల మేలిమి పసిడిధరలు తాజాగా మరో మూడువేలు పెరిగింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి రూ.1.03,016కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో ఔన్స్ బంగారంధర 31.10 గ్రాములు బరువున్న బంగారం 3467 డాలర్లకు చేరింది. ఇక మల్టీకమోడిటీ ఎక్స్ఛేంజిలో కూడా పదిగ్రాముల పసిడి ధర లక్షరూపాయలకు చేరువయింది. నాలుగోట్రేడింగ్ సెషన్‌లోకూడా పసిడిధర పెరిగింది. జూన్‌నెల కాంట్రాక్టుధర మంగళవారం ఇంట్రాడేలో రూ.1899 పెరిగి రూ.99,178కి చేరుకున్నది. ఆ తర్వాత రూ.98,880కితగ్గింది. ఆగస్టు కాంట్రాక్టుధర రూ.99,800వద్దకొనసాగుతుండగా అక్టోబరు కాంట్రాక్టు గోల్డ్ మాత్రం ఏకంగా రూ.3వేలు పెరిగి లక్ష మార్కును దాటేసింది. పదిగ్రాముల 24 కేరట్ల బంగారంపై 3 వేలు పెరిగితే 22 కేరట్ల బంగారంపై 2750వరకూ పెరిగింది. సహజంగా అక్షయతృతీయకు ఎంతోకొంత బంగారం కొనుగోలు చేయడం ఆనవాయితీ. కానీ బంగారంధరలు రికార్డుస్థాయికి పెరగడంతో బయ్యర్లు వెనకడుగువేస్తున్నారు. బంగారం వర్తకుల్లోకూడా ఇదే తరహా అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కొనుగోళ్లు తగ్గే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఒకవేళ ఇదేస్థాయిలో ధరలు కొనసాగితే ఆమేర అమ్మకాలపై కొంతమేర ప్రభావంపడే అవకాశం ఉందని నిపుణుల అంచనా. వడ్డీరేట్లసవరణ వల్లనేకాకుండా ఇటీవలే ఫెడ్‌రిజర్వు జెరోమ్‌పావెల్ ట్రంప్ విధిస్తున్న సుంకాలపై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. ఈ సుంకాల విధింపు, ట్రేడ్‌వార్‌లు అమెరికా ఆర్థికవ్యవస్థ పతనానికి దారితీస్తాయని, భవిష్యత్తులో మరింత చిక్కులను ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారుకూడా. భవిష్యత్తులో మరింతగాపెట్టుబడులు విత్‌డ్రా అవుతాయని,దీనివల్ల అనేక పరిశ్రమలు కూడా దారిమళ్లే ప్రమాదం లేకపోలేదని కూడా అమెరికాకు హెచ్చరికలుజారీచేసారు. దీనితో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల భద్రతకోసం అమెరికా పెట్టుబడులన్నింటినీ ఇతర మార్గాలకు మళ్లించారు. వీటిలో సురక్షిత మార్గంగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. అందువల్లనే భారీ పెట్టుబడులు రావడంతో పసిడిధరలు కూడా చరిత్రలోనే కనీవినీ ఎరుగని స్థాయికి పెరిగిపోయాయి.



కాల్పులు జరిగిన ప్రాంతంలో భర్త మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య

# పర్యాటకులపై 'ఉగ్ర' దాడి

>> కాల్పులు జరిపారు. పహల్‌గామ్‌లో అమర్‌నాథ్ యాత్రికుల బేస్ క్యాంప్ ఉంటుంది. ఇప్పటికే అమర్‌నాథ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యింది. ఇదే సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడం తీవ్ర కలకలం రేపింది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డ ఓ మహిళా టూరిస్ట్ సమాచారం ఇవ్వడంతో కాల్పుల ఘటన గురించి అధికారులకు సమాచారంఅందింది. ఉగ్రవాదుల కాల్పుల్లో పర్యాటకులతో పాటు స్థానికులకు కూడా గాయాలైనట్టు తెలుస్తోంది.అయితే ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. జమ్ముకశ్మీర్ లోని కొన్ని ప్రాంతాల్లో అసలు ఉగ్రవాదుల జాడ ఉండదు. పహల్‌గాంవ్ కూడా అందులో ఒకటి. ఇక్కడికి దేశ విదేశాల నుంచి టూరిస్టులు తరలివస్తుంటారు.మార్చిలో భారీగా మంచు కురియడంతో ఆ ప్రాంతానికికి భారీగా టూరిస్టులు తరలివచ్చారు. ట్రెక్కింగ్ వెళ్లిన టూరిస్టులను టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. పహల్గాం ఆసుపత్రిలో తొమ్మిది మంది బాధితులు చేరారు. 38 రోజులపాటు కొనసాగే అమర్‌నాథ్‌యాత్ర జులై 3నుంచి ప్రారంభం కానున్నది. దేశవ్యాప్తంగా లక్షలమంది యాత్రీకులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కిలోమీటర్లమేర ఉండదా 14కిలోమీటర్లు మార్గం గండేర్బాల్ జిల్లామీదుగానే ఉంటుంది. ఈ క్రమంలోనే పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి దిగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే భద్రతా బలగాలు ఆప్రాంతానికి చేరుకున్నాయి. గాయపడిన వారిని హెలికాప్టర్‌ద్వారా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు విదేశీయులుకూడా ఉన్నారు.పహల్‌గాంవ్ సంఘటనపై ప్రధానిమోడీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. అందుకు భారీ మూల్యం తప్పదని, ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా తీవ్రంగా అణిచివేస్తామని ప్రకటించారు. నిందితులను చట్టంముందుకు తీసుకురాక తప్పదని చెప్పారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే శ్రీనగర్‌కువెళ్లి పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించడంతో అమిత్‌షా ప్రత్యేక విమానంలో శ్రీనగర్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ ఈ ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులను ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. అమాయక పౌరులను టార్గెట్‌గా చేసుకుని వారిపై కాల్పులు జరపడం ఎంతమాత్రం తగదని యాత్రీకులే లక్ష్యంగా దాడులుచేయడం క్షమించరాని నేరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢసంతాపం తెలిపారు. జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెంటనే సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకుని అక్కడి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఇదిలా ఉంటే కర్ణాటక ప్రభుత్వం ఒక పోలీస్ అధికారుల బృందాన్ని పహల్‌గాంవ్‌కు పంపించి కాల్పుల్లో మృతిచెందిన కర్ణాటక యాత్రీకులను తీసుకువచ్చేందుకు పంపించింది. లోక్‌సభలో విపక్షనేత రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీతోపాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేలు కూడా ఈ కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించారు.

# అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ

>> వచ్చే నెల2న ప్రధాని ఎపి రాజధాని అమరావతికి రానున్న నేపథ్యంలో చేస్తున్న ముమ్మర ఏర్పాట్లు, బందోబస్తు,అవసరాన్ని రోడ్‌షోకు సంబంధించిన అంశాలు వివరించారు. ఎపి నుంచి రాజ్యసభకు జరుగనున్న ఎన్నికలల్లో ఎన్‌డిఎ కూటమి తరపున బిజెపి అభ్యర్ధిని నిలబెట్టే అంశంపై కుడా అమిత్‌షా చంద్రబాబుతో మాట్లాడినట్లు సమాచారం తమిళనాడుకు చెందిన అన్నామలైను ఎపి నుంచి అసెంబ్లీకి పోటీ పెట్టాలనే అంశంపై సిఎం, అమిత్‌షా మధ్య కీలక చర్చ వచ్చిందంటున్నారు.ఇందుకు కూటమి సమిష్టి నిర్ణయం తీసుకోవాలనే అభిప్రాయానికి వారు వచ్చారంటున్నారు.అమిత్‌షాతో సిఎం చంద్రబాబు ఎపి అభివృద్ధికి ఎన్నికల్లో నిర్దేశించిన 10 సూత్రాలకు అనుగుణంగా అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలకు సహకారం విభజన హామీలకు అనుగుణంగా నిధుల విడుదల,అమరావతికి మరిన్ని నిధుల విడుదల చేయడం ద్వారా నిర్మాణానికి అండ.అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పోలవరానికి నిధులు కేటాయింపు తదితరంశాలపై వినతిపత్రం ఇచ్చారంటున్నారు. అమిత్‌షా నుంచి సిఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు. ఆయనకు శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను జ్ఞాపికగా అందజేసారు అనంతరం మీడియాతో సిఎం చంద్రబాబు మాట్లాడారు..రాజధాని నగరం అమరావతి, పోలవరం ప్రాజెక్ట్.విశాఖ స్టీల్స్ తదితరంశాల్లో కేంద్రం మంచి సాయం అందిస్తుందన్నారు.ఇక తాజా ఆర్థిక ప్రణాళికలోను ఎపికి భారీగానే నిధులు కేటాయించారు. వికసిత్ భారత్ 2047 గమ్యాన్ని చేరుకునేలా కేంద్ర బడ్జెట్ ఉంది. బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు చూస్తే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన ఆక్సిజన్‌లా ఉంది. కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా ముందున్న లక్ష్యం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2025-26 బడ్జెట్, ఎపికి కేంద్రం అందిస్తున్న సాయాన్ని వివరించారు. ఇప్పటికే ప్రపంచమంతా మన దేశం వైపు చూస్తోందని, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపికి అన్ని విధాలా మేలు చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంది. ఏఐ, గ్రీన్ ఎనర్జీ వంటి వినూత్నమైన పాలసీలతో మోడీ ప్రభుత్వం ముందుకెళుతోంది. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని తెలుగుకవి గురజాడ అప్పారావు చెప్పిన సూక్తిని బడ్జెట్ తొలి వ్యాఖ్యాల్లో ప్రస్తావించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అమరావతికి ఈ ఏడాదిలోనే రూ. 15 వేల కోట్లు కేటాయించబోతున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు ఇచ్చి కేంద్రం ఆదుకుంటుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,157 కోట్లు ప్రకటించిన కేంద్రం ఈ బడ్జెట్‌లో రూ. 5,936 కోట్లు కేటాయించింది. విశాఖ స్టీల్‌ను ఆదుకునేందుకు బడ్జెట్‌కు ముందే కేంద్రం రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించింది. ఈ బడ్జెట్ లో రూ. 3,295 కోట్లు కేటాయించారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, విశాఖచెన్నై కారిడార్ కు రూ.285 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి రూ. 5 కోట్ల నిధులు ప్రకటించారు. గత విధ్వంస పాలనతో అభివృద్ధిలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కుపోయింది. విభజనతోనే కాదు... గత ప్రభుత్వ విధ్వంసంతో ఎపి దెబ్బతింది. సంపద దోచుకునేవాళ్లు కాదు... పంచేవాళ్లు కావాలి. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాము.10నెలల్లో దగ్గర రూ. లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళుతున్నాము. దావోస్ పర్యటన విజయవంతమైంది. పలు అంతర్జాతీయ పరిశ్రమలు ఎపికి రాబోతున్నాయి. ఉద్యో, ఉపాధి కల్పన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమానంగా ప్రజలకు అందిస్తున్నాము. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, అగ్రికల్చర్, జీరో పావర్టీ, ఎంఎస్ఎంఇల విషయంలో కేంద్రం ఆలోచనలకు తగ్గట్టు ఎపి అనుసరిస్తోంది. కొందరు రాజకీయ లబ్ధి కోసం బడ్జెట్‌లో ఎపికి చేసిన కేటాయింపులపై విమర్శలు చేస్తున్నారు. బడ్జెట్‌లో ఎపి పేరు ప్రస్తావనపై మాట్లాడుతున్నారు. కేంద్రం మన రాష్ట్రానికి నిధులు కేటాయించి ఆదుకోవడం ముఖ్యం కానీ ప్రతిసారీ పేరు చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్రం ఇచ్చే చేయూతతో దేశంలోనే ఎపిని నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం.ఢిల్లీ మన రాజధాని. మనందరి ఆత్మ గౌరవం. మన దేశానికి వచ్చే విదేశీయులు ముందుగా వచ్చేది ఢిల్లీకే. గత పదేళ్లుగా పాలనా వైఫల్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రపంచంలోనే అత్యధిక వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ ఢిల్లీలోనే ఉంది. చేసిన పనులు ఫలితాలు ఇవ్వకపోవడంతో కేజ్రీవాల్ ఏవేవో చెప్పి ప్రజల్ని పొల్యూట్ చేయాలని చూస్తున్నారు. ఢిల్లీ గల్లీల్లో మురికినీరు, మంచినీరు కలిసిపోవడంతో ప్రజలు కలుషిత నీరు తాగుతున్నారు. ఢిల్లీలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతే కనిపిస్తోంది. యమునా నది మొత్తంగా కలుషితమైంది. వాయు కాలుష్యం అయితే భరించలేని స్థితిలో ఉంది. ఢిల్లీకి ఎవరూ వచ్చేందుకు ఇష్టపడటం లేదు. బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కనుక ప్రజలు ఆవ్‌ఆద్మీకి అధికారం అందించారన్నారు.ప్రధాని మోడీ సహకారంతో ఈ నగరం అత్యంత అభివృద్ధి సాధిస్తుందన్నారుజ సీఎం చంద్రబాబు అన్నారు. రెండు నెలల బిజెపి పాలనలో ఢిల్లీ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటుకంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి ఎంపీలు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాలు

>> హాజరయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. అలాగే మనమిత్ర వాట్సప్ నంబర్ 9552300009 ద్వారా కూడా తెలుసుకోవచ్చు.దీనికోసం ముందుగా ఈ నెంబర్ మీ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి. వాట్సాప్ ఓపెన్ చేసి ఈ నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపించాలి. వెంటనే మీకు సర్వీసెస్ ఎంపిక చేసుకోమని వస్తుంది. అందులో ఎడ్యుకేషన్ సర్వీసెస్ క్లిక్ చేస్తే పదో తరగతి ఫలితాల లింక్ కన్పిస్తుంది. ఇది క్లిక్ చేసి మీ పుట్టిన తేదీ, హాల్ టికెట్ నెంబర్ ఎంటర్ చేస్తే, ఫలితాలు పీడీఎఫ్ రూపంలో వస్తాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.దశమి సా.4.37
ధనిష్ఠ మ.12.03
వర్జ్యం సా.6.52-8.22
దు.ఉ.11.41-మ.12.31
శుభసమయం : ఉ.9.30-10.15,సా.5.00-6.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాంచారం అందుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృషభం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. వ్యాపారాలలో ఆటంకాలు ఎదురువుతాయి.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకాలు పెడతాయి. ఋణబాధలు తప్పవు. శుభవార్తలు వింటారు.

**సింహం:** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కారించు కుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**కన్య:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**తుల:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** ఆర్థిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. మిత్రులని కలిసి కీలక సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**మకరం:** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు.

**కుంభం:** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. బంధువులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు.

**మీనం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ముందస్తు ప్రణాళిక

>> చేయడమే కాకుండా వైద్యులకు తగు శిక్షణనిచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు వైద్యశాఖ అధికారి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 నగరాలలో వడగాల్పుల అప్రమత్తత దిశగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. వడాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల పరిహారంముందస్తు వర్షాలు వస్తే జలవనరుల శాఖ అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి అనిత. ప్రజా క్షేమం కోసం అధికారులంతా నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో డ్రైనేజ్ వ్యవస్థ, వంతెనలు, ఇరిగేషన్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టకపోవడమే విపత్తులకు కారణమన్నారు. గ్రామస్థాయిలో ఆపదమిత్రలను సంసిద్ధంగా ఉంచాలని ఎస్టీఆర్ఎఫ్, ఫైర్ విభాగానికి ఆదేశాలు జారీచేశారు. ప్రమాదాలు సంభవించినపుడు గోల్డెన్ అవర్‌లో వీలైనన్ని ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రాణాలు కాపాడడం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టే ఫైర్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలకు ఆర్థిక సాయం పెంపుపై చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తు నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి, ఏపీఎస్డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్, కార్మిక శాఖ అడిషనల్ సెక్రటరీ గంధం చంద్రుడు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ (సీడీఎంఏ) పి.సంపత్, అగ్నిమాపక సంస్థ ఆర్ఎఫ్ఓ జిలాని, ఏపీఎస్డీఆర్ఎఫ్ ఐజీ రాజకుమారి, ఎన్టీఆర్ కమిషనరేట్ డిసిపి కెజివి సరిత, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్పొరేషన్ ఇడి నాగరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

**టిడిపి ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదు**

టిడిపి ప్రభుత్వంలో ఏ అధికారి ఇబ్బంది పడలేదని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. తాము కూడా చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నామని అప్పుడు కూడా తమపై కేసులు నమోదయ్యాయని చెప్పారు. తమవల్ల ఏ ఆఫీసర్ కూడా ఇబ్బంది పడిన పరిస్థితి లేదన్నారు. తప్పుడు పనులు చేయడం వల్ల అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. తప్పుచేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది.సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. గతప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రితో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందే. గత ప్రభుత్వంలో తప్పుచేసిన వారి పట్ల చట్టపరంగానే వెళ్తున్నాం. వారి సర్కార్‌లో పనిచేసిన ఆఫీసర్‌ల అరెస్ట్‌లపై వైఎస్సార్సీపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మివంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారు టిడిపి సర్కార్‌లో పనిచేసిన అధికారులు ఏనాడూ ఇబ్బంది పడలేదని అనిత వివరించారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారేకానీ అధికారుల అరెస్ట్ జరగలేదని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. జగన్ నాలుగు గోడల మధ్య కాకుండా జనంలోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకే డోర్ డెలివరీ హత్య కేసులో పునర్ విచారణ జరుగుతోందని అనిత స్పష్టం చేశారు.

# సంస్కరణలు తప్పనిసరి

>> కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా టారిఫ్‌ల సమీక్ష తోపాటు ఎపిటిఇఎల్ లాంటి సంస్థలను శక్తివంతం చేయడం, టారిఫ్ ఆర్డర్లు, నెట్ మీటరింగ్ విధానాలను సరళీకృతం చేయడం లాంటి చర్యలను చేపట్టడం ద్వారా డిస్కంలను నష్టాల బారి నుంచి గట్టెక్కించవచ్చని సూచించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ విస్తరణకు రూపొందించాలని పేర్కొన్నారు. స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలని పేర్కొన్నారు. రాజస్థాన్ విద్యుత్ శాఖ మంత్రి హీరా లాల్ నగర్ మాట్లాడుతూ రాజస్థాన్‌లో పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా 202526 నాటికి 36,700 మెగావాట్ల రూఫ్ టాప్ సోలార్ సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే 77 లక్షల మందికి పైగా వినియోగదారులకు నెలకు 150 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

మహారాష్ట్ర మంత్రి మేఘన సకోరే బోర్డికర్ మాట్లాడుతూ మహావితరణ సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడానికి మరియు స్థిరమైన పరిష్కారాలకు మద్దతు ఇవ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఉత్తరప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి అరవింద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ కు తగిన విద్యుత్ పంపిణి వ్యవస్థను నిర్మించాలంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు అవసరమని ఇందుకు తక్కువ వడ్డీరేట్లతో ఋణం అవసరమని పేర్కొన్నారు. అధిక ఉత్పత్తి ఖర్చును తగ్గించాలని, బొగ్గు కేటాయింపులను ఆచరణాత్మక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగానికి అవసరమైన ఆర్థిక స్థిరత్వం కోసం వ్యయాధారిత టారిఫ్ విధానం అనివార్యమని స్పష్టం చేశారు. అదే విధంగా ఆర్థిక భారం తగ్గించేందుకు డిస్కంలు చేసిన అప్పులపై వడ్డీ రేట్లు తగ్గించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీసీఎల్ (మధ్యప్రదేశ్) ఎండీ అవినాష్ లావానియా, ఎఐడిఎ (ఆల్ ఇండియా డిస్కమ్స్ అసోషియేషన్) మరియు మాజీ ఇంధన శాఖ కార్యదర్శి, భారత ప్రభుత్వం డీజీ అలోక్ కుమార్, కేంద్ర ఇంధన శాఖ సంచాలకులు ప్రణవ్ తయల్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అలీ షా, ప్రైవేట్ కార్యదర్శి మహేశ్ జివాడే, జేఎస్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ . శశాంక్ మిశ్రా, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, ఎపి సిపిడిసిఎల్ సిఎండి ఏకేవీ భాస్కర్, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఇతర ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.

**విద్యుత్ రంగం బలోపేతానికి తక్షణ ఆర్థిక సాయం అవసరం**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం బలోపేతానికి ఆర్థికంగా సాయం చేయాలని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కేంద్రాన్ని కోరారు. విద్యుత్ శాఖ మంత్రుల సమావేశానికి హాజరైన కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యస్సో నాయక్ కు మెమోరాండాన్ని అందజేశారు. ఎపి పెద్ద ఎత్తున పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహిస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక ఇంధన మౌలిక సదుపాయాల కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్ ప్రాజెక్టుకు తక్షణ ఆర్థిక సాయం కేంద్రం అందించాలని కోరారు. జాతీయ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్‌ను జాతీయ గ్రిడ్‌కు సమర్థవంతంగా కలిపేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఎంతో కీలకమని కేంద్ర మంత్రికి మంత్రి గొట్టిపాటి వివరించారు. అంతేగాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ మేనేజ్మెంట్ జోన్ ఏర్పాటు కోసం సమగ్ర ఆర్థిక, సాంకేతిక సహకారం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న పునరుత్పాదక విద్యుత్ వినియోగాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఎన్.పీ కుంట సోలార్ పార్క్ నుంచి ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక విద్యుత్‌పై జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ ఛార్జీల నుండి మినహాయించాలని కేంద్ర మంత్రి నాయక్‌కు మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. ఈ పార్క్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్.. వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండాలంటే మినహాయింపు అత్యంత అవసరమని మంత్రి గొట్టిపాటి వివరించారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్న వివిధ అంశాలపై కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు.

# ఆంజనేయులు అరెస్టు

>> వియ్యంకుడి ఇంటికెళ్లారు. ఉదయం 5 గంటలకు ఆంజనేయులును సిఐడి అరెస్టు చేసింది. అక్కడి నుంచి మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌కు పిఎస్ఆర్‌ను తీసుకెళ్లి సోదాలు నిర్వహించారు. తదనంతరం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు సీతారామాంజనేయులును ఏపీకి తరలించారు. ఈ కేసులో ఆయన్ను పూర్తి స్థాయిలో సీఐడీ విచారించనుంది. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేశారు. విజయవాడ మాజీ సిపి కాంతిరాణాటాటా, ఐపిఎస్ విశాల్ గున్నితో పాటు ఆంజనేయులు సస్పెన్షన్‌లో ఉన్నారు.

**సస్పెండ్ అయినా వారితోనే దోస్తీ:**

సస్పెన్షన్‌లో ఉన్నా వైఎస్సార్సీ అంటకాగుతున్నారని ఆంజనేయులుపై ఆరోపణలున్నాయి. జగన్ పాలనలో జరిగిన కుంభకోణాల్లో నిందితులు తప్పించుకునే విధంగా పిఎస్సార్ సలహాలు ఇస్తున్నారనే ప్రచారం పోలీసు శాఖలోనే బలంగా వినిపిస్తోంది. వైఎస్సార్సీ ప్రభుత్వ అక్రమాల నిందితులు నోటీసులకు ఎలా సమాధానం ఇవ్వాలి, విచారణ నుంచి ఎలా తప్పించుకోవాలి, పరారీలో ఉంటే ఆచూకీ దొరక్కుండా ఎలా జాగ్రత్తపడాలి లాంటి సలహాలు, సూచనలు ఇస్తూ ఆంజనేయులు తన స్వామిభక్తి చాటుకుంటూ వస్తున్నారని ఇటీవల పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. ఈ తప్పుడు కేసులో తనతోపాటు తన తల్లిదండ్రులను జైలు పాల్జేశారని ముంబయి నటి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పోలీసులపై, కుక్కల విద్యాసాగర్‌పై 2024 ఆగస్టులో ఫిర్యాదు చేశారు. నటి ఫిర్యాదుపై విద్యాసాగర్‌తో పాటు ముగ్గురు ఐపిఎస్‌లపై విజయవాడలో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఏ1గా విద్యాసాగర్, ఏ2గా పి. సీతారామాంజనేయులు (పిఎస్ఆర్), ఏ3గా కాంతిరాణా, ఏ4గా వెస్ట్‌జోన్ పూర్వ ఎసిపి హనుమంతురావు, ఏ5గా ఇబ్రహీంపట్నం పూర్వ సిఐ సత్యనారాయణ, ఏ6గా విశాల్‌గున్నీ పేర్లను పోలీసులు చేర్చారు. విద్యాసాగర్‌తో అధికారులు పి. సీతారామాంజనేయులు, కాంతి రాణా, విశాల్‌గున్నీ వైస్సార్సీ నేత కుక్కల విద్యాసాగర్‌తో కుమ్మక్కై కాదంబరి జెత్వానీని అక్రమంగా అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. తన ఆస్తిపై జత్వానీ తప్పుడు ఒప్పంద పత్రాన్ని సృష్టించి, ఇతరులకు విక్రయించినట్లు 2024 ఫిబ్రవరి 2న ఇబ్రహీంపట్నం ఠాణాలో విద్యాసాగర్ ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు పెట్టారు. అయితే ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అంతా సీతారామాంజనేయులుగా తేలింది. ముఖ్య నేత చెప్పగానే రంగంలోకి దిగిన పిఎస్ఆర్, కాదంబరిపై ఏ కేసు పెట్టాలి, ఎలా అరెస్టు చేయాలి, ఎవరెవరిని భాగస్వాములను చేయాలో ఆయనే చూసుకున్నారు. దీంతో పీఎస్ఆర్‌తో పాటు కాంతిరాణా, విశాల్ గున్నీ, స్థానిక దర్యాప్తు అధికారి వరకూ అందరిపైనా ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకుంది.

23-04Pg3exHMNWJQEKTR.qxd:23-04Pg3exHMNWJQEKTR.qxd 1/1/02 7:22 AM Page 1



# అమెరికాలో క్లౌడ్ కంప్యూటింగ్ రంగంలో విప్లవాత్మక కృషిచేసిన సాయిరోహిత్

**పుత్తూరు రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణానికి చెందిన గర్వకారణమైన సంఘటన మన ఊరికి చెందిన సాయిరోహిత్ తుమ్మరకోటి, మాజీ ఎంపీడీవో తుమ్మరకోటి కుప్పారావు మనవడు, అమెరికాలో క్లౌడ్ కంప్యూటరింగ్, హెల్త్‌కేర్ టెక్నాలజీ రంగాల్లో చేసిన విశేష కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఒక ప్రముఖ ఐటీ నిపుణుడిగా, రచయితగా పేరుగాంచిన సాయిరోహిత్ రచించిన పీఈజీఏ క్లౌడ్ 3, మోడరన్ ఎంటర్‌ప్రైజస్ సెల్యూషన్ గైడ్ అనే పుస్తకాన్ని టెక్సాస్ ఏ అండ్ ఎం యూనివర్సిటీ, కింగ్స్‌విల్ వంటి విశ్వ విద్యాలయాలు తమ గ్రంథాలయాల్లో చేర్చాయి. ఈ పుస్తకం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ నిపుణులకు మార్గదర్శకంగా ఉపయోగపడుతోంది. ప్రస్తుతం సాయిరోహిత్ హెచ్‌సీఏ హెల్త్‌కేర్‌లో కన్సల్టెంట్ అప్లికేషన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అభివృద్ధి చేసిన వన్‌కాలజీ, గ్రిల్ అప్లికేషన్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు సహాయపడుతోంది. అలాగే కోవిడ్-19 సమయంలో లక్షల మందికి సేవలందించిన వ్యాక్సిన్ ట్రాకర్, ప్రొవైడర్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్(పీఎల్‌ఎం)క్లెయిమ్ ఆటోమేషన్ వంటి అత్యాధునిక పరిష్కారాల్లో ఆయన కీలకపాత్ర పోషించారు. అమెరికాలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తి చేసిన సాయిరోహిత్, అనేక అంతర్జాతీయ పరిశోధనా వ్యాసాలు ప్రచురించడంతో పాటు పేటెంట్లు కూడా దాఖలు చేశారు. ఆధునిక క్లౌడ్ వేదికల రూపకల్పన ద్వారా ఆరోగ్య సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడమే ఆయన పరిశోధనల ప్రధాన లక్ష్యం. పుత్తూరు పట్టణానికి చెందిన యువతగా సాయిరోహిత్ అందుకున్న ఈ గౌరవం, మన ఊరి పేరు ప్రపంచ వ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడంలో ఒక గొప్ప ఘనత, ఆయన విజయాలు స్థానిక యువతకు ప్రేరణగా నిలుస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. పుత్తూరు ప్రజల తరపున సాయిరోహిత్ తుమ్మరకోటికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ మరిన్ని విజయాలను కోరి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్‌తో సిఎం చంద్రబాబు భేటీ



**విజయవాడ,ఏప్రిల్ 22.ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి పీయూష్ గోయల్‌ను కలిసారు.రాష్ట్రానికి సంబంధించి పలు వాణిజ్య అంశాలను ఆయన బేటీలో ప్రస్తావించారు.జీఎస్టీ వృద్ధి రేటు అంశాలను వివరించారు. రాష్ట్ర వాణిజ్య అవసరాలను వివరిస్తూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు వినతి పత్రం పెంచారు.వాణిజ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు ప్రాజెక్టు ఏర్పాట్లు. పోర్టుల నుంచిజాతీయ రహదారుల అనుసంధానం,విమానాల కాంబో సర్వీసులు,ఇతరంశాలను వివరించారు.ఈ సమావేశంలో కేంద్రమంత్రి దగ్గర సీఎం చంద్రబాబు ప్రస్తావించారు.భేటీలో కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు.చంద్రశేఖర్ గారు, ఎంపీలు. పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## మే 6నుండి పద్మావతిపరిణయోత్సవాలు



**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాత వార్తప్రతినిధి:** వైకుంఠం నుండి భూలోకానికి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా వేంచేసిన తొలిరోజుల్లో నారాయణ వనంలోని పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపిస్తూ తిరుమలలో మూడు రోజులు పద్మావతి పరిణ యోత్సవాలు నిర్వహిం చడం పరిపాటి. మేనెల 6వతేదీ నుండి 8వతేదీ వరకు మూడురోజులు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో పరిణయోత్సవమండపంలో ఈ వేడుకలు జరిపిస్తారు. పరిణయోత్సవాల్లో తోలి రోజు మలయప్పస్వామి గజవాహనంపై, రెండవరోజు అశ్వవాహనంపై. మూడోరోజు గరుడ వాహనంపై పరిణయమండపానికి వేంచేపుచేస్తారు. మనోవైపు శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయమండపం చేరుకుంటారు. అక్కడ కల్యాణోత్సవ ఘట్టం,పూబంతులాట, నివేదనలు, కొత్తవస్త్రాలు ధరింపజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మూడురోజులు పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.

## గోవిందనిలయంలో స్తంభించిన లిఫ్ట్ - లోపలే ఉండిపోయిన భక్తులు



**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి** ఏడుకొండల వెంకన్న దర్శనార్థం వచ్చిన తమిళనాడు భక్తులు తిరుమలలో గోవిందనిలయం విశ్రాంతి భవనంలో గదిని పొందారు. మంగళవారం ఉదయం భక్తులు గదినుండి స్వామివారి దర్శనానికి వెళ్ళి తిరిగి రెండో అంతస్థులో గదికి చేరుకనేందుకు విశ్రాంతి భవనంలోని లిఫ్ట్‌ను ఎక్కారు. లిఫ్ట్ ఒక్కసారిగా ఆగిపోయింది. లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య కారణంగా మధ్యలోనే ఆగిపోవడంతో భక్తులు ఎటూ బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. దాదాపు పదినిమిషాలుపాటు లిఫ్ట్‌లోనే భక్తులు ప్రాణాలు బిక్కుబిక్కుమంటూ గడిపారు. కొంతసమయం తరువాత అక్కడే ఉన్న సిబ్బంది స్పందించి అతికష్టంపై లిఫ్ట్ తలుపులు తెరిచారు. ఒక్కసారిగా భక్తులు ప్రమాదం నుండి బయటపడ్డారు. సాంకేతిక సమస్య వల్ల లిఫ్ట్ ఆగిపోయినా ఆ విశ్రాంతి భవనం సిబ్బంది పట్టించుకోలేదని భక్తులు అసహనం వ్యకక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని వసతికల్పన విభాగం అధికారులకు ఫిర్యాదు చేశారు. లిఫ్ట్‌నుండి బయటకు వచ్చిన భక్తులు ఊపిరిపీల్చుకున్నారు.

# ఎపిఎంఎస్ఎంఇ ఆధ్వర్యంలో వర్క్‌షాప్

## - ఇంటికో వ్యాపారవేత్తను రూపొందించాలన్న సిఎం ఆశయానికి ముందడుగు




సమావేశంలో మాట్లాడుతున్న ఎపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షుడు బాయన వెంకటరావు

**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** నేడు విజయవాడలో ఆటోనగర్‌లో ఏపిఎంఎంఇ ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీస్, ఫైనాన్సింగ్, సబ్సిడీ, మరియు ఆపర్చుటునిటీస్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు ఏపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షులు బాయన వెంకటరావు తెలిపారు. మంగళవారం విజయవాడలోని ఏపి ఎంఎస్ఎంఇ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త వుండాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, గౌరవ అతిథిగా తమ్మిరెడ్డి శివ శంకర్ రావు, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ లు పాల్గొంటారన్నారు. సంస్థ సిఇఓ డా శేఖర్ బాబు గడ్డం, ఐఎఫ్ఎస్ ముఖ్య అంశాలను ప్రస్తావిస్తారన్నారు. సాంకేతిక అంశాలపై బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్ ఎండి ముమ్మడి శేషశాయి, జిఎం ముమ్మడి పవన్ కుమార్‌లు ప్రసంగిస్తారన్నారు. హైదరాబాద్‌లోని బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్‌తో కలిసి నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో బ్యాంకర్లు, నూతన వ్యాపారం చేయాలనుకునే ఆసక్తి కలవారు పాల్గొని అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపిఎంఎస్ఎంఇ ప్రెసిడెంట్ డి దుర్గాప్రసాద్, సంస్థ ఇసిఎం గద్దె సాంబశివరావు, బెస్ట్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్ ఎండి ముమ్మడి శేషసాయి పాల్గొన్నారు.

# గోడలు కూలి ఇద్దరు కూలీలు మృతి

**గూడూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా గూడూరు మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో చికెన్ వలి అనే వ్యక్తికి సంబంధించిన స్థలంలో చేపట్టిన గోడ నిర్మాణంలో భాగంగా మంగళవారం పునాదులు తీస్తుండగా ఆకస్మాత్తుగా మట్టి గోడలు విరిగి కింద పడడంతో పని నిమగ్నంలో ఉన్న గౌండ సోమన్న (38),బోయ మద్దు (25) అనే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. వీరికి చికిత్స నిమ్మత్తం వెంటనే మండలంలోని పెంచికలపాడులో ఉన్న విశ్వభారతి ఆసుప్రత్తికి తరలించగా అప్పటికే వారు మృతి చెందారని అక్కడి డాక్టర్లు దృవీకరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గూడూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆ తరువాత మృత దేహాలకు పోస్టు మార్టం నిమ్మత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో మరణించిన గౌండ సోమన్నకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.

అలాగే బోయ మధుకు భార్య ఉంది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తమ వారు ఇంటి నిర్మాణంలో మృతి చెందిన కుటుంబాలకు పెద్దదిక్కు లేకుండా పోయిందని వారికి ఇక దిక్కేవ్వరని కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యంతమయ్యారు.

ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే చంద్రన్న భీమా కింద ఆర్థిక సహాయంను అందించాలని బాదిత కుటుంబాలు,గ్రామ పెద్దలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మేయర్ పదవికి ఎన్నిక.. నోటిఫికేషన్‌ను జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషనర్

**.విశాఖపట్నం , ఏప్రిల్ 22:** మహా విశాఖపట్నరపాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికను 2025 ఏప్రిల్ 28వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను జారీ చేశారని విశాఖ జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హారేందిర ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సదరు నోటిఫికేషన్ ప్రకారం 24.04.2025 తేదీ లోపల మేయర్ ఎన్నికల షెడ్యూల్ ను ఫారమ్॥ ప్రకారం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ఎన్నికైన సభ్యులకు మరియు ఎక్స్ ఆఫీషియో సభ్యులకు మేయర్ ఎన్నికల నిమిత్తం ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటీసు ఇవ్వడం జరుగునని , మేయర్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

# జువ్వలదిన్నెలో అనధికారికంగా లేఔట్లు

## - అక్రమంగా గ్రావెల్ తరలింపు



**బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలో పుట్టగొడుగులుగా అనధికార లేఔట్లు వెలుస్తున్నాయి. ఈ లేఔట్లకు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నా ఎటువంటి చర్యలు లేకపోవడంతో విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ మట్టి తరలింపులో అధికార పార్టీ నాయకులతో పాటు స్థానిక అధికారులకు వాటాలు అందుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానిక అధికారులకు జేబులు నిండటంతో అక్రమ లేఔట్లను ప్రోత్సహిస్తూ వారి అరాచకాలను చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న స్థానిక రెవెన్యూ అధికారులు గతంలో అనేక లేఔట్లకు పర్మిషన్ లేదని జెసిపి తో ధ్వంసం చేసి మరి ఇప్పుడు ఎందుకు మోనం వహిస్తున్నారో అర్థం కావటంలేదు.ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అక్రమ లేఔట్లను ఆపి చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నటువంటి స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

# పరిశోధనా ఫలాలు రైతులకు అందాలి

## - జాతీయ సదస్సులో భారతీయ పరిశోధన మండలి డిప్యూటి డైరెక్టర్




**తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాత వార్త** క్షేత్రస్థాయిలో వ్యవసాయ పరిశోధనా ఫలితాలు త్వరితగతన రైతులకు అందించేలా చర్యలు చేపట్టాలని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్ బీర్ సింగ్ సూచించారు.ఎన్జీరంగా ఎస్వీ అగ్రికల్చరల్ కళాశాల ఆధ్వ ర్యంలో మంగళవారం నుంచి రెండు రోజులపాటు పీజీ విద్యార్థులకోసం బ్రిడ్జింగ్ సైన్స్ సస్టైనబులిటీ ఫుడ్ సెక్యూరిటీ అనే అంశంపై జరిగే జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన సంస్థలు,వ్యవసాయ విశ్వ విద్యాలయాల మధ్య సమన్వయంతో వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను అధికమించడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు.వ్యవసాయ పరిశోధనలలో రైతుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, పరిశోధనా ప్రణాళికలలో వారి అనుభవాలను పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు.వనరులకు అనుగుణంగా పరిశోధ నలు సాగిస్తూ ఫలితాలను రైతులకు శీఘ్రంగా చేరవేయడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలన్నారు. అనంతరం మహారాష్ట్ర వంసతరావు నాయక్ మారట్వాడ కృషి విద్యాపీఠ్ వీసీ ప్రొఫెసర్ ఇంద్రామణి మాట్లా డుతూ సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను వ్యవసాయ పరిశోధనలతో అనుసంధానించడం ద్వారా వ్యవసాయ పరిశోధనలకు వెచ్చించే సమయాన్ని తగ్గించి తద్వారా మరిన్ని సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపచ్చు అని తెలిపారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహార ఉత్పత్తి,నాణ్యమైన పోషక ఆహార ఉత్పత్తులు అందించడం,వాతావరణ మార్పుల ఆధారిత పరిశోధన వంటి మెరుగైన ఫలితాలు పొందవచ్చన్నారు.ఎన్జీరంగా వర్సిటీ వీసీ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ జాతీయ కాన్ఫరెన్స్ లలో పాల్గొనడం ద్వారా వ్యవసాయ విద్యార్థులు వివిధ పరిశోధనా సంస్థలు విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధన అంశాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. వ్యవసాయ రంగ సవాళ్లను సమగ్రంగా అధ్యయనం చేయడానికి దోహదపడుతుందని తెలిపారు.ఈ సదస్సులో తంజావూరు నిఫ్టీ ఇన్ డైరెక్టర్ డాక్టర్ బి పలని ముత్తు,పీజీ డీన్ డాక్టర్ ఏవి రమణ,కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎంవీ రమణ,డాక్టర్ డి సుబ్రహ్మణ్యం,ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ హరికిషన్ సుదిని,డాక్టర్ మనీష్ కే పాండే,ఏడీఆర్ డాక్టర్ సుమతి,డాక్టర్ రమణ మూర్తి, అధ్యాపకులు, పలు వర్సిటీల నుంచి 762 మంది పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

### తిరుమలలో యువకుడు ఆత్మహత్య

**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏ కారణాలో తెలియదు...ఎక్కడ నుండి వచ్చాడో చిరునామా లేదు.ఓ యువకుడు(26)తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో గుడ్డతో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం మద్యాహ్నాం ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఉద్యానవనంలోపల యువకుడు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మృతుని వద్ద ఎలాంటి ఆదారాలు గానీ లేవు. మృతుడు టీ చొక్కా, ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. కుటుంబకలహాలుగానీ, ప్రేమవిఫలంతోగానీ ఈ దారుణానికి పాల్పడివుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. టిటిడి విజిలెన్స్ ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Rc.No. 11021/36/2025 (E-2796851), తేది.21-04-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/s.శ్రీ బుద్ధ ఇన్ఫ్రా ప్రతినిధి ద్వారా మేనేజింగ్ భాగస్వాములు 1) శ్రీ దట్ల వెంకట లక్ష్మీ నరసింహరాజు మరియు 2) శ్రీ కన్నెగంటి సతీష్ బాబు, విశాఖపట్నం జిల్లా, కె.కోటపాడు మండలం, కె.కోటపాడు గ్రామం, చంద్రయ్యపేట నందలి సర్వే సంఖ్య .120P, 120A P, 121/1P, 121/1-A P, 121/2, 149/5P, 149/7P, 151/1P, 151/2P, 151/3P, 151/4P, 151/5P, 151/6P & 151/7P And LPM No's. 2867, 2866, 2868, 2865, 2560, 2870, 2871, 2872, 2873, 2874, 2875, 2876, 2877, 2878, 2879, 2880, 2881, 2882, 2883, 2885, 2884, 2886, 2887 & 2682 లలో ఎకరములు 39.8990 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి.నెం. 1167/0016/LP/VMRDA/2024 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

బహిరంగ ప్రకటన

జస్టిస్ (రిటైర్డ్) R.M. లోధా కమిటీ (PACL లిమిటెడ్ యొక్క విషయంలో)

PACL లిమిటెడ్ యొక్క పెట్టుబడిదారులు/దరఖాస్తుదారులకు చెల్లింపు యొక్క స్టేటస్

1. ది జస్టిస్ (రిటైర్డ్) R.M. లోధా కమిటీ, ఫిబ్రవరి 08, 2019 తేదీ ప్రెస్ రిలీజ్ ప్రకారం, PACL లిమిటెడ్ యొక్క పెట్టుబడిదారులను రిఫండ్ నిమిత్తం దరఖాస్తులు ఆన్‌లైన్ దాఖలుకు పిలుపునివ్వడమైనది. ఆ కమిటీ పెట్టుబడిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను దశలవారీగా, స్లాబ్ వారీగా ప్రోసెసింగ్ చేస్తోంది మరియు ప్రస్తుతం రూ.20,000/- వరకు క్లైమ్ సొమ్ము దరఖాస్తులు ప్రోసెస్డ్ చేయడం జరిగింది మరియు అర్హత గల క్లైమ్ దరఖాస్తుల విషయంలో చెల్లింపుల ఫలితం నిర్వర్తించబడింది. పెట్టుబడిదారులచే అప్‌లోడెడ్ అయిన డాక్యుమెంట్‌లను వారి దరఖాస్తులతో సహా మరియు ఆ ప్రకారం చెల్లింపు మొత్తం గణించి రూఢీ చేసిన తర్వాత చెల్లింపులు ప్రాసెస్ చేయటం జరిగింది.
2. పెట్టుబడిదారులకు రూ.19,000 వరకు క్లైమ్‌లు కలిగిన వారికి మరియు ఎవరి దరఖాస్తులైతే కొరతలతో ఉన్న వాటికి ఆ దరఖాస్తులు కూడా ప్రోసెస్ అయ్యే విధంగా వారి దరఖాస్తులలో స్టేటస్/కొరత చెక్ చేసుకొనే అవకాశం ఇచ్చి, ఆ దరఖాస్తులు ప్రాసెస్ అవడానికి వీలుగా ఎప్పటికప్పుడు, ది కమిటీ పెట్టుబడిదారుల కొరతలను మంచిగా సరిచేసుకొనేటట్టు చేస్తోంది. ఆఖరిగా అటువంటి అవకాశం జూన్ 13, 2024 వరకు ఇవ్వబడింది. ప్రస్తుతం, కొరతలను క్లైమ్ దరఖాస్తులలో సరిదిద్దుకొనే సౌకర్యం అందుబాటులో లేదు మరియు ఈ విషయంలో పెట్టుబడిదారులు, కమిటీ నుండి తదుపరి ప్రకటన కొరకు వేచి ఉండవచ్చు.
3. మార్చి 31, 2025 నాటికి కమిటీ 22,16,132 అర్హత గల దరఖాస్తుల (రూ.20,000/- వరకు క్లైమ్స్‌తో) యొక్క విషయంలో రూ.1163.03 కోట్లు మొత్తం సొమ్ము రిఫండ్స్ విజయవంతం చేయగలిగింది.

ముంబై
ఏప్రిల్ 17, 2025 నోడల్ అధికారి-కం-సెక్రటరీ
CBC 15204/11/0009/2526

# ఎఐతో భవిష్యత్తు తరాలకు సంస్కృత జ్ఞానం



**తిరుపతి విద్య, ఏప్రిల్ 22 ప్రభాతవార్త** ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,మిషన్ లెర్నింగ్ ద్వారా భవిష్యత్తు తరాలకు సంస్కృత జ్ఞానాన్ని అందించవచ్చునని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. జాతీయ సంస్కృత వర్సిటీ,సీడ్యాక్ సంస్థ సంయుక్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మిషన్ లెర్నింగ్,క్వాంటం కంప్యూటింగ్,ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును వర్సిటీలో మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటర్ డిసిప్లీనరీ రీసెర్చ్ ఎస్ఈపీ2020 ప్రకారం నూతన ఆవిష్కరణలవైపు విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. చెన్నై ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్ విధానం ద్వారా సదస్సునుద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను సంస్కృత శాస్త్రాలతో సమన్వయం చేసి సరికొత్త లక్ష్యాలను సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు.శాస్త్రాలలో కృత్రిమ మేధస్సు వినియోగంతో పాటు సంస్కృతంలో ఏఐ ఆధారిత పరిశోధనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సీడ్యాక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ సంస్కృత వ్యాకరణం,పదనిర్మాణం వంటి అంశాల్లో కృత్రిమ మేధ వినియోగంపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కేవీ నారాయణరావు, విభాగాధిపతి కే గణపతి భట్,తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ కృష్ణ ప్రపూర్ణ, డాక్టర్ కాళిదాసు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ చంద్రశేఖరం,ప్రొఫెసర్ శ్రీధర్,డాక్టర్ మేరి సుజాత, నాగలక్ష్మీ, ప్రసన్న, సంకీర్తి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒబిసి, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లివ్వాలి




**విజయవాడ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఓబిసి, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని అఖిల భారత ఓబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్ లో మీడియాతో ఆయన మాట్లా డుతూ ఎస్సీ, ఎస్టీల మాదిరి బిసి, ఓబిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లించేందుకు ఓబిసి వర్గానికి చెందిన ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యత తీసుకోవాలన్నారు. కేంద్రంలో ఓబిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, అందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపాలన్నారు. ఏపిలో బిసిలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బిసి రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓబిసి మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్‌గా శ్రీదేవి యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులిచ్చిన ఆయనకు శ్రీదేవి కృతజ్ఞతలు తెలుపారు. కార్యక్రమంలో ఓబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుజాన్‌సింగ్, విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి మాధవరావు, డిఆర్ యుసిసి సభ్యులు కాకు బాలనారాయణ, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం అంకమ్మ పాల్గొని శ్రీదేవిని సత్కరించారు.

# అన్ని శాఖల సమిష్టి కృషితో బ్రహ్మోత్సవాలు :ఆర్డీఓ నాగ అనూషా

**పెంచలకోన (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** అన్నిశాఖల సమిష్టి కృషితో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి నాగా ఆనూషా కోరారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మంగళవారం కోనలోని కాకతీయ కమ్మ సత్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఆనుషా మాట్లాడుతూ పెంచలకోన బ్రహ్మోత్సవాలు ఎంతో పవిత్రమైనవని ఈ బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరైతారని వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసి వారికి సులభతరంగా దర్శనం అయ్యేలా చూడాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణలు పలు సూచనలు చేసినట్లు ఆమె తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్య లేకుండా చేయడం, పరిసరాలు పరిశుభ్రంగా వుంచడం, ఉత్సవాలలో నిరంతం విద్యుత్ సరఫరా వుండేలా చూడటం, భక్తులకు అవసరమైన వైద్యసేవలు అందించడం, భక్తులు తోపులాట లేకుండా క్యూలైన్ల ఏర్పాటు తదిర విషయాలపై ఆమె శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. దీంతో పాటు ఆదూరుపల్లి నుండి పెంచలకోన వరకు వున్న రోడ్డుకు తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. కోనలో ఇటీవల చిరుతల సంచారం వున్నట్లు సమాచారం వుందని,అడవి జంతువుల వల్ల భక్తులకు ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆమె ఆధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలలో 6 రోజులు గోనుపల్లిలోని మద్యం దుకాణాన్ని మూసి వేసి డ్రై డేగా చేయాలని ఆమె ఏక్సైజ్ అధికారులకు సూచించారు. భక్తుల రవాణాకు సంబందించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజా రావాణా సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసి వారికి సూచించారు. ఈ సందర్భంగా పలు శాఖలకు సంబందించిన వారు శాఖల వారిగా వారు చేపట్టే చర్యలను ఆర్డీఓకు వివరించారు. నేడు జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణాయాలపై మే నెల మొదటి వారంలో మారో మారు సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, రాపూరు తహాశీల్దార్ లక్ష్మీ నరాపఉన్నారు.

# నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్ ఇకనుండి ప్రతి శుక్రవారం

## - టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విజయవాడ,ఏప్రిల్ 22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్‌ను ఇకపై ప్రతి శుక్రవారం నిర్వహిస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.గతంలో గ్రీవెన్స్ ప్రతి బుధవారం నిర్వహించేవారమన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇన్ చార్జ్ లు ఎమ్మెల్యేల అభ్యర్ధన మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు.ఆయన ఆదేశాల మేరకు, గ్రీవెన్స్‌ను శుక్రవారానికి మార్చడం జరిగింది. నియోజవర్గాల్లో స్వీకరించిన వినతులను.. అలాగే పరిష్కరించిన సంఖ్య తదుపరి వారం నివేదికను టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలిజేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు తెలిపారు. ఈ సమావేశాల లక్ష్యం కార్యకర్తల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణం బలోపేతం, వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరుకు గుర్తింపు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)
E PROCUREMENT SHORT TENDER NOTICE

NIT No. 03/PROC/MAU61-USI0HB(OTH)/137/2025-CETTDt.22.04.2025.
Name of Work: "APCRDA-H&B- AP Secretariat- Preparatory works for Hon'ble PM visit- Providing BT Layer Renewal to the East side and South side Roads (AP Secretariat-Helipad-N9 Road) at AP Secretariat, Velagapudi"- Est. Cost -20.00 Lakhs
The bid can be downloaded on AP e-procurement portal from 23.04.2025 to 26.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 26.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 26.04.2025 @ 16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

NIT No. 02/ MAU61-USI0HB(OTH)/104/2025-CETT Dt.22.04.2025.
Name of Work:"Providing Glass Partition and supply of Work stations, Chairs, Storage Units and other miscellaneous works to the Waiting Hall at Chamber of Hon'bleMinister for BC Welfare, EWS Welfare, Handlooms and Textiles In front of RoomNo. 131, Ground Floor in Building 4 , A.P Secretariat, Velagapudi"- Est. Cost -10.10 Lakhs
The bid can be downloaded on AP e-procurement portal from 23.04.2025 to 01.05.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 01.05.2025 up to 15.00 Hrs, Technical bid opening 01.05.2025 @ 16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

23-4Pg6exHMNWJQE.qxd:23-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:56 AM Page 1



# ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం మీడియా

## - ఈ ఏడాది మెరిట్ సాధించిన జర్నలిస్టుల పిల్లలకు రూ.2 లక్షలు ఆర్థిక సహాయం

## - జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం మీడియా అని సమాజంను ముందుకు తీసుకెళ్ళే మార్గదర్శకులుగా పాత్రికేయులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. జడ్పీ సమావేశభవనంలో మంగళవారం చిత్తూరు జిల్లా ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాల్గవ మహాసభలు జరిగాయి. ఈ సమావేశానికి హాజరైన జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మాట్లాడుతూ మీడియా వృత్తి మహోన్నతమైనదని, కార్గిల్ యుద్ధం లాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టి పాత్రికేయులు వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారన్నారు. లాబాపేక్ష లేకుండా సమాజం పట్ల అవగాహన కలిగి, ప్రేమతో సేవలు అందిస్తున్నారన్నారు. పాత్రికేయులు సమాజంను ముందుకు నడిపించడానికి మార్గర్శకులుగా వుండాలన్నారు. ఈ ఏడాది మెరిట్ సాధించిన జర్నలిస్టుల పిల్లలకు తన వంతు సహాయంగా 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వార్తలు ప్రచురించే ముందు క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా వార్తా ప్రసారాలు వుంటే ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం జర్నలిస్టులకు గృహ నిర్మాణం, హెల్త్ కార్డులను సమకూర్చనుందన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు ఒత్తిడి లేకుండా పూర్తి స్వేచ్ఛతో పని చేయాలని, కచ్చితమైన సమాచారంతో వాస్తవాలను ప్రజల ముందుంచాలన్నారు. సామాన్య ప్రజానీకం సమాచారం కోసం వార్త పత్రికలు, న్యూస్ ఛానల్స్ ఆశ్రయిస్తుంటారని, పూర్తి సమాచారంతో వార్తలను ప్రసారం చేయాలన్నారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకువచ్చి పరిష్కారం చూపేలా వార్తలు వుండాలన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి వుందని, ఎద్దైనా సమస్యలు వుంటే జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ సమాజంలో జరిగే వాస్తవాలను ప్రచురించడం ద్వారా పాత్రికేయ విలువలు పెరుగుతాయని, నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి సిఎం దృష్టికి తీసుకెళ్తామని, భయం, పక్షపాతం లేకుండా కులం, మతం, పార్టీలకు అతీతంగా వార్తలు ప్రచురించే స్వేచ్ఛ పత్రికారంగానికి వుండాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ సమాజంలో మేల్కొలపడంతో పత్రికారంగం ముందుండాలని, సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రజలను వివరించి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల సిఎం నారా చంద్రబాబునాయుడు బాధ్యతతో వ్యవహరిస్తున్నారని, పాత్రికేయ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న సంస్కరణలు రానున్న రెండు దశాబ్దాల కాలం వరకు పాత్రికేయులకు రక్షణ కవచంగా పని చేయనుందన్నారు. పాత్రికేయులను సమాజం గొప్ప దృష్టితో చూస్తుందన్నారు. వ్యవస్థలు గాడితప్పే సమయంలో మీడియా వ్యవస్థ దారిలో పెట్టిన సందర్భాలు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తన సొంత నిధులతో 400 మంది పాత్రికేయుల హెల్త్ ఇన్సురెన్స్‌కు సంబంధించి రూ.5.20 లక్షలు చెక్కును పాత్రికేయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎపిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు వెంకటరావ్, జనరల్ సెక్రటరీ ఆంజనేయులు, జిల్లా ఎపిడబ్ల్యుఎఫ్ నాయకులు, పెద్ద ఎత్తున విలేకరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఎపిడబ్ల్యుజెఎఫ్ నాల్గవ మహాసభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

# కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటుపరం చేస్తోంది

## - కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధ్వజం

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలిందని, విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారులపై బాదుదు కార్యక్రమం చేస్తుందని, వైసీపీ ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పులు చేస్తోందని మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. వైకాపా, టిడిపిలు రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని, రెండు పార్టీలు దొందూ దొందే అన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జగన్ అర చేతిలో వైకుంఠం చూపిస్తే..చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందన్నారు, వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక, మధ్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా తయారు చేసి వెళ్లి పోయిందన్నారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లుంది చంద్రబాబు ప్రభుత్వం పని తీరు ఉందన్నారు. మండలానికి నాలుగు మద్యం షాపులు నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారైందన్నారు. పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించాయన్నారు. అప్పుల విషయంలో కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లుంది అని చెప్పారు. బాదుడు కార్యక్రమం భారీగా సాగుతోంది అని, సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం మోపిందని ఆయన ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయి. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పైసా కూడా ఇవ్వలేదు అని, యువతను నమ్మించి మోసగించడం జరిగింది అన్నారు. వైద్య విద్యను అమ్మకానికి పెట్టింది అని, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు వైద్య విద్యను లేకుండా చేసింది అని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్ర సచివాలయం విషయంలో డబ్బు దుర్వినియోగం జరుగుతోంది అని, కేవలం రూ.616 కోట్లతో తెలంగాణా రాష్ట్ర సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించారు కానీ ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక సచివాలయానికి రూ.1151 కోట్లు ఖర్చు చేశారు. మళ్ళీ రూ.4689 కోట్లు అప్పు తెచ్చి పర్మినెంట్ బిల్డింగ్ అంటూ ఇప్పుడు నిర్మాణాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోడీ రాజధాని అమరావతికి శంఖు స్థాపన చేశారు. మళ్ళీ 2025 మే 2న శంఖు స్థాపన చేయబోతున్నారు అని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర యువజన హామీలపై ప్రధాని మోడీ స్పందించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ దాదా గాంధీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, జిల్లా ఓ.బి.సి. చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, సేవాదళ్ నాయకులు హరి రాయల్, సీనియర్ నాయకులు కొండారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

# అధునాతన సౌకర్యాలతో సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**విజయవాడ,ఏప్రిల్22.ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సౌకర్యాలతో నూతన సంక్షేమ హాస్టళ్లు నిర్మించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి డోలా సమీక్షా సమావేశం నిర్వహించారు. హాస్టళ్ల మరమ్మతులు, కొత్త హాస్టళ్ల నిర్మాణంపై అధికారులతో చర్చించారు, డిజైన్లు పరిశీలించి చర్చించి పలు డిజైన్లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.అధునాతన సౌకర్యాలతో హాస్టళ్ల భవనాలు నిర్మించాలి. కొత్తగా నిర్మించే ప్రతి హాస్టల్లో రీడింగ్ రూమ్, జిమ్, ఎయిర్ వెంటిలేషన్ తప్పనిసరిగా ఉండాలి. ఈ ఏడాది నవంబర్ లోపు హాస్టళ్ల నిర్మాణం పూర్తి చేయాలి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం. ఎం నాయక్, ఏపీ, ఎస్. ఐడిసి ఎండీ దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం సచివాలయంలోనే మన్యే డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కుల ధ్రువీకరణ పత్రాల అప్పీల్లపై హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా స్థాయి స్క్రూటినీ కమిటీలో సహేతుకంగా, సమగ్రమైన, నిష్పక్షపాత విచారణ చేయాలన్నారు. తప్పుడు ధ్రువీకరణాలు పత్రాలు జారీచేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని తలమంచి కొడవలూరు రైల్వే స్టేషన్ ల మధ్య కె ఎమ్ నెం 186/సి13-సి14 పోస్టుల మధ్య మూడవ లైన్ లో మంగళవారం సుమారు 40-45 సంవత్సరాలు వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి రైలు క్రింద పడి మృతి చెందారని కావలి జిఆర్పి ఎస్ఐ రమాదేవి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి పింక్, పసుపు రంగు నిలువు చారలు కలిగిన నిండు చేతుల చొక్కా, సిమెంట్ రంగు లుంగీ, మహా సిమెంట్ కంపెనీ పసుపు రంగు టి షర్ట్ ధరించి ఉన్నారన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుపతి,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామిక విప్లవం తరువాత అభివృద్ధి ,సంపద సృష్టి కారణంగా వర్షాలు పెరగడానికి వాతావరణంలో 50శాతం కార్బన్ వ్యర్థాలు పెరిగాయని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా వివిధ దేశాలు తీసుకుంటున్న జాగ్రత్తలు వివరించారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యతను గుర్తుచేస్తుందని ఆయన వివరించారు.మంగళవారం తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం పరిశోధన అభివృద్ధి ,సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ భూదినోత్సవం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అధ్యక్షత వహించగా ప్రకృతిని కాపాడుకుందాం,భూమికి పునరుజ్జీవం ఇవ్వమని పిలుపునిచ్చారు. ఈ విప్లవంలో మనం కూడా బాధ్యత తీసుకుని పాటించడానికి సంకల్పం చేద్దామన్నారు. ప్రకృతిలో జీవరాశులన్నీ భూమిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి ఉన్నాయన్నారు.భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం వర్సిటీ ఆవరణలో వేప,మామిడి,చింత, ఉసిరి, రాగిచెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజినీ,సైన్స్ సిటీ సిఇఒ కేశినేని వెంకటేశ్వర్లు, సేవ్ సోయిల్ ఎన్‌జిఒ ప్రతినిధి దామోదరంనాయుడు, పి.మార్కండేయులురెడ్డి, విజయకుమార్‌నాయుడు, ఆచార్య ఆర్.రమణమూర్తి, ఆచార్య ఆర్.ఉష, సభ్యులు,విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆంధ్ర ఛాలెంజ్ 2కె 25 పోస్టర్లు ఆవిష్కరించారు.

# నాపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారు

## - అనంతపురంలో బోరుగడ్డ అనిల్ వ్యాఖ్యలు

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** పోలీసులు తప్పుడు కేసు పెట్టారని, నేనెలాంటి దొంగ సర్టిఫికెట్లు పెట్టలేదు అని, నేను తప్పు చేయలేదని న్యాయస్థానంలో నిరూపించుకుంటానని వైసిపి నేత బోరుగడ్డ అనిల్ వ్యాఖ్యానించారు. ఒక చర్చ్ వివాదంలో అనంతపురం సీఐని బెదిరించిన కేసులో బోరుగడ్డ అనిల్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి అనంతపురం మూడవ పోలీస్ స్టేషన్‌కు విచారణ నిమిత్తం పిటి వారెంట్‌పై ఇక్కడికి పోలీసులు తరలించారు. అనంతపురం కోర్టులో విచారణను ఈనెల 30కి వాయిదా వేస్తూ అప్పటివరకు బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం జిల్లాలోనే ఉంచాలని జడ్జి ఆదేశించినట్లు సమాచారం. అందులో భాగంగా కోర్టు విచారణ ముగించుకొని బయటికి వచ్చిన సమయంలో బోరుగడ్డ అనిల్‌తో మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా నేను 30 కేజీల బరువు తగ్గాను అని, నేను ఎలాంటి దొంగ సర్టిఫికెట్స్ పెట్టలేదు అని, గుంటూరు డాక్టర్ రాఘవ శర్మ నే సర్టిఫికెట్స్ ఖచ్చితంగా ఇచ్చాడు అన్నారు. పోలీసుల అనవసరంగా తప్పుడు కేసులు పెట్టారని, సర్టిఫికెట్స్ విషయంలో న్యాయస్థానాలపై నమ్మకం ఉంది అని, కోర్టు లను ఆశ్రయిస్తానని ఆయన వెల్లడించారు. గుంటూరు డాక్టర్ రాఘవ శర్మ సర్టిఫికెట్లు ఇచ్చిన విషయంపై అవసరమైతే సీసీ కెమెరాల ఫొటోస్, గూగుల్ టేకౌట్స్ తిస్తాం అని బోరుగడ్డ అనిల్ వెల్లడించారు .

# యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పై వీగిన అవిశ్వాసం

**రమాకుమారిఅనకాపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు వైసీపీ భంగపాటుకు గురైంది. రెండూ కూడా అవిశ్వాస తీర్మానానికి సంబంధించినవి కావడం విశేషం. విశాఖ మహానగర మేయర్ పై కూటమి కార్పోరేటర్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం, దీనికి వైసీపీ కార్పోరేటర్లు దుమ్మా కొట్టడం, ఎట్టకేలకు కూటమి నాయకులు విజయం సాధించడం తెలిసిందే. కానీ ఎలమంచిలి లో మాత్రం సీన్ రివర్స్. ఎలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పై వైసీపీకి చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. మంగళవారం ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానం కు వైసీపీ కౌన్సిలర్లు మూకుమ్మడిగా దుమ్మా కొట్టడంతో అవిశ్వాసం వీగిపోయింది. ఎందుకు అవిశ్వాసం పెట్టినట్లు ? ఎందుకు దుమ్మా కొట్టారో తెలియదు కానీ రెండు సార్లు వైసీపీ భంగపాటు కు గురైంది. మున్సిపాలిటీలో గతంలో జరిగిన ఎన్నికల్లో 25 కౌన్సిల్ మెంబర్లకు 23 వైసిపి, 1 టిడిపి 1 ఇండిపెండెంట్ గెలుచుకున్నారు. అప్పుడు ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా పిల్లా రమాకుమారి ని ఎన్నుకున్నారు. అయితే ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి బిజెపి లోకి చేరడంతో. మార్చి 27న వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు,

అర్రేపు గుప్త ఆధ్వర్యంలో 18 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి మున్సిపల్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ లకు చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఏప్రిల్ 22న అవిశ్వాసానికి సమయం ఇచ్చారు. అయితే అవిశ్వాసంలో 17 మంది కౌన్సిలర్లు ఎటువైపు ఉంటే వారిదే గెలుపు, ఈలోగా క్యాంప్ రాజకీయాలు జరగడంతో వైసీపీకి 10 మంది కౌన్సిలర్లే మిగిలారు. దీనిపై 22 మంగళవారం ఆర్డీవో, ప్రిసైడింగ్ ఆఫీసర్ వివి రమణ ఆధ్వర్యంలో అవిశ్వాసానికి సమావేశం ఏర్పాటు చేయగా, 10.30 వరకూ చూసిన ఆర్డీవో వివి రమణ ఎవరు రాకపోవడంతో అవిశ్వాసానికి అవసరమైన కోరం రాలేదని 12 గంటలకు వాయిదా వేశారు. 12 గంటలకు కూడా ఎవరు రాకపోవడంతో అవిశ్వాస వీగిందని యధావిధిగా చైర్ పర్సన్ రమాకుమారి కొనసాగుతారని ప్రిసైడింగ్ ఆఫీసర్ వివి రమణ, కమిషనర్ ప్రసాద్ రాజు ప్రకటించారు.

# సిఎం చంద్రబాబును కలిసిన బిజెపి సీనియర్ నేత విష్ణు వర్ధన్ రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త బ్యూరో** బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్.విష్ణు వర్ధన్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును మంగళవారం డిల్లీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 20 సంవత్సరాల విశిష్ట సేవలను విశ్లేషించిన ప్రత్యేక పుస్తకాన్ని ఆయనకు బహూకరించారు. ఈ సందర్భంగా డిల్లీలో మీడియాతో ప్రతినిధులతో మాట్లాడిన విష్ణు వర్ధన్‌రెడ్డి మే 2న ప్రధాని మోదీ అమరావతి పర్యటనలో భాగంగా దాదాపు రూ.50 వేల కోట్ల నిధులతో ప్రారంభం కాబోతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో శుభసూచకమై ఉంటాయి. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ప్రజల స్వప్న నగరంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి పట్టుదలతో పాటు, ప్రధానమంత్రి మోదీ గారి సహకారం కూడా కీలకంగా ఉంది అని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవల ప్రవేశపెట్టిన పి4 పథకం పేదల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ పథకం ధనవంతుల సహకారంతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడిందని పేర్కొన్నారు. ఇది పేదరిక నిర్మూలనలో గేమ్ ఛేంజర్ అవుతుందని అభిప్రాయపడ్డారు.

# బొంతవారిపాలెంలోతాగునీటికి కటకట

## ఎమ్మెల్యేకి చెప్పినా ఒక్క రోజే సరఫరా

**వలేటివారిపాలెం (నెల్లూరు), ఏప్రిల్ 22, ప్రభాతవార్త** :మండలంలోని బొంతవారిపాలెంకు గత నెలరోజులుగా రక్షితనీరు అందడం లేదు. ఆర్‌డబ్లుఎస్ ఇంజనీర్ అసమర్థత, కాంట్రాక్టర్ల, ఉన్నతాధికారులు అశ్రద్ధ, క్షేత్రస్థాయిలో సిబ్బంది నిర్లక్ష్యం తదితర కారణాల వలన ప్రజలు తాగునీటికి నానా తంటాలు పడుతున్నారు.చుండి-చెర్లోపాలెం రక్షిత పథకం పనిచేయనందున తమ గ్రామానికి నీరు రావడం లేదని గ్రామస్తులు లబోదిబో అంటున్నారు.దీంతో రక్షితనీటికి నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి పలువురు గ్రామస్తులు తీసుకెళ్లారు. ఆయన చొరవతో ఒక్క రోజు మాత్రమే నీటి సరఫరా జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఆ తరువాత మామూలే అయింది.వేసవిలో తాగునీటి సౌకర్యం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇబ్బందులు ఎదురువుతున్నాయని వాపోయారు.తగిన చర్యలు తీసుకొని రక్షితనీటిని నిరంతరం సరఫరా మండలంలోని బొంతవారిపాలెం గ్రామ రక్షిత నీటికోసం 10ఏళ్ల కిందట రూ.10లక్షలు వెచ్చించి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు.ఇది ఉత్సవ విగ్రహంగ ానే మిగిలిపోయింది. ఈ గ్రామాన్ని చుండి-చెరో ్లపాలెం రక్షితపథకానికి అనుసంధానం చేశారు.పైప్‌లైన్‌ను నేరుగా ఇంటింటికి అమర్చారు.ఈ పథకం సైతం అరకొరగా సాగుతుంది. తరచూ మోటార్లు పాడైపోవడం, విద్యుత్ సరఫరాలోపించడం, పైప్‌లైన్ లీకేజి కావడం తదితర కారణాల వలన సక్రమంగా నీరు రావడం లేదు.దీంతో స్థానికంగా బోర్,మోటారుతో మరొక పథకం ఏర్పాటు చేశారు.ఈ రెండు పథకాల ద్వారా ప్రజలు కాలం గడుపుకుంటున్నారు.తాజాగా చుండి -చెర్లోపాలెం పథకం పూర్తిగా నిలిచిపోయింది. భూగర్భజలాల సామర్థ్యం అడుగుంటిపోవడంతో స్థానిక పథకం పూర్తిస్థాయిలో చాలడంలేదు.పైగా ఇది కొత్త కాలనీకి దూరంగా ఉంది.కూలీనాలీ చేసుకునే జనం తాగునీటికి గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుందని సాదం వెంకటేశ్వర్లు, పెరుగు నాగేంద్రరావు, పెరుగు హరికృష్ణ తదితరులు వివరించారు. ఈవిషయం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు పలువురు తెలిపారు.అయినా ఒక్క రోజే సరఫరా చేశారని, ఆ తరువాత మామూలైందని ఆయన తెలిపారు.పలు సభలు సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే వేసవిలో తాగునీటి అమలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులుకు సూచిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు.ప్రభుత్వం తాగునీటి కోసం లక్షలాదిరూపాయలు వెచ్చిస్తుంటే స్థానిక అధికారుల అశ్రద్ధ,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయం నిర్వీర్యం అవుతుంది. గత 26 రోజులుగా రక్షిత నీటి సరఫరా పూర్తి నిలిచి పోయింది.అంతకు ముందు అప్పుడప్పుడు అరకొరగా వస్తుండేది. దీంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు.

### తగ్గని రాహుకేతుదోష నివారణ పూజలు - మంగళవారం అయినా రద్దీ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.మంగళవారం ఆలయం భక్తులతో కిట కిటలాడింది.మంగళవారం అయినా భక్తుల సంఖ్య తగ్గటం లేదు.ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలకు రద్దీ తగ్గటం లేదు. మంగళవారం అయినా 4వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. ఓ వైపు ఎండలు దడపుట్టిస్తున్నా లెక్క చేయక హాజరయ్యారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు మంగళవారం కూడా సుమారు 20వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆలయంలో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు.

# కూటమి ప్రభుత్వం కుళ్లు రాజకీయాలు చేస్తోంది

## - మాజీ మంత్రి రోజా



**విజయ వాడ, ఏప్రిల్22 ,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో కూటమి ప్రభుత్వం కుళ్ళు రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి ఆర్కె రోజా ఆరోపించారు.మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌పై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే ఆర్కె రోజా తీవ్రస్థాయిలో స్పందించారు. ఇది పూర్తిగా కూటమి ప్రభుత్వ డైవర్షన్ పాలిటిక్స్ అని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి అరెస్టులకు పాల్పడుతున్నారని ఆమె మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఖిదర్టీ డైవర్షన్ పాలిటిక్స్‌ఖిగా అభివర్ణించిన రోజా, ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. "ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టిన చంద్రబాబు, ఇప్పటివరకు దాన్ని ఎందుకు అమలు చేయలేదు? ఆ సంతకం చిత్తు కాగితంతో సమానమా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. హామీలు నెరవేర్చలేని నిస్సహాయతతోనే, ఎదురుదాడి చేసేందుకు, భయభ్రాంతులకు గురిచేసేందుకు వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇలాంటి వాటికి ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిజంగా చిత్తశుద్ధితో ఉంటే, గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపిస్తున్న ఫైబర్ నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లపై విచారణ జరిపించాలని రోజా సవాల్ విసిరారు. అమరావతి టెండర్ల వ్యయాన్ని రూ.36 వేల కోట్ల నుంచి రూ.77 వేల కోట్లకు ఎందుకు పెంచారని నిలదీశారు. ఇది కేవలం దోపిడీకి సిద్ధమవ్వడమేనని, దీనిపై ప్రధాని మోదీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు రాష్ట్రాన్ని ఏటీఎంలా వాడుకుంటున్నారని స్వయంగా ప్రధాని అన్న మాటలను ఆమె గుర్తు చేశారు. టీటీడీ గోశాలలో వందలాది ఆవులు, శ్రీకూర్మంలో తాబేళ్లు చనిపోయిన ఘటనలపై పవన్ కళ్యాణ్ మౌనం వహించడాన్ని రోజా తప్పుబట్టారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్, ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేవలం చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడటమే పవన్ పని అని, ప్రజా సమస్యలను పట్టించుకోరని విమర్శించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణాలు తగ్గిస్తే, టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు వాటిని పెంచుతూ లంచాలు దండుకోవాలని చూస్తోందని ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మద్యం పాలసీతో ముడిపెట్టి కేసులు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకుని, ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని రోజా హితవు పలికారు. అక్రమ కేసులతో వైసీపీ నేతల స్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఆమె హెచ్చరించారు.

# ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత లోపించింది - మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ నిర్ణయాలలో పారదర్శకత లోపించిందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కక్ష సాధింపు రాజకీయాలు పెరిగిపోయాయని, వ్యవస్థలను దిగజార్చుతున్నారని ఆరోపించారు. విశాఖపట్నంలో సుమారు రూ. 3 వేల కోట్ల విలువైన భూమిని ఎలాంటి గుర్తింపు లేని సంస్థకు కేవలం ఒక్క రూపాయికే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, లులూ గ్రూపునకు రూ.2,000 కోట్ల విలువైన భూమిని అప్పగించారని మండిపడ్డారు. ఎంపీ మిథున్ రెడ్డిని, పెద్దిరెడ్డి కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకుని, లేనిపోని ఆరోపణలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కీలక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి అరెస్టులు, ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన మద్యం విధానం విప్లవాత్మకమైనదని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని పూర్తిగా పక్కనపెట్టారని, రూ. 3500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాల కింద గత ఏడాది రూ. 3,900 కోట్లు బకాయి పెట్టారని, ఈ ఏడాది కూడా చెల్లింపులు జరగడం లేదని తెలిపారు. పెన్షన్ల సంఖ్యను తగ్గించారని, కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. తాము గతంలో సంక్షేమ పథకాలకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడానికి బటన్ నొక్కామని, ఇప్పుడెందుకు అలా చేయడం లేదని జగన్ ప్రశ్నించారు. బటన్ నొక్కితే డబ్బులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళతాయని, మధ్యలో దోచుకోవడానికి ఏమీ ఉండదనే ఉద్దేశంతోనే చంద్రబాబు బటన్ నొక్కడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుండగా, ప్రభుత్వ పెద్దల జేబులు నిండుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పీఏసీ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలని జగన్ పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై, ప్రభుత్వ వైఫల్యాలను, అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైసీపీకి మీడియా బలం తక్కువగా ఉన్నందున... సోషల్ మీడియాను, ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌ను ఒక ఆయుధంగా వాడుకోవాలనే విషయంపై కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో కాంగ్రెస్‌ను వీడినప్పుడు కూడా ఇలాంటి దుష్ప్రచారాలు ఎదుర్కొన్నామని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరని, ప్రజల అంతిమ తీర్పును ఎవరూ మార్చలేరని ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలోనే నాయకులు ఎదుగుతారని, ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

రాజధాని అమరావతిలో నిర్మాణ పనుల అంచనాలను భారీగా పెంచి, ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. గతంలో రూ. 36 వేల కోట్లుగా ఉన్న పనుల అంచనాలను, సిమెంట్, స్టీల్ ధరలు పెరిగాయనే సాకుతో ఇప్పుడు రూ. 77 వేల కోట్లకు పెంచారని జగన్ ఆరోపించారు. జ్యుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ వంటి పారదర్శక విధానాలను తొలగించి, మొబిలైజేషన్ అడ్వాన్సులను తిరిగి తీసుకురావడం ద్వారా దోపిడీకి ఆస్కారం కల్పిస్తున్నారని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని, తమ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని జగన్ విమర్శించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన ఖండించారు. ఇది కక్ష సాధింపు రాజకీయాలకు పరాకాష్ఠ అని అన్నారు.

# ఉపాధ్యాయురాలిపై విద్యార్థిని దాడి

## ఫోన్ తీసుకొని ఇవ్వలేదని కళాశాల గ్రౌండ్‌లో చెప్పుతో కొట్టిన విద్యార్థిని

**తగరపువలస ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మానవ సంబంధాలను సెల్ఫోన్ నాశనం చేస్తుంది. విద్యార్థిని విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసై విచక్షణ మరచిపోతున్నారు. సెల్ ఫోన్ లేకపోతే ఉండలేమన్న పరిస్థితుల్లో విద్యార్థులు దిగజారి పోతున్నారు. ఇందుకు నిదర్శనమే భీమునిపట్నం మండలం దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం

జరిగిన సంఘటనలో ఎన్సీసీ టీచర్ గాపనిచేస్తున్న ఉపాధ్యాయురాలను అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థిని చెప్పుతో కొట్టడం చాలా బాధాకరమైన విషయం. సెల్ ఫోన్ మాట్లాడుతూ పెద్దగా అరుస్తుందని కళాశాలలో పనిచేస్తున్న ఎన్సీసి టీచర్ ఆ విద్యార్థిని మందలించడానికి సెల్ ఫోన్ లాక్కుంది.

23-4Pg5exJQEMW.qxd:23-4Pg5exJQEMW.qxd 1/1/02 6:32 AM Page 1



# కార్నీతో పుంజుకున్న లిబరల్ పార్టీ

## కెనడా పోల్ సర్వేలో వెల్లడి




**ఒట్టావా, ఏప్రిల్ 22:** దశాబ్దకాలం పాటు కెనడాకు ప్రధానిగా ఉన్న జస్టిన్ ట్రూడో సొంత పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రధాని పదవికోపాటు, పార్టీ నాయకత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో నూతన ప్రధాన మంత్రి మార్క్ కార్నీ నియమితులయ్యారు. అయితే ట్రూడో నిష్క్రమణ తర్వాత లిబరల్ పార్టీ తిరిగి పుంజుకున్నట్లు పలు ఒపీనియన్ పోల్స్ వెల్లడిస్తున్నాయి. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో మార్క్ కార్నీ తనదైన మార్క్‌ను చూపిస్తున్నారని రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. ట్రూడో నుంచి మార్క్ కార్నీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పార్టీకి ప్రజాబలం క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 28న కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. నెల రోజుల క్రితం ప్రతిపక్ష కన్సర్వేటివ్ పార్టీ కంటే చాలా వెనకబడిపోయిన లిబరల్స్ ఎన్నికలకు ముందు తిరిగి పుంజుకోవడంతో ఆ పార్టీ మరోసారి అధికారం చేపట్టే అవకాశం ఉన్నట్లు పోల్స్ పేర్కొంటున్నాయి. తాజాగా విడుదలైన నానోస్ పోల్స్ లిబరల్స్‌కు 43.7 శాతం ప్రజామద్దతు లభించగా.. కన్సర్వేటివ్స్‌కు 36.3 శాతం మద్దతు ఉన్నట్లు వెల్లడించాయి. ఓటింగ్ రోజు వరకు ఈ మద్దతు ఇలాగే ఉంటే 343 మంది సభ్యులున్న కెనడియన్ పార్లమెంట్‌లో లిబరల్ పార్టీ అధిక మెజారిటీతో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనా వేశాయి. కార్నీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కెనడా అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా తమ దేశంపై అమెరికా అధ్యక్షుడు విధించిన టారిఫ్‌లను ధీటుగా ఎదుర్కోవడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. కెనడా అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకొని, తన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించుకోవాల్సిన అవసరం గురించి ప్రజలకు పిలుపునిచ్చారు. కెనడాను తమలో కలుపుకుంటామని అగ్రరాజ్యం చేస్తున్న బెదరింపులను ఎదుర్కోవాలంటే దేశంలో బలమైన పార్టీ అధికారంలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లోని 338 స్థానాలకు ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రధాని కార్నీ కెనడా రాజధాని ఒట్టావా నుంచి బరిలోకి దిగుతున్నారు. అతిపెద్ద వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై మార్చి 4 నుంచి అమెరికా 25 శాతం సుంకాలు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. వలసలు,డ్రగ్స్ అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయడంలో విఫలమైతే కెనడా యుఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రంప్ ఆ దేశానికి హెచ్చరికలు చేశారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో ఆ దేశంలో జరగనున్న ఎన్నికలు కీలకంగా మారాయి.



## ప్రధాని మోడీ విమానానికి సౌదీ జెట్ విమానాల భద్రత

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం సౌదీ అరేబియా చేరుకున్నారు. సౌదీలో ప్రధాని మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం రెండురోజుల పర్యటన కోసం జెద్దాలో అడుగుపెట్టారు. ప్రధాని విమానానికి రాయల్ సౌదీ వైమానిక దళానికి చెందిన ఎఫ్ 15 విమానాలు భద్రత కల్పించాయి. మోడీ సౌదీ గగనతలంలోకి ప్రవేశించగానే ఆశక రక్షణంగా అత్యాధునిక జెట్ విమానాలు ప్రధాని మోడీ విమానానికి భద్రతగా వెంట వచ్చాయి. ఇదొక అపూర్వమైన ఘట్టంగా విదేశాంగశాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ పర్యటన 40 సంవత్సరాలలో ఒక భారత ప్రధానమంత్రి జెద్దాకు చేసిన మొదటి పర్యటన. భారతదేశం, సౌదీ అరేబియా మధ్య పెరుగుతున్న సంబంధాల గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సౌదీ అరేబియాను విశ్వసనీయ స్నేహితుడుగా, వ్యూహాత్మక మిత్రదేశంగా అభివర్ణించారు. 2019లో వ్యూహాత్మక భాగస్వామ్య మండలి ఏర్పడినప్పటి నుండి, ద్వైపాక్షిక సంబంధాలలో గణనీయమైన విస్తరణ జరిగిందని ఆయన అన్నారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్, ప్రధానమంత్రి హిజ్ రాయల్ హైనెస్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు తన రెండు రోజుల సౌదీ అరేబియా పర్యటన గురించి ప్రధాని నరేంద్ర మోదీ ఒక పోస్ట్‌లో తెలియజేశారు. ప్రధానమంత్రి మోదీ తన రెండు రోజుల గల్ఫ్ దేశ పర్యటనలో భాగంగా త్వరలో జెద్దా చేరుకుంటారు. రక్షణ, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, ప్రజల మధ్య సంబంధాల రంగాలలో రెండు దేశాలు పరస్పరం ప్రయోజనకరమైన, బలమైన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకున్నాయని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం - సౌదీ అరేబియా కలిసి ముందుకు సాగుతాయని ప్రధాని మోదీ చెప్పినట్లు అరబ్ న్యూస్ తెలిపింది. ఇరు దేశాల ప్రజలకే కాకుండా మొత్తం ప్రపంచం కోసం శాంతి, పురోగతి, శ్రేయస్సు కోసం కలిసి పనిచేస్తామన్నారు. సౌదీ అరేబియా రక్షణ మార్కెట్‌పై గ్లోబల్‌డేటా సమాచారం ప్రకారం, మధ్యప్రాచ్య ప్రాంతంలో బోయింగ్‌నిర్మిత రక్షణ వేదికల అతిపెద్ద ఆపరేటర్లలో కింగ్‌డమ్ ఒకటి. దాని రాయల్ ఎయిర్ ఫోర్స్‌లో 207 ఎఫ్15 ఎస్, 62 ఎఫ్15 ఈగిల్ జెట్ ఫైటర్లు ఉన్నాయి. ప్రధాని మోదీ ఏప్రిల్ 22 - 23 తేదీలలో సౌదీ అరేబియా పర్యటనలో ఉంటారు. ప్రధానమంత్రి మోదీ, క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ భారతదేశంసౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలి రెండవ సమావేశానికి సహ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలలో కొత్త అధ్యాయాన్ని జోడిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. సౌదీ అరేబియాతో తన దీర్ఘకాల, చారిత్రక సంబంధాలకు భారతదేశం గొప్ప ప్రాముఖ్యతను ఇస్తుందని బయలుదేరే ముందు ప్రధానమంత్రి మోదీ అన్నారు. రక్షణ, వాణిజ్యం, శక్తి,ప్రజల మధ్య సంబంధాలు వంటి రంగాలలో భాగస్వామ్యం కొత్త ఊపు సాధించింది.

# బోనస్ ఐదువేల డాలర్లు..

## జనాభా పెంపుపై యుఎస్ దృష్టి



**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** దేశంలో జననాల రేటు తగ్గుదలపై అమెరికా ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎక్కువ మంది పిల్లలను కనేలా ప్రోత్సహించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా జన్మనిచ్చిన మహిళకు 5వేల డాలర్ల 'బేబీ బోనస్' వంటి అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నట్లు అమెరికన్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. క్షీణిస్తున్న జననాల రేటును అధిగమించేందుకు అవసరమైన ప్రణాళికలకు సంబంధించి వైట్‌హౌస్‌లో ఇటీవల అంతర్గతంగా ఓ కీలక సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. సంతాన సాఫల్యంపై మహిళలకు అవగాహన, బిడ్డల్నికనే కుటుంబాలకు ప్రోత్సాహకాలు చర్చకు వచ్చాయి. ఇందులో భాగంగా బిడ్డకు జన్మనిచ్చే ప్రతి అమెరికన్ మాతృమూర్తికి 'బేబీ బోనస్' కింద 5వేల డాలర్లు, పన్ను మినహాయింపుల వంటి అంశాలు ప్రతిపాదించినట్లు తెలిసింది. వివాహం చేసుకున్న లేదా పిల్లలున్న వారికి ప్రతిష్ఠాత్మక స్కాలర్‌షిప్‌లలో 30 శాతం స్లాట్లు కేటాయించాలనే ప్రతిపాదనలు ఉన్నప్పటికీ వీటిపై కొంత వివాదం నడుస్తున్నట్లు సమాచారం. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, బిలియనీర్ ఎలాన్ మస్క్ వంటి నేతలు పాల్గొన్న ఈ సమావేశంలో జనాభా పెరుగుదలపై ప్రణాళికకు సంబంధించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోనప్పటికీ.. దీనిపై అనేకమంది ఆసక్తి కనబరిచినట్లు తెలుస్తోంది. దేశంలో క్షీణిస్తున్న సంతానోత్పత్తిపై పలు సందర్భాల్లో ప్రస్తావించిన వాన్స్ నాగరికత సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎలాన్ మస్క్ కూడా అధిక సంతానానికి మద్దతు తెలుపుతున్న సంగతి తెలిసిందే.

**క్షీణిస్తోన్న జననాల రేటు:** అమెరికాలో 1990ల నుంచి జననాల రేటు క్రమంగా క్షీణిస్తోంది. సిడిసి నివేదిక ప్రకారం 2023లో సంతానోత్పత్తి రేటు 1.62గా ఉంది. రీప్లేస్‌మెంట్ రేటు కంటే చాలా తక్కువ. పెరుగుతున్న జీవన వ్యయం, శ్రామిక రంగంలో మహిళలు భాగస్వామ్యం పెరగడం, సామాజిక విలువల్లో మార్పులు వంటివి ఈ తగ్గుదలకు కారణంగా నిపుణులు పేర్కొంటున్నారు.



## నిన్నుకూడా చంపేస్తాం

### సిద్ధిఖీ తనయుడికి ఇమెయిల్ బెదరింపులు..

**ముంబయి, ఏప్రిల్ 22:** మహారాష్ట్ర మాజీమంత్రి, ఎన్సీపీ నేత బాబాసిద్ధిఖీ హత్య తర్వాత ఇపుడు ఆయన కుమారుడు జీషాన్ సిద్ధిఖీని లారెన్స్ గ్యాంగ్ లక్ష్యంగా చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు జీషాన్‌కు మెయిల్స్ పంపుతూ బెదిరిస్తున్నారు. జీషాన్ సిద్ధిఖీకీ బెదిరింపు మెయిల్స్ వచ్చాయని, నీతండ్రిలాగే నిన్నూ చంపేస్తాం అని అలా కాకూడదంటే రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రతి ఆరుగంటలకు ఒక బెదిరింపు మెయిల్‌ను పంపిస్తున్నారని దీనిపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని ఇక ఈ బెదిరింపులపై జీషాన్‌మాట్లాడుతూ 'డీ' అనే కంపెనీనుంచి ఈ మెయిల్ వచ్చిందని తెలిపారు. గత ఏడాది అక్టోబరులో సిద్ధిఖీ హత్యజరిగింది. తన కుమారుడి ఆఫీసులోనే ఈ హత్యజరిగింది. గుర్తుతెలీని దుండగులు ఆయనపై కాల్పులు జరిపి హత్య చేసారు. ఆరురౌండ్లు కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ స్పాట్‌లోనే చనిపోయారు. అదే సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణాసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు రాలేదు. ఈ హత్య తామే చేసామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ వెల్లడించింది. సుమారు 20 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. ప్రధాన షూటర్ అని భావిస్తున్న శివకుమార్ కూడా పోలీసులకు చిక్కాడు. అయితే బిష్ణోయ్‌గ్యాంగ్‌తో తనకు సంబంధం ఉందని విచారణలో అంగీకరించాడు. అన్మోల్ బిష్ణోయ్ ఆదేశాల మేరకే హత్య చేసామని పోలీసుల వద్ద అంగీకరించాడు.




## జూన్ 30నుంచి మానససరోవర్ యాత్ర

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ఐదేళ్ల విరామం తర్వాత కైలాస మానసరోవర్ యాత్ర ప్రారంభం కానుంది. జూన్ 30న దిల్లీ నుంచి 50 మందితో కూడిన తొలి బృందం కైలాస శిఖర దర్శనానికి వెళతాయని కేంద్రం ప్రకటించింది. ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌గఢ్ జిల్లాలో ఉన్న లిపులేక్ పాస్ గుండా యాత్ర కొనసాగుతుందని వెల్లడించాయి. యాత్ర ఏర్పాట్లపై చర్చించేందుకు దిల్లీలో కేంద్ర విదేశాంగ శాఖ, ఉత్తరాఖండ్‌కు చెందిన అధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తీర్థయాత్ర నిర్వహణను కుమావ్ మండల్ వికాస్ నిగమ్‌కు అప్పగించాలని నిర్ణయించారు. మొత్తం ఐదు గ్రూపులు కైలాస యాత్రకు వెళతాయని అధికారులు తెలిపారు. ఒక్కో గ్రూపులో 50 మంది ఉంటారని వెల్లడించారు. మొదటి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలో ప్రవేశిస్తుంది. చివరి బృందం ఆగస్టు 22న తిరిగి వస్తుంది. దిల్లీనుంచి బయలుదేరినప్రతిబృందం టనక్‌పుర్, ధార్చులాలో ఒక్కొక్క రాత్రి, గుంజీ, నభిదాంగ్‌లో రెండు రాత్రులు బస చేసిన తర్వాత చైనాలోకి ప్రవేశిస్తుంది. కైలాస యాత్ర తర్వాత తిరిగి చైనా నుంచి బయలుదేరి బుండి, చౌకోరి, అల్మోరాలో ఒక రాత్రి బస చేసిన తర్వాత దిల్లీకి చేరుకుంటుంది. మొత్తం యాత్ర పూర్తవడానికి ఒక్కో బృందానికి 22 రోజుల సమయం పడుతుంది. కైలాస మానసరోవర్ యాత్రకు వెళ్లే భక్తులకు దిల్లీతో పాటు ఉత్తరాఖండ్‌లోని గుంజిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు చెప్పారు. ఏటా నిర్వహించే కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు పర్యటనలను కొవిడ్ కారణంగా 2020లో నిలిపివేశారు. ఆ తర్వాత గల్వాన్ ఘర్షణతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడం వల్ల యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. తాజాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ చర్యలకు మార్గం సుగమైంది. అయితే, ఈ యాత్రలో పాల్గొనేందుకు వయసు 1870 సంవత్సరాల వరకు ఉండొచ్చు. కానీ ఫిట్‌గాఉంటేనే ఈ యాత్ర చేయాలి. రిజిస్ట్రేషన్లు అధికారిక ఎంఇఎ పోర్టల్ ద్వారా నిర్వహించబడతాయి. ఇక ఈ యాత్ర ప్రాథమికంగా రెండు మార్గాలద్వారా నిర్వహిస్తుంది. వాటిల్లో యాత్రికులు ఏదైనా ఎంచుకోవచ్చు. ఒకటి లిపులేఖ్ పాస్(ఉత్తరాఖండ్), నాథులా పాస్(సిక్కిం). అయితే ఎంచుకున్న మార్గం బట్టి ఖర్చులు ఉంటాయి. లిపులేఖ్ పాస్‌రూట్ అయితే ఒక్కొక్కరికి రూ.1.8 లక్షలురూ.2లక్షలు, నాథు లా పాస్ అయితే రూ.2.2 లక్షల రూ.2.4 లక్షల వరకు ఉండొచ్చు. అయితే మూడో మార్గం నేపాల్ నుంచి ఉంటుంది కానీ, ఖర్చు రూ.3.2 లక్షలు, అంతకంటే ఎక్కువగా ఉంటుంది.

# ఏకకాలంలో ఆరు జంటలకు పెళ్లిళ్లు



**హిస్సార్(హర్యానా), ఏప్రిల్ 22:** హంగు ఆర్భాటాలతో భారీ ఎత్తున జరిగే పెళ్లిళ్లు ఇటీవలి కాలంలో భారీ స్థాయిలోను సంఖ్యాపరంగా కూడా చూస్తున్నాం. 16 రోజుల పెళ్ళిళ్లు కూడా జరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో హర్యానాకు చెందిన ఓ కుటుంబం తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలను ఆనందింపచేస్తోంది. హర్యానాలోని హిసార్ జిల్లాలోని గవాద్ గ్రామంలో ఈ నెల 18, 19వ తేదీల్లో పెళ్లిళ్లు జరిగాయి. మొత్తం 6 పెళ్లిళ్లు జరగ్గా అందులో నలుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. ఇందులో విచిత్రం ఏంటంటే వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడం గమనార్హం. ఆ గ్రామానికి చెందిన పూనియా కుటుంబంలోని అన్నాదమ్ముల పిల్లలకు ఒకే మండపంలో రెండు రోజుల్లో ఆరు పెళ్లిళ్లు జరిపించారు. దీంతో గవాద్ గ్రామంలో ప్రత్యేకమైన సందడి నెలకొంది. రాజేష్ పూనియా, అమర్ సింగ్ పూనియా అనే ఇద్దరు అన్నాదమ్ములకు మొత్తంగా ఆరుగురు పిల్లలు ఉన్నారు. ఒక్కొక్కరికీ ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. అయితే వీరిద్దరి అన్నాదమ్ములకు చెందిన ఆరుగురు పిల్లలకు ఒకేసారి పెళ్లిళ్లు చేయాలని వారు నిర్ణయించుకున్నారు. దీంతో డబ్బు, సమయాన్ని కూడా ఆదా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వీరి కుటుంబంలోని ఇద్దరు కుమారుల పెళ్లి ఏప్రిల్ 18వ తేదీన జరగ్గా ఆ తర్వాతి రోజు అంటే ఏప్రిల్ 19వ తేదీన నలుగురు కుమార్తెల వివాహాలు అదే కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఇక పూనియా ఇంట పెళ్లి బాజాలకు ఈ గవాద్ గ్రామం మొత్తం తరలివచ్చింది. పూనియా కుటుంబం చేసిన ఈ కుటుంబ పెళ్లిళ్లపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. తాను కూడా ఇలాగే పెళ్లిళ్లు చేస్తానని గవాద్ గ్రామ నివాసి అయిన రమేష్ హవల్దార్ మీడియాకు వెల్లడించారు. తాము కూడా భవిష్యత్‌లో అలాగే చేస్తామని ఇలా కుటుంబాలు కలిసి వివాహం చేసుకోవడం ద్వారా డబ్బు ఆదా కావడమే కాకుండా, సమాజంలో సోదరభావాన్ని పెంపొందించే సందేశం ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ద్రవ్యోల్బణం తట్టుకోవడానికి, సమయాన్ని ఆదా చేసుకోవడానికి కలిసి నిర్ణయాలు తీసుకోవడం చాలా అవసరం అని రమేష్ హవల్దార్ తెలిపారు. తాము గ్రామంలోని గుడిసెల్లో నివసిస్తున్నామని తమ ఊరికి చెందిన సోదరులు రాజేష్ పూనియా, అమర్ సింగ్ పూనియా తమ ఆరుగురు కుమారులు, కుమార్తెలను ఒకేసారి వివాహం చేశారని స్థానికులు చెబుతున్నారు. రాజేష్ పూనియాకు కవిత, ప్రియాంక అనే ఇద్దరు కుమార్తెలు సందీప్ అనే కుమారుడు ఉన్నాడు. అమర్ సింగ్ పూనియాకు మోనికా, ప్రీతి కుమార్తె, సంజయ్ అనే కుమారుడు ఉండగా వారి పెళ్లిళ్లు ఈనెల 18, 19 తేదీల్లో జరగ్గా ఆ వివాహాలకు ఊరంతా హాజరయ్యారై తమ సంపూర్ణ మద్దతు పలికి కానుకలు ఇచ్చారు.



## దారెత్తిస్తోన్న ఎండలు

### పలు రాష్ట్రాల్లో వడగాడ్పులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ హెచ్చరించింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య భారతదేశంలో వీటి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో దక్షిణ ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, హరియాణా, విదర్భ ప్రాంతాలు ఉన్నాయి. వీటికి ఏప్రిల్ 25 వరకు యెల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది. గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్రతో పాటు మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వడగాలులు ప్రభావం ఉంటుందని ఐఎండి తెలిపింది. ఏప్రిల్ 25 వరకు వేడి, ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని వివరించింది. అయితే, ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మణిపుర్, మేఘాలయ్, నాగాలాండ్, త్రిపుర, మిజోరంలో భారీ వర్షాలు పడనున్నట్లు తెలిపింది. దక్షిణాది రాష్ట్రాల్లో బలమైన ఎదురుగాలు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ పిడుగుల పడే ఛాన్స్ ఉందని చెప్పింది. వర్షాలు పడుతాయట. మరోవైపు ఇటీవలే వ్యవసాయ రంగానికి తీపి కబురు చెప్పింది భారత వాతావరణ శాఖ ఐఎండీ. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలం అంటే జూన్ నుంచి సెప్టెంబరు నెలల్లో దేశ వ్యాప్తంగా సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి వానలు పడే అవకాశంఉందని ప్రటించింది. 1971 నుంచి 2020వరకు ఉన్న గణాంకాలను పరిశీలిస్తే దేశవ్యాప్తంగా దీర్ఘకాలంలో సగటున 87 సెంటీమీటర్ల వర్షం కురుస్తోందని, ఇప్పుడు అందులో 105 దాకా ర్షాలు పడొచ్చని అంచనా వేసింది. అలాగే సాధారణానికి మించి, అధిక వర్షపాత అంచనాలను కలిపి చూస్తే 56.మంచి వర్షాలకు అవకాశం ఉందని చెప్పింది. అలానే ఈ ఏడాదిలో ఎల్‌నినో ఏర్పడే పరిస్థితులు లేవని వివరించింది. డిసెంబరుమార్చి మధ్య హిమాలయాలు, యూరో ఏసియా ప్రాంతంలో మంచు తక్కువగా ఉందని, ఇవన్నీ మంచి వర్షాలు కురవడానికి శుభపరిణామాలని ఐఎండి వివరించింది. అలాగే ఈశాన్యరాష్ట్రాలు, జమ్మూకశ్మీర్, లద్దాఖ్, తమిళనాడు, బీహార్‌లలో సాధారణం కంటే తక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. మిగిలిన అన్ని ప్రాంతాల్లో సాధారణం, అంతకంటే ఎక్కువ వానలు కురిసే వీలుందని వివరించింది.

# అంబర్‌కోటను సందర్శించిన జెడివాన్స్ ఫ్యామిలీ



**జైపూర్, ఏప్రిల్ 22:** నాలుగురోజుల పర్యటనలో భాగంగా అమెరికా ఉపాధ్యక్షుడు జెడావాన్స్ కుటుంబంతో సహా సోమవారంనుంచి భారత్‌లో పర్యటిస్తున్నారు. మంగళవారం వాన్స్ దంపతులు తమ కుమారులు ఇవాన్ వివేక్, కుమార్తె మీరాబెల్‌లతో జయపురలోని అంబర్‌కోటను సందర్శించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, డిప్యూటీ సీఎం దియాకుమార్ వారికి స్వాగతం పలికారు. చంద, పుష్ప అనే ఏనుగులతో వారికి ప్రత్యేక ఆహ్వానాన్ని ఏర్పాటు చేసారు. కోటలోప్రదర్శించిన పలు రాజస్థానీ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను వీక్షిస్తూ వాన్స్ కుటుంబం కోటను సందర్శించారు. అనంతరం ఆయన రాష్ట్రగవర్నర్ హరిబావు కిషన్‌రావ్ బగాడేతో సమావేశం మధ్యాహ్నం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ప్రసంగించనున్నట్లు సమాచారం. సోమవారం ఢిల్లీ చేరుకున్న వాన్స్ దంపతులు ప్రధాని మోడీని కలిసారు. ఆయనతో విందు అనంతరం సోమవారం రాత్రికే జయపురలోని విలాసవంతమైన రాంబాగ్ ప్యాలెస్ హోటల్‌కు చేరుకున్నారు. 23వ తేదీ ఉదయం వాన్స్ కుటుంబం ఆగ్రాకు వెళుతుంది. అక్కడ తాజ్ మహల్‌ను భారతీయ కళలకు సంబంధించి శిల్పాగ్రామ్‌ను సందర్శిస్తారు. అదేరోజు మధ్యాహ్నం తర్వాత మళ్లీ వారు జయపురకు వెళతారు. 24న జయపురనుంచి బయలుదేరి అమెరికాకు వెళతారు.

## ఓం ప్రకాష్ హత్య కేసులో సంచలన నిజాలు

### హత్య కోసం గూగూల్‌లో శోధించిన భార్య పల్లవి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్ దారుణ హత్యలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓం ప్రకాష్‌ను హత్య చేసిన ఆయన సతీమణి పల్లవి ఇందుకోసం గూగుల్‌లో శోధించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక మనిషిని చంపాలంటే ఒంటిపై ఏ ఏ భాగాలలో కత్తితో పొడవాలి, ఒంట్లోని ఏ ఏ భాగాల్లో గల నరాలను, రక్త నాళాలను తెంపాలి...? రక్తస్రావం ఆగకుండా వుండాలంటే? ఎలా ఎలాంటి ఆయుధం వాడాలి? అనే విషయాలను పల్లవి గూగుల్‌లో శోధించినట్లు ఈ కేసును విచారిస్తున్న బెంగళూరు పోలీసుల విచారణలో తేలింది. ఆదివారం తెల్లవారుజామున ఓం ప్రకాష్ బెంగళూరు లోని హెచ్‌ఆర్‌ఎస్ లేఅవుట్‌లోని తన నివాసంలో హత్యకు గురవడం తెలిసిందే. మొదట అనుమానాస్పద మృతిగా భావించిన పోలీసులు ఆనక ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, తన భర్తను చంపాక కొందరి ఫోన్లకు ఓం ప్రకాష్ భార్య పల్లవి పంపిన సందేశాల ఆధారంగా ఆమె స్వయంగా ఈ దారుణానికి ఒడిగట్టిందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఈ దారుణంలో పల్లవికి కూతురు కృతి కూడా సహకరించిందని తేలింది. దీనిపై మరిన్ని విషయాలను వెలికి తీసేందుకు ఆదివారం నాడే తల్లి, కూతుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించగా కొత్త విషయాలు వెలుగు చూశాయి. కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతున్న పల్లవికి ఇంట్లోనే వైద్యం అందిస్తున్నారు. అయితే దీనిని ఆమె హౌస్ అరెస్టుగా భావించి భర్తపై అనుమానాలు పెంచుకుంది. ఇదే సమయంలో ఉత్తర కన్నడ జిల్లా దండేలి వద్ద ఓం ప్రకాష్‌కు వున్న 17 ఎకరాల భూమిని తన సోదరి సరిత, కుమారుడు కార్తికేష్ పేరిట బదలాయించాలని ఆయన నిర్ణయించడం పల్లవికి నచ్చలేదు. దీంతో పాటు ఓం ప్రకాష్ తన ఇంట్లో కంటే సోదరి సరిత, కుమారుడు కార్తికేష్ వద్ద ఎక్కువగా వుండేవారు. ఇది కూడా పల్లవికి నచ్చలేదు. ఈ కారణాల వల్ల పల్లవి తన భర్త ఓం ప్రకాష్‌ను హత్య చేసేందుకు నిర్ణయించుకుంది. ఇందుకు తన కుమార్తె కృతి సహాయాన్ని తీసుకుంది. ఇద్దరు కలిసి ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో పథకం ప్రకారం ఓం ప్రకాష్‌తో మొదట గొడవపడి ఆ తరువాత కళ్లలో కారం చల్లి, అనంతరం తాడుతో బంధించి, కత్తితో, బీరు బాటిల్‌తో ఒంటిపై ఇష్టాను సారం పొడిచి చంపేశారు. భర్తను చంపాక పల్లవి ఈ విషయాన్ని కొందరు ఐపిఎస్ అధికారుల భార్యలకు ఫోన్‌లో మెసేజ్‌లు పంపడంతో ఈ విషయం బయటకు వచ్చింది. దీంతో ఓం ప్రకాష్‌ను ఆయన భారన్య పల్లవి హత్య చేసిందని పోలీసులకు బలమైన సాక్ష్యం లభించింది. ఈ కేసులో ఓం ప్రకాష్ భార్యను పోలీసులు కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం 14రోజుల రిమాండు విధించడంతో జైలుకు తరలించారు. కుమార్తె కృతిని ఇంకా విచారిస్తున్నారు. మరోవైపు ఓం ప్రకాష్ భౌతిక కాయానికి సోమవారం సాయంత్రం బెంగళూరులో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి, ఆయన కుమారుడు కార్తికేష్ తండ్రికి అంత్యక్రియలు జరిపారు.



భార్య పల్లవితో కర్నాటక మాజీ డిజిపి ఓం ప్రకాష్(ఫైల్)

# పార్లమెంటే సుప్రీం: ధన్‌ఖడ్ వ్యాఖ్యల దుమారం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించలేదంటూ ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అంతేకాకుండా మంగళవారం మరోసారి ఆయన సంచలన వ్యాఖ్యలుచేసారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. ఎమర్జెన్సీని విధించిన ప్రధాని అయినా సరే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్‌కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. పార్లమెంటేసుప్రీం అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడాధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలోప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందన్నారు. రాష్ట్ర గవర్నర్‌పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని గడువు ఇస్తూ ఇటీవల తీర్పునిచ్చింది. దీనిపై ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలుచేసారు. ప్రజాస్వామ్యం అనేది ప్రజలకోసం మాత్రమే. అది ఎన్నికైన ప్రతినిధులకు రక్షణ కల్పించే ఓ భాండాగారం అని ధన్‌ఖడ్ మరోసారి తెగేసి చెప్పారు. రాజ్యాంగం ఎలా ఉండాలో నిర్ణయించడంలో ఎన్నికైన ప్రతినిధులే అంతిమ యజమానులు. పార్లమెంట్‌కంటే ఎక్కువ అధికారం ఉన్న వ్యవస్థ గురించి మన రాజ్యాంగంలో లేదు. కనుక మనం దేశంలో పార్లమెంటే సుప్రీం అని ధనఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసి మరోసారి విపక్షాలకు అస్త్రం అందించారు. మరో అడుగు ముందుకేసి రాజ్యాంగ అధికారిగా తాను మాట్లాడే ప్రతిమాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ స్పష్టం చేసారు. సుప్రీం కోర్టుపై తానుచేసిన వ్యాఖ్యలకు విమర్శించిన వారిపై ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు సూపర్ పార్లమెంట్‌గా వ్యవహరించ కూడదని న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థపరిధిలోకి తలదూర్చకూడదని అలా జరిగితే అది రాజ్యాంగ విరుద్ధం అవుతుందని ధన్‌ఖడ్ అన్నారు.

# ఎండాడ రైతు బజార్ స్థల పరిశీలన

**రుషికొండ జంక్షన్ లో కళ్యాణ మండపానికి గంటా ఆదేశం**



**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**

ఎండాడ, సాగర్ నగర్ తదితర ప్రాంత ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ ఏర్పాటు చేయడానికి చురుకుగా ప్రయత్నాలు జరుగుతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. రైతు బజార్ స్థలాన్ని ఎంపిక చేయడం కోసం మంగళవారం ఎండాడ, సాగర్ నగర్ పరిసరాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. మెయిన్ రోడ్డులోని ఎం.కె.గోల్డ్ కోస్ట్ వెనుకనున్న స్థలంతో పాటు సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్ వెనకనున్న స్థలాన్ని కూడా సందర్శించారు. సాధ్యాసాధ్యాల గురించి చర్చించారు. రైతు బజార్ కు వచ్చే వారికి రోడ్డు, పార్కింగ్ వంటి సౌకర్యాల విషయంలో రాజీ ఉండకూడదన్నారు. ఎం.కె. గోల్డ్ కోస్ట్ వెనక ఖాళీగా ఉన్న పార్కు స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా వంటి వసతులు అభివృద్ధి చేయాలని సూచించారు. ఎండాడ మెయిన్ రోడ్డు పై వాహన రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు పక్కన అనధికార షాపులు నడిపే వాళ్లకు అక్కడే ఉన్న ప్రభుత్వ భూమిలో షాపింగ్ కాంప్లెక్ నిర్మించి ఇచ్చే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రుషికొండ జంక్షన్ లో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను తొలగించి అక్కడి ప్రజలు కోరుతున్నట్టుగా కళ్యాణ మండపాన్ని నిర్మించాలని చెప్పారు. గొల్లలపాలెం స్కూల్ ఆవరణలో ఉన్న తుపాను షెల్టర్ ను తక్షణమే తొలగించాలన్నారు. ఆర్డీఓ సంగీత్ మాథుర్, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, టీడీపీ వార్డు అధ్యక్షుడు చెట్టిపల్లి గోపీ, సారిపల్లి శ్రీనివాస్, జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో కీలకం

**సీడ్-ఆప్ సెంటర్ ను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించిన ఎంపీ శ్రీభరత్**

**నైపుణ్యాభివృద్ధి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఎంపీ**



**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**

విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ నగరంలోని హిల్ నంబర్ 3, ఐటీ సెజ్‌లో ఉన్న (ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఎంపీ శ్రీభరత్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన మరియు సీడాప్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థులతో చర్చించారు. ప్రస్తుతం 700 మందికి పైగా యువత ఈ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ – "నేటి యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరం. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా అనేక శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నాయి. విద్యార్థులు ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. ఆయన కేంద్రంలో సరఫరా అవుతున్న భోజనాన్ని కూడా రుచి చూశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో అందిస్తున్న ఆహారం పోషకతతో కూడినదిగా ఉందని, ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా, విద్యార్థులంతా శిక్షణపై దృష్టి పెట్టి తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచిస్తూ, ముందు భవిష్యత్తు కోసం శ్రమించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సీడాఫ్ జాయింట్ డైరెక్టర్ కళ్యాణి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గీతం పూర్వవిద్యార్థిపై స్ఫూర్తిదాయక లఘు చిత్రం

**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**

సివిల్ సర్వీసుల పట్ల విద్యార్థులలో ఆసక్తిని కలిగించడానికి, స్ఫూర్తిని నింపడానికి గీతం విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసి ఐపిఎస్‌కు ఎంపిక అయి బీహర్ లో పోలీసు అధికారిగా విధులు నిర్వహిస్తూ భారత ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక గ్యాలంటరి అవార్డును అందుకున్న కె.సుహిత అనుపమ్ పై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లఘు చిత్రాన్ని రూపొందించింది. బీహర్‌లోని కిరాతక హంతకుల మెడలను వంచిన మహిళా ఐపిఎస్ అధికారిగా ప్రశంసలు అందుకున్న కె.సుహిత అనుపమ్ దేశంలో భారత ప్రభుత్వ గ్యాలంటరి అవార్డు అందుకున్న మూడవ మహిళగా గుర్తింపు పొందటం విశేషం. జాతీయ సివిల్ సర్వీసుల దినోత్సవం సందర్భంగా కె.సుహిత అనుపమ్ ఆన్‌లైన్‌లో ప్రసంగించారు. 10వ తరగతి వరకు గుంటూర్‌లో విద్యాభాసం చేసిన తాను ఇంటర్ తరువాత గీతంలో ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసానని తెలిపారు. సివిల్ సర్వీసులలోకి ప్రవేశించాలన్న తన కోరికకు గీతం అధ్యాపకులు ఎంతో సహకరించారని తెలిపారు. సివిల్స్ మొదటి ప్రయత్నంలో ఇంటర్వ్యూలో విజయం సాధించడంలో తడబడిన రెండవ ప్రయత్నంలో విజయం సాధించినట్లు వెల్లడించారు. స్వయంగా తయారు చేసుకున్న నోట్స్ తనకు ఎంతో ఉపయోగపడిందని ముఖ్యంగా గీతంలో ఒక పక్క సివిల్ ఇంనీరింగ్ చదువుతూ గీతం గ్రంధాలయంలో లభించే పుస్తకాలు, పత్రికల ద్వారా విషయ పరిజ్ఞానం పెంచుకున్నానని తెలిపారు. మిగిలిన పరీక్షలతో పోల్చితే సివిల్ సర్వీసుల పరీక్షలు పారదర్శకంగా జరుగుతాయని, సమయ పాలన, చుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న విషయాలపై లోతైన అవగాహన, స్వయం విశ్లేషణ సివిల్స్‌లో ఎంతో ఉపయోగకరమన్నారు. తనకు చిన్నతనం నుంచి చరిత్ర, జాగ్రఫి అంటే ఎంతో ఇష్టం అని అలాగే ఎక్కువగా నేషనల్ జియోగ్రఫిక్ ఛానల్ తరచు వీక్షిస్తానని తెలిపారు. సివిల్స్‌లో తనకు ఇవి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. పోటీ పరీక్షల పుస్తకాలు చదవడం, నమూనా ఇంటర్వ్యూలకు హాజరుకావడం, ముందు నుంచి లక్ష్యం పై స్థిరమైన అభిప్రాయంతో ఉండటం ద్వారా సివిల్స్‌లో విజయం సాధించవచ్చునని తెలిపారు.

# పోర్ట్ లో పర్యటించిన నేపాల్ ప్రతినిధుల బృందం

**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**

నేపాల్ ప్రభుత్వ వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖ కార్యదర్శి డా. గోవింద్ ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో కూడిన నేపాల్ ప్రతినిధి బృందం మంగళవారం విశాఖపట్నం పోర్ట్ లో పర్యటించారు. ఈ బృందంలో క్రిషి సమగ్రి కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సాల్ట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ అసిస్టెంట్ సీఈఓ కూడా ఉన్నారు. పోర్ట్ డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్ కుమార్ దూబే నేపాల్ బృందానికి హార్దిక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోర్ట్ లో ఉన్న మౌలిక సదుపాయాలు, నిర్వహణా సామర్థ్యం, కీలక వసతులపై పోర్ట్ అధికారులు ఒక సమగ్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను అందించారు. గ్లోబల్ టెండర్ల ద్వారా యూరియా మరియు డీఏపీ వంటి ఇతర ఎరువుల దిగుమతి అవకాశాలను అన్వేషించడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఇందుకు సంబంధించి, భారతీయ పోటాష్ లిమిటెడ్%ా% నేపాల్ ప్రభుత్వ సంస్థలకు ముఖ్య సరఫరాదారుగా ఉంది. ఇండో-నేపాల్ ఎరువుల సరకు ఒప్పందం (ట్రీటీ)లో భాగంగా, ప్రస్తుతం కోల్కతా పోర్టులో అమలు అవుతున్న విధంగా, విశాఖపట్నం పోర్ట్ ద్వారా కూడా బల్క్ రవాణాకు అనుమతి కల్పించే ప్రతిపాదనపై చర్చ జరిగింది. దీని ద్వారా కనీసం రెండు లక్షల టన్నుల అదనపు ఎరువుల సరుకు రవాణా సాధ్యమవుతుందని అంచనా. విశాఖపట్నం పోర్ట్‌కి వాణిజ్య పరంగా విస్తృత అవకాశాలు ఉన్నాయని నేపాల్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మంచి వాణిజ్య వసతులు కల్పిస్తే%ా% ఒకటిన్నర నుంచి రెండు లక్షల టన్నుల సరుకులను విశాఖపట్నం పోర్ట్ నుంచి నిర్వహించే వీలు కలుగుతుందని పేర్కొన్నారు.

# నేడు 10వ తరగతి పరీక్ష ఫలితాలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

పదో తరగతి పరీక్షా ఫలితాలు నేడు విడుదల కానున్నాయి. 2024బి 25 ఏడాదికి సంబంధించి మార్చి 17 నుండి విద్యార్థుల పరీక్షలు రాశారు. స్టేట్ సిలబస్ కు సంబంధించి బుధవారం విడుదల కానున్నాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రకటించారు. ఉదయం 10 గంటలకు ఫలితాలు అందుబాటులోకి రానున్నాయి.

# ఆ కార్పోరేటర్లపై చర్యలు తీసుకోండి



**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టిన సందర్భంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది కార్పొరేటర్లను ప్రలోభపెట్టి సుమారుగా 27 మంది కార్పొరేటర్లు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా అవిశ్వాసానికి ఓటు వేయడం జరిగిందని, ఆయా కార్పోరేటర్లపై చర్యలు తీసుకోవాలని తైనాల విజయకుమార్ కలెక్టర్ కి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. వారంతా పార్టీ విప్‌కు అనుసరణగా కాకుండా వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ నేపథ్యంలో, పార్టీ జారీ చేసిన విప్‌ను ఉల్లంఘించిన వారిపై మున్సిపల్ కార్పొరేషన్ నియమాల కింద రూల్ 14 ప్రకారం ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ 27 మంది కార్పొరేటర్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వేరువేరుగా విప్‌లు జారీ చేయబడ్డాయని, అయినప్పటికీ వారు వ్యతిరేకంగా ఓటు వేశారు అనే విషయాన్ని కౌన్సిల్ మీటింగ్ రికార్డుల్లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఆ రికార్డుల నకలును పరిశీలించి, వారి మీద తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆధారాలతో కలెక్టర్ ని కలిసి కోరడం జరిగిందని తెలిపారు. మేము కోరేది ఒక్కటే ు న్యాయబద్ధంగా, చట్టంలో పేర్కొన్న విధంగా చర్యలు తీసుకోవాలని, మా పిటిషన్‌ను సమీక్షించి, గతంలోని ప్రస్తావనలు పరిశీలించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా, రాజకీయ లావాదేవీలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసామని తెలిపారు. పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, పార్టీ నాయకులు కిరణ్ రాజు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఒక్కరితోనే సరిపెట్టొద్దు...

(7వ పేజీ నుంచి తరువాయి)

తీవ్రమైన, మితమైన పోషక లోపాలతో బాధపడుతున్న పిల్లలను గుర్తించడానికి నిర్దేశించిన మాడ్యూల్‌ను అమలు పటిష్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలతో (40%) పోలిస్తే మైదాన ప్రాంతాల్లో (70%) సిజేరియన్లు అధికంగా ఉంటున్నాయని ఈ పరిస్థితి మారాలని, సాధారణ ప్రసవాలు అధికంగా జరగాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

**పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం వద్దు...**

పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం ప్రదర్శించరాదని, ఆడ, మగ అనే తేడా ఎట్టిపరిస్థితుల్లోనూ చూపించరాదని తల్లిదండ్రులకు మంత్రి హితవు పలికారు. ఇద్దరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, మంచి విలువలు నేర్పించాలని సూచించారు. టీవీ, ఫోన్ల వినియోగానికి పెద్దలు దూరంగా ఉంటూ పిల్లన్ని కూడా దూరంగా ఉంచాలన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అందించాలని సూచించారు. వారి ముందు తప్పులు చేయరాదని హితవు పలికారు.

**ఆరోగ్యకర విధానాలతో స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలను సాధించగలం - జిల్లా కలెక్టర్**

జపాన్ దేశంలో మాదిరిగా ఇక్కడి పిల్లలకు కూడా ఆరోగ్యకర అలవాట్లను నేర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అక్కడ పిల్లలకు సైక్లింగ్, వ్యాయామం తప్పకుండా చేయిస్తారని గుర్తు చేశారు. పిలల్ని టీవీలకు, ఫోన్లకు దూరంగా ఉంచుతారని చెప్పారు. ఆరోగ్యకర అలవాట్లు, క్రమశిక్షణతో ఉండటంలో వల్ల అక్కడి పిల్లల్లో ఊబకాయం, ఇతర అనారోగ్య సమస్యలు కనిపించవని గుర్తు చేశారు. ఇక్కడి పిల్లల్లో కూడా అలాంటి మంచి లక్షణాలను పెంపొందించటం ద్వారా మంచి ఫలితాలు ఆశించవచ్చని కలెక్టర్ అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండటం ద్వారా ఆర్థిక పేదరికం రాదని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను రూపొందించవచ్చని, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు. కమ్యూనిటీ భాగస్వామ్యం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న విధానాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఎనీమియా, ఊబకాయం లేని విధంగా, మాతా శిశు మరణాలు సంభవించని విధంగా అందరూ సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు. ఐసీడీఎస్, యూడీసీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అధికారులు, మంత్రి ఐసీడీఎస్ సిబ్బంది తయారు చేసిన వివిధ రకాల పోషకాహారాల స్టాళ్లను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లకు చేరుకొని సెల్ఫీలు తీసుకున్నారు. పోషణ్ పఖ్వాడా 2025కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి, అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కళాజాత బృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. సూర్యకుమారి, డైరెక్టర్ వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, టాటా సౌజన్యంతో నడుస్తున్న విజయ వాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్. రాజేంద్ర బాబు, యునిసెఫ్ ప్రతినిధి రేషా ఎన్ దేశాయ్, ఐసీడీఎస్ జేడీ చిన్మయిదేవి, పీడీ జయదేవి, యూసీడీ పీడీ సత్యవేణి, డీఎం%డ%హెచ్వో పి. జగదీశ్వరరావు, ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయండి

(7వ పేజీ నుంచి తరువాయి)

సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు. గంజాయి రవాణాపై నియంత్రణ కోసం చెక్ పోస్టులు వద్ద నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలన్నారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారి పై ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు వెంటనే అమలు చెయ్యమని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి కేసులపై జాతీయ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా రివార్డు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఫోక్సో కేసుల బాధితులకు కలెక్టర్‌ల ద్వారా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులపై ప్రత్యేక హిస్టరీ షీట్లు తెరవాలని, వారి భద్రత కోసం శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణ, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు. నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు మరియు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం అత్యంత అవసరం. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఎలా అన్న విషయంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి మరియు సైబర్ క్రైమ్ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగించుకోవాలి అని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీలు తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మహేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లిక్కర్ దొంగల గుడ్డలూడదీసేందుకు సహకరిస్తా

(7వ పేజీ నుంచి తరువాయి)

విప్పేందుకు తాను పూర్తిగా సహకరిస్తానని అన్నారు. మద్యం కుంభకోణం లో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కసిరెడ్డేనని, భవిష్యత్తులో మరిన్ని వివరాలు అందచేస్తానని సిట్ అధికారులతో విచారణ సందర్భంగా చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ సాయిరెడ్డి ఎక్స్ వేదికగా స్పందించి ఘాటు వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.


# ఆనందోత్సాహాల నడుమ సీనియర్ సిటిజన్స్ ఆట-పాట



**విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా కన్సరన్ ఛారిటబుల్ ట్రస్ట్ మరియు విశాఖ బాలోత్సవ్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన మీట్-గ్రీట్-ట్రీట్ కార్యక్రమం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఘనంగా జరిగింది.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వి. బాలమోహన్ దాస్ మాట్లాడుతూ గడచిన సంవత్సరం ఎంజీటీ మొదటి కార్యక్రమం ఎంతో వేడుకగా జరిగిందని ఈ సంవత్సరం కూడా హాజరైన సీనియర్ సిటిజన్స్లో ఉత్సాహం కల్గిస్తోందని ఈ కార్యక్రమాన్ని కనీసం సంవత్సరంలో మూడుసార్లైనా నిర్వహించాలని కోరారు. డాక్టర్ పి.కె. జోష్ నేతృత్వంలో నిర్వహించబడుతున్న ఎంజీటీ అనేక రకాలుగా సీనియర్ సిటిజన్లను మైమరపిస్తోందని, ఈ కార్యక్రమం మళ్ళీమళ్ళీ జరపాలని అందరితో పాటు తాను కోరుకుంటున్నానని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన కన్సరన్ ఛారిటబుల్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్. పి.కె.జోష్ మాట్లాడుతూ ఎంజీటీ వయోవృద్ధులతో పాటు విభిన్న ప్రతిభావంతులకు అతిత్వరలో ఒక ఎంజీటీ కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఎంజీబీ సభ్యులందరూ సహకరిస్తే వయోవృద్ధుల కోసం ఒక సొంత భవనాన్ని నిర్మించాలనుకుంటున్నామని, భావి వయోవృద్ధులకు ఈ కేంద్రం ఆసరాగా నిలుస్తుందని అన్నారు. విశాఖ బాలోత్సవ్ కమిటీ చైర్పర్సన్ మరియు ఎంజీటీ కో-కన్వీనర్ కొరెడ్ల రమాప్రభ మాట్లాడుతూ కన్సరన్ సంస్థ ద్వారా డాక్టర్ పి.కె.జోష్ ఎన్నో విశేషమైన సేవలను వివిధ వర్గాలకు అందజేస్తున్నారని, వారి నిస్వార్థ సేవకు మద్దతుగా తమ సంస్థ కూడా కలిసి పనిచేస్తోందని తెలిపారు. మరొక సహ కన్వీనర్, విశాఖ సమాచారమ్ ప్రధాన సంపాదకులు సూరంపూడి వీరభద్రరావు మాట్లాడుతూ వయోవృద్ధులకు శాశ్వత చిరునామా కోసం ప్రయత్నాలు ప్రారంభించామని ఎవరైనా తమకు అవసరం. లేని ప్రాంగణాలను గాని, ప్రదేశాలను గాని ఈ కార్యక్రమానికి మద్దతుగా అందించవచ్చని తద్వారా వారి కీర్తి చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. అనంతరం రమాప్రభ బృందం నిర్వహణలో సాయంత్రం 6 గంటల వరకు అనేక వినోద కార్యక్రమాలు, వినోద క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీ డెంటల్ మరియు వీ హెల్త్ కేర్ అధినేత డాక్టర్ రమేష్ దంత నిర్వహణలో మెళకువలను తెలియజేశారు. డాక్టర్ మంజువాడ కిరణ్ కుమార్ తమ కృషి ఆర్థోపెడిక్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవలసిందిగా కోరారు. హారిజన్ వైద్య కేంద్ర నిర్వాహకురాలు డాక్టర్ జ్యోత్స్న తేజ సాధారణ జీవన విధానంలో కొన్ని మెళకువలు నేర్పించారు. ఉత్కర్ష్ బ్యాంక్‌ప్రతినిధులు తమ పథకాలను వివరించారు.

# ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీలు



**ఆరిలోవ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై వై . కృష్ణ తో పాటు సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీలు చేశారు. ముడసర్లోవ బి.ఆర్.టి.ఎస్ రోడ్డు లో మంగళవారం సాయంత్రం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనాన్ని ఆపి రికార్డులు పరిశీలించి ముమ్మరంగా తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిని ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రద బాగీ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సెల్ ఫోన్ లాక్కున్నారని టీచర్ని చెప్పుతో కొట్టిన విద్యార్థిని...



**తగరపువలస ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

మానవ సంబంధాలను సెల్ఫోన్ నాశనం చేస్తుంది. విద్యార్థిని విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసై విచక్షణ మరచిపోతున్నారు. సెల్ ఫోన్ లేకపోతే ఉండలేమన్న పరిస్థితుల్లో విద్యార్థులు దిగజారి పోతున్నారు. ఇందుకు నిదర్శనమే భీమునిపట్నం మండలం దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన సంఘటనలో ఎన్సీసీ టీచర్ గాపనిచేస్తున్న ఉపాధ్యాయురాలను అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థిని చెప్పుతో కొట్టడం చాలా బాధాకరమైన విషయం. సెల్ ఫోన్ మాట్లాడుతూ పెద్దగా అరుస్తుందని కళాశాలలో పనిచేస్తున్న ఎన్సీసి టీచర్ ఆ విద్యార్థిని మందలించడానికి సెల్ ఫోన్ లాక్కుంది. ఎప్పుడైతే టీచర్ సెల్ ఫోన్ లాక్కుందో, ఆ విద్యార్థిని తీవ్ర ఆక్రోసంతో టీచర్ని దుర్భాషలాడి చెప్పుతో కొట్టింది. ఇలా ప్రవర్తించిన విద్యార్థిని తీరును తోటి విద్యార్థులు తప్పు పట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి అధ్యాపకురాలికి క్షమాపణ చెప్పాలని, ఆ విద్యార్థినికి కౌన్సిలింగ్ ఇవ్వాలని నిర్ణయించారు.

# అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజీ విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ...



**తగరపువలస ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

తగరపువలస అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాలలో ఫైనల్ ఇయర్ ఎగ్జామ్ రాస్తూన్న విద్యార్థి పట్ల కళాశాల డీన్ ప్రవర్తించిన తీరుకు మనస్థాపం చెంది గత శనివారం కళాశాల మెడ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న మెడికల్ విద్యార్థి శ్రీరామ్ దత్త పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కళాశాల ఆవరణలో మంగళవారం సాయంత్రం సహచర విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది మంది మెడికల్ విద్యార్థులు, డాక్టర్లు పాల్గొని , శ్రీరామదత్త అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ సంఘీభావం తెలిపారు.

# గౌరీ పరమేశ్వర ఆలయంలో పాము హల్చల్

**గాజువాక,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :**

జీవీఎంసీ 40వ వార్డు గౌరీ పరమేశ్వర ఆలయం గణపయ్య మందిరంలో మంగళవారం పాము కలకలం రేపింది. ఆలయ సిబ్బంది స్నేక్ క్యాచర్ నాగరాజుకు సమాచారం ఇవ్వడంతో ఆయన వచ్చి చాకచక్యంగా పట్టుకున్నారు. దీంతో ఆలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. సిటీ పరిధిలో పాములు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని స్నేక్ క్యాచర్ కోరారు.





గీతం పూర్వవిద్యార్థిపై స్ఫూర్తిదాయక లఘు చిత్రం

వివరాలు 6లో..



పోర్ట్ లో పర్యటించిన నేపాల్ ప్రతినిధుల బృందం 6 లో




విశాఖపట్నం వార్త 26

బుధవారం 23 ఏప్రిల్ 2025




# ఏప్రిల్ 28న జివిఎంసి మేయర్ పదవికి ఎన్నిక

**నోటిఫికేషన్ ను జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ .**

**విశాఖ జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ ఎమ్ ఎన్. హరేందిర ప్రసాద్.**



**విశాఖపట్నం , ఏప్రిల్ 22: ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికను 2025 ఏప్రిల్ 28వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను జారీ చేశారని విశాఖ జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హరేందిర ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సదరు నోటిఫికేషన్ ప్రకారం 24.04.2025 తేదీ లోపల మేయర్ ఎన్నికల షెడ్యూల్ ను ఫారమ్–%××% ప్రకారం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ఎన్నికైన సభ్యులకు మరియు ఎక్స్–ఆఫీషియో సభ్యులకు మేయర్ ఎన్నికల నిమిత్తం ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటీసు ఇవ్వడం జరుగునని , మేయర్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం తేదీ: 28.04.2025, ఉదయం 11:00 గంటలకు నిర్వహించడం జరుగునని కలెక్టర్ తెలిపారు.

# ఒక్కరితోనే సరిపెట్టొద్దు...

**ఇద్దరు కంటే ఎక్కువ సంతానానికి ప్రాధాన్యం ఇవ్వండి...**

**మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



**విశాఖపట్టణం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**

జనాభా వృద్ధి సిద్ధాంతాన్ని, మేనేజ్మెంటు విధానాన్ని అర్థం చేసుకొని అధిక సంతానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఒక్కరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఒకప్పుడు ఇద్దరు ముద్దు అనే వారని, రానురాను ఇద్దరు వద్దు ఒక్కరే ముద్దుగా మారిందని, ఇప్పుడు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇద్దరు లేదా ముగ్గురు, అంతకంటే ఎక్కువ అనే నినాదాన్ని ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు ఆగవని, సంక్షేమ పథకాలపై ప్రభావం ఉండబోదని మంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వు కూడా వెలువడినట్లు మంత్రి గుర్తు చేశారు. విశాఖపట్టణంలోని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం జరిగిన పోషణ్ పఖ్వాడా –2025 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**మహిళలు ఆరోగ్యంగా... ఆనందంగా ఉండాలి**

మహిళలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని దానిలో భాగంగా ఇప్పటికే మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశాలకు గ్రాట్యుటీ, మట్టి ఖర్చుల విషయంలో సానుకూలంగా వ్యవహరించారని, వివిధ రకాల నిధులు మంజూరు చేశారని చెప్పారు. అందుకే చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను అర్థం చేసుకొని క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేయాలని ఐసీడీఎస్, వైద్యారోగ్య శాఖల అధికారులు సమన్వయం వహించి సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా క్రమం తప్పకుండా గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పర్యవేక్షించాలని చెప్పారు. పోషణ్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా మొదటి 1000 రోజులు పిల్లల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఊబకాయం లేని పిల్లలు ఉండేలా, ఆరోగ్యకర వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పోషణ్ ట్రాకర్, సమాజ స్థాయిలో

తరువాయి 6లో..

# నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయండి

**రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలతో**

**క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించిన డిఐజి**

**సంకల్పం కార్యక్రమంలో భాగంగా**

**గంజాయి నిర్మూలనపై స్పష్టమైన ఆదేశాలు**




**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**


విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణ, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ–అడిక్షన్, సైబర్ క్రైమ్ మరియు సోషల్ మీడియా కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. కేసుల్లో ఉన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ప్రజల సహకారంతో సమగ్ర

తరువాయి 6లో..

# లిక్కర్ దొంగల గుడ్డలూడదీసేందుకు సహకరిస్తా

**ఎక్స్ లో విజయ సాయిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**



మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి తనదైన శైలిలో స్పందించారు. ఇటీవల సిట్ విచారణకు హాజరైన మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి మద్యం కుంభకోణం కు సంబంధించి కొన్ని వివరాలు వెల్లడించిన విషయం తెలిసిందే. దీనిపై విజయ సాయిరెడ్డి ని టార్గెట్ చేస్తూ కొన్ని విమర్శలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా ఘాటు గా స్పందించారు. ఈ కుంభకోణంలో దొరికిన దొంగలు, దొరకని దొంగలు తన పేరు లాగుతున్నారని, ఇందులో ఒక్క రూపాయి కూడా తనకు ముట్టలేదని అన్నారు. సిట్ అధికారులు లిక్కర్ దొంగల దుస్తులు సగమే విప్పారని, వారి మిగతా దుస్తులు

తరువాయి 6లో..

# విశాఖ వైసీపీ అధ్యక్షునిగా కేకే రాజు

**అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా అమర్**





**విశాఖపట్నం, ఏప్రిల్ 22, ప్రభాత వార్త :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షునిగా కేకే రాజు నియమితులయ్యారు. అలాగే అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా గుడివాడ అమర్ నాథ్ నియమితులయ్యారు. పార్టీ లో నాయకులు వరుసగా పార్టీని వీడడం, పార్టీ కి సరైన దిశా నిర్దేశం లేకపోవడం, కార్యకర్తలలో నిరాశ నిస్పృహలు ఏర్పడటం వంటి పరిణామాల నేపథ్యంలో తాడేపల్లి లో మంగళవారం వైసీపీ రాజకీయ సలహాదారుల సమావేశం జరిగింది. సమావేశంలో పలు జిల్లాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీనిలో భాగంగానే విశాఖ, అనకాపల్లి జిల్లాల అధ్యక్షుల నియామకం జరిగినట్లు తెలుస్తోంది.






నేడు 10వ తరగతి పరీక్ష ఫలితాలు

వివరాలు 6లో..

ఆ కార్పోరేటర్లపై చర్యలు తీసుకోండి

వివరాలు 6లో..

ఎండాడ రైతు బజార్ స్థల పరిశీలన

రుషికొండ జంక్షన్ లో కళ్యాణ మండపానికి గంటా ఆదేశం

వివరాలు 6లో..




## టింపనీ రన్నింగ్ పోటీలో విజేతగా నిలిచిన మోక్షిత్



**విశాఖపట్నం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

సుమారు పదివేల మంది విద్యార్థులు కలిగిన టింపనీ పాఠశాలల రన్నింగ్ రేస్ పోటీలలో తొమ్మిదో తరగతి కి చెందిన శేఖరమంత్రి మోక్షిత్ విజేతగా నిలిచాడు. మంగళవారం ఉదయం ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ బీచ్ రోడ్డు లో నిర్వహించిన మారథాన్ పోటీలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా ఏడు , ఐదు , మూడు కిలోమీటర్ల లకు సంబంధించిన పోటీలలో 5 కే ఎం ఛాంపియన్ గా నిలిచి 5000 రూపాయల బహుమానాన్ని, ప్రశంసా పత్రాన్ని ముఖ్య అతిథి నగర పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్వీకరించాడు. గతంలో కూడా పాఠశాల స్పోర్ట్స్ మీట్లో మోక్షిత్ అతని సోదరుడు ప్రీతమ్ శేఖర మంత్రి, ఇరువురు కలిసి 20 పథకాలు సాధించారు. ఈ సందర్భంగా శేఖరమంత్రి సోదరులు ఇరువురిని పాఠశాల యాజమాన్యం తరపున అకడమిక్ డైరెక్టర్ వందన అబ్రహం అభినందించారు.

## సంకీర్తనా సార్వభౌముడు అన్నమయ్య



**జగదాంబ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

శృతిలయ భక్తి సంగీత సేవా సంస్థ వ్యవస్థాపకులు వి ప్రభాకర్ సారధ్యంలో అన్నమాచార్యుని జయంతిని పురస్కరించుకుని ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తనా పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సెంచూరియన్ గౌరవ చాన్సులర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అవతార విశిష్టతను , అన్నమాచార్యులు సంకీర్తనా రూపంలో ఈ లోకానికి తెలియజేశారన్నారు . సంకీర్తనా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు సంగీతంలోనే కాకుండా విద్యలోని కూడా రాణించాలన్నారు . ఆధ్యాత్మిక సంస్థ శృతిలయ చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు . న్యాయ నిర్ణేతలను సత్కరించి , అన్నమాచార్య సంకీర్తనా పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధి వంకాయల సన్యాసిరాజు , ప్రత్యేక ఆహ్వానితులుగా ఏ వెంకట్రావు , సంస్థ అధ్యక్షులు వి ప్రభాకర్ , ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్వి సత్యనారాయణ , కోఆర్డినేటర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , కొణతాల రాజు , పి వెంకటేశ్వరరావు , ఎం మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవం



**జగదాంబ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

భారత ప్రజా సంబంధాల సంఘం (పీఆర్ఎస్ఐ), విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవాన్ని స్థానిక పౌరగ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంబంధాల నిపుణులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రజా సంబంధాల అధికారులు, కమ్యూనికేషన్ రంగానికి చెందిన నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, ప్రముఖ ఉపన్యాసకులు వీవీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, "2025 పీఆర్ డే" థీమ్ అయిన "సమాజ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను బాధ్యతాయుతంగా వినియోగించడం %-% ప్రజా సంబంధాల పాత్ర" అనే అంశంపై స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. పీఆర్ఎస్ఐ విశాఖపట్నం శాఖ చైర్మన్ ఎం.కె.వి.ఎల్. నరసింహం మాట్లాడుతూ, భారతదేశం ప్రస్తుతం ప్రపంచ ఏఐ ప్రతిభలో 16 శాతం వాటా కలిగి ఉందని పేర్కొన్నారు. పీఆర్ఎస్ఐ సలహాదారు, జాతీయ అవార్డు గ్రహీత కె. రామారావు మాట్లాడుతూ, నైతికతను పాటిస్తూ ఉండాలని పిలుపునిచ్చారు. పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ శాఖ ఉపాధ్యక్షుడు ఆర్.పి.శర్మ జాతీయ పీఆర్ డే ప్రాముఖ్యతను వివరించారు. పీఆర్ఎస్ఐ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా తెలియజేశారు.

## వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**జగదాంబ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని విశాఖ గాయిని గాయకుల సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఎల్. ఐ. సి మాజీ ఉద్యోగిని స్వర్గీయ వెంకట శేషా రత్నం జ్ఞాపకార్ధం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పలువురు వక్తలు భూపతి రావు,భయ్యా శ్రీనివాస్ పేర్కొన్నారు. డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్స్ బృందం చే ఉచిత కంటి పరీక్షలు,ఈశ్వర్రావు మైక్రోలాబ్ చే బి. పి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జె జోషి, బి. రమ్య, బి. రమేష్ బాబు, సభ్యులు స్. ఫణి స్వామి, ఎమ్. కృష్ణం రాజు, బి. ఫణి భూషణ్, జయభీమ్ కన్వీనర్ కోన ప్రకాష్, కోన శంకర్, గాంధీ హాస్పిటల్ ప్రతినిధి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్బంగా స్వర్గీయ పట్టం వెంకట శేష రత్నం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## పాణంగిపల్లికి ఆధ్యాత్మిక పురస్కారం



**విశాఖపట్నం ప్రభాతవార్త :**

ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శృతిలయ సాంస్కృతిక భక్తి సంగీత సేవా సంస్థ నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తన పోటీలలో భాగంగా నగరానికి చెందిన శ్రీ వైఖానస ఆగమ పండితులు , ఉత్తరాంధ్ర శ్రీ వైఖానస యూత్ ఫోరం ప్రతినిధి , మన హైందవ ధర్మానికి , హిందూ సాంప్రదాయానికి ఆధ్యాత్మికంగా విశేషమైన సేవలందిస్తున్న లోక కళ్యాణార్థం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవములు నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం అర్చకులు శ్రీమాన్ పాణంగిపల్లి రంగనాథ ఆచార్య స్వామివారిని శృతిలయ సంస్థ తరపున సెంచూరియన్ విశ్వవిద్యాలయం గౌరవ చాన్సులర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించి ఆధ్యాత్మిక పురస్కారాన్ని అందజేయడం జరిగింది . కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వి ప్రభాకర్ , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ , ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్ వి సత్యనారాయణ , కొణతాల రాజు తదితరులు పాల్గొన్నారు . పురస్కార గ్రహీత రంగనాథ ఆచార్యులు సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు

## శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలి

### -ఎం పి భరత్ కు వినతి



**గాజువాక,ఏప్రిల్22,ప్రభాతవార్త:**

శిష్టకరణాల సామాజిక వర్గాన్ని కేంద్రం ఓబీసీ జాబితా లో చేర్చేవిదంగా కృషి చేయాలని కోరుతూ విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ కు వినతిపత్రాన్ని శిష్టకరణాల సామాజిక వర్గం ప్రతినిధులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని తప్పకుండా గుర్తిస్తూ ప్రాధాన్యత క్రమంలో వారికే నామినేటెడ్ పోస్టులు కేటాయిస్తుందని విశాఖ ఎంపీ భరత్ స్పష్టం చేశారు. విశాఖ లోని ఎంపి క్యాంపు కార్యాలయంలో మంగళవారం వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంలో పై వ్యాఖ్య చేశారు. శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చే విషయమై పార్లమెంటులో ప్రస్తావించాల్సిందిగా, అలాగే సమైఖ్యాంధ్ర లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ నియమించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సాధికార సమితి కన్వీనర్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా)కు శిష్ట కరణ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయనకు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఆయనకు వినతిపత్రం అందించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు,సాధికార సమితి కన్వీనర్ బలివాడ సత్యారావు , గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ శిష్ట కరణ సాధికార సమితి కన్వీనర్ ప్రతాపరావు శ్రీనివాసరావు,తూర్పు,పశ్చిమ నియోజక వర్గ కన్వీనర్లు మానాపురము తిలక్, రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం కోశాధికారి బెహరా రాధకుమారి,దదిరావు వరప్రసాద్, శిష్టకరణ సంఘం నాయకులు,పెద్దలు ఉన్నారు.

## పచ్చని గిరులకు రక్షణ కరువు



**గాజువాక,ఏప్రిల్22, ప్రభాతవార్త:**

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో పచ్చని గిరులకు రక్షణ కరువైంది. పచ్చపార్టీ నేతలు రెచ్చి పోతూ ఆలయం నిర్మాణం ముసుగులో ఆక్రమణలకు తెగబడుతున్నారు. చదును చేసి,ప్లాట్ లు గా విభజించి, అమ్మవారి ఆలయం అభివృద్ధి పేరుతో బేరాలు పెట్టి లక్షలు మింగేస్తున్నారు. ములగాడ మండలం సర్వే నెం 55,జీవీఎంసీ 59వ వార్డ్ వెంకటేశ్వర ఆలయంనకు సమీపంలో ములగాడ మండలం తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటులో ఈ తంతు జరుగుతుందని పై ఆరోపణలు చేస్తూ ప్రతిపక్ష పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు కు మంచి గుర్తింపు ఉంది. అయితే చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన ఆయన పేరును వాడేసుకొని కొంతమంది పచ్చ చొక్క నేతలు విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణకు తెర లేపుతున్నారని వాదన వినబడుతుంది. ఇక్కడ పచ్చ నేతలుగా చలామణి అవుతున్న ఓ ట్రేడ్ యూనియన్ నాయకుడు,రాష్ట్ర తెలుగుయువత నేత "నక్క " ఆలోచనలతో.... "సొల్లు" మాటలతో గుప్పెట్లో పెట్టుకున్న పచ్చని గిరులను ప్లాట్స్ గా విభజించి అమాయకులకు అంటగట్టి నాలుగు రాళ్లు వెనకేసుకునేందుకు స్కెచ్ గీసారని ప్రచారం జరుగుతుంది. ఎవరికన్ను అటు వైపు పడకుండా విషయం బయటకు పొక్కకుండా ఉండేవిదంగా అటు రెవెన్యూ, ఇటు మీడియాని మేనేజ్ చేసేందుకు ఓ నాయకుడు ఇప్పటికే వసూళ్లు చేసిన దానితో ఎర చూపి గుప్పెట్లో పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఈ పంచాయితీ స్థానిక ఎమ్మెల్యే వద్దకు చేరడంతో ఆ నాయకులను మందలించినట్లు తెలిసింది. అయినా కుక్క తోక వంకర అన్నట్టు చాప కింద నీరుల ఆ నేతలు ఆక్రమణలకు తెర లేపుతూ నాలుగు రాళ్లు వెనకేసుకుంటున్నట్లు తెలిసింది. అమ్మవారి ఆలయం పేరుతో సుమారు అర ఎకరం చుట్టేసారని ప్రచారం జరుగుతుంది. అంతే కాకుండా కొండను తవ్వి గ్రావెల్ దోపిడికి తెరలేపారని స్థానికులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారి భుజంగారావు సైతం తందానా అంటున్నట్లు గుస గుసలు వినబడుతున్నాయి. ఇలాఅయితే పచ్చనిగిరులు కనుమరుగయ్యే ప్రమాదంఉందని, కాలుష్యం కోరలు చాసే అవకాశం ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. దీనిపై జాయింట్కలెక్టర్ మయూర్అశోక్,ఆర్డిఓ శ్రీలేఖ దృష్టి పెట్టి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా దీనిపై ములగాడ తహసీల్దార్ భుజంగారావును వివరణ కోరగా.... ఫిర్యాదు అందింది,సిబ్బందిని పంపించాము, తన మండలంలో అటువంటిదేమి తమ దృష్టికి రాలేదని వస్తే ఎటువంటి వారినైనా ఉపేక్షించేది లేదని తప్పకుండ చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ములగాడ తహసీల్దార్ భుజంగారావు తెలిపారు.

## సెయింట్ ఆన్స్ విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు

**గాజువాక,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :**



మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథక వాలంటీర్లు పి.దివ్యశ్రీ, ఇ.స్రవంతి కె.యామిని లకు కృత్రిమ మేధస్సు-బాధ్యతాయుత వినియోగం అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ వారు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. మంగళవారం ఈ కార్యక్రమం ద్వారకా నగర్ లోని పౌర గ్రంథాలయంలో గల సెమినార్ హాల్లో నిర్వహించబడింది. కార్యక్రమానికి విశ్రాంతి ఐ.పి.ఎస్. అధికారి వి.వి. లక్ష్మీనారాయణ విచ్చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమాన్ని హెచ్.పి సి.ఎల్. విశ్రాంత ప్రజా సంబంధాల అధికారి ఎం.కె.వి.ఎల్.నరసింహం నిర్వహించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి,వివిధ సంస్థలకు చెందిన పౌర సంబంధాల అధికారులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండల టీడీపీ కార్యాలయ నిర్మాణం జరిగేనా ? .





**పద్మనాభం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**

ఈసారైనా పద్మనాభం మండల టీడీపీ కార్యాలయ నిర్మాణం జరిగేనా అని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో టీడీపీ చేపట్టిన మీకోసం యాత్రలో చంద్రబాబు నాయుడు పద్మనాభం గ్రామం సందర్శించినపుడు పద్మనాభం జంక్షనులో ఎన్ టి ఆర్ విగ్రహాన్ని దీని చుట్టూ పార్కును ఏర్పాటు ఆయన ఆవిష్కరించారు. అయితే మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు టీడీపీ తరుపున నలుగురు ఎంపీపీలు,జెడ్పీటీసీలుగా పదవులలో ఉన్న వారు ఈ కార్యాలయ నిర్మాణం ఊసే ఎత్తలేదని పలువురు నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒక్కసారి ఎంపీపీ స్థానంను దక్కించుకున్న వైసీపీ వర్గీయులు పక్కాగా పార్టీ కార్యాలయాన్ని పద్మనాభం జంక్షనులో నిర్మించుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న ఎన్ టి.ఆర్.పార్కు పసువులకు నిలయంగా మారి అధ్వాన్నంగా మారింది. అయితే నియోజకవర్గంలోను, రాష్ట్రంలోను టీడీపీ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా పార్టీ కార్యాలయం నిర్మాణం జరుగుతుందా లేదా అని సీనియర్,జూనియర్ నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కార్యాలయం లేకపోవడం వల్ల పార్టీ సమావేశాలు తోటలలో నిర్వహించాల్సి వస్తుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీ కార్యాలయాన్ని నిర్మించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

## సేవా రహదారిపై అనవసర బారికేడ్లు..

### ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



**గాజువాక,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :**



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం కళ్యాణి హాస్పిటల్ వద్ద గల సేవా రహదారిపై నేవల్ అధికారులు అనధికారికంగా సుమారు ఆసుపత్రికి 500 మీటర్లు పొడవున బారికేడ్లు అమర్చడంతో అక్కడ రహదారి కుదించుకుపోయింది. దీంతో అటువైపు రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం స్థానిక 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు తన ద్విచక్ర వాహనంపై అటు వెళ్తుండగా కళ్యాణి ఆసుపత్రి వద్దకు వచ్చేసరికి ఆసుపత్రి వద్ద తమ బంధువులు కనిపించడంతో తన ద్విచక్ర వాహనంపైనే ఉండి వారితో మాట్లాడుతుండగా అక్కడికి నేవల్ అధికారులు వచ్చి కార్పొరేటర్ జీవన్నార్ తో దురుసుగా ప్రవర్తించారు. దీనిపై సదరు కార్పొరేటర్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ రహదారి జీవీఎంసీకి సంబంధించిందని ఈ రహదారిపై అనధికారికంగా ఎటువంటి బారికేడ్లు పెట్టరాదని ఈ విషయాన్ని జోనల్ కమీషనర్ తో పాటు జీవీఎంసీ ఇన్ ఛార్జ్ కమీషనర్ జిల్లా కలెక్టర్ హరీంధ్ర ప్రసాద్ దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు.

## రెగ్యులరేషన్ చేసి పట్టాలు అందించాలి

### డిప్యూటీ తహసీల్దార్ కు వినతి



**ఆరిలోవ ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురంలో ఎన్నో ఏళ్ల పైబడి నివాసం ఉంటున్నామని, మా ఇళ్లలకు రెగ్యులరేషన్ చేసి ఇంటి పట్టాలు ఇప్పించాలని సిపిఎం పార్టీ, రామకృష్ణాపురం గ్రామ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం విడుదల చేసినటువంటి జీవోలు 296, 388 ప్రకారం రామకృష్ణాపురం గ్రామంలో ఉన్న ఇళ్లలకు పట్టాలు ఇవ్వాలని, జీవో 30 ప్రకారం పేదల ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. రామకృష్ణాపురంలో 700 మంది బడుగు బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వకుండా మోసగిస్తున్నారని, గ్రామంలో ఉన్నటువంటి ఇళ్లలకు స్లాబ్ కి అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్, జోన్ కార్యదర్శి వి కృష్ణారావు, మద్యలపాలెం జోన్ సభ్యులు అప్పలరాజు కొండమ్మ, శంకర్రావు తో పాటు రామకృష్ణాపురం గ్రామ సంఘ నాయకులు వంకర బాబురావు, కాకర గోవింద్ తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ పాఠశాలలో కెరీర్ గైడెన్స్ సెషన్....



**భీమునిపట్నం ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

భీమిలీ కేజీబీవీ పాఠశాలలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం వైజాగ్ వాలంటీర్స్ సహకారంతో కెరీర్ గైడెన్స్ సెషన్ అనే కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణ స్వచ్ఛ సేవాసంస్థ వారు 6 వతరగతి నుండి 12వతరగతి వరకు చదువుకునే 200 మంది విద్యార్థునులకు ఈ కెరీర్ గైడెన్స్ సెషన్ గురించి వివరిస్తూ ప్రపంచంలో ఉన్న వివిధ రకాల వృత్తులను విద్యార్థులకు పరిచయం చేసి, వాటిలో తమకు ఇష్టమైన వృత్తిని ఎలా ఎంచుకోవాలో తెలియజేసి, వాటిని ఎలా సాధించాలో విద్యార్థులకు తెలియజేశారు. ఇంత మంచి కార్యక్రమం ద్వారా తమ పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చినందుకు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ గంగాకుమారి నిర్మాణ్ సంస్థ మరియు వైజాగ్ వాలంటీర్స్ సంస్థలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపకులు మరియు గ్లోబల్ సీఈఓ మయూర్ పట్నాల, సంస్థ సభ్యులు ఉషాకర్ కీర్తి, నాగేంద్ర, దినేష్ మరియు వైజాగ్ వాలంటీర్స్ సంస్థసభ్యులు సతీష్, కేజీబీవీ ఉపాధ్యాయులు వసంత, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో

## నిర్మాణం పూర్తయిన పశువుల నీటితొట్టెలు.





**పద్మనాభం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనెదల పవనకళ్యాణ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పశువుల నీటితొట్టెల నిర్మాణాలు పూర్తయ్యాయి. వేసవికాలంలో మూగజీవుల దాహార్తిని తీర్చటానికి ఉప ముఖ్యమంత్రి ఈనెల ఈ నీటితొట్టెల నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. అయితే పద్మనాభం మండలంలో 18 గ్రామ పంచాయతీలలో ఈ తొట్టెల నిర్మాణం పూర్తయినట్లు ఎన్ ఆర్ ఇ జి ఎస్ ఎపిఒ జి ఎస్ వి గౌరి చెప్పారు. ఒక్కొక్క నీటితొట్టెను ముప్పై ఐదు వేల రూపాయలతో నిర్మించినట్లు ఆమె అన్నారు. అయితే ప్రతి గ్రామంలో పశువుల వచ్చేదారిలో ఈ తొట్టెలను ఏర్పాటు చేసినట్లు ఆమె అన్నారు.

23-4P7exHMNWJQE.qxd:23-4P7exHMNWJQE.qxd 1/1/02 9:08 AM Page 1





మంగళవారం మంగపేట మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

# భూభారతి చట్టంతో రైతుకు మేలు

## ధరణి పేరుతో దగా చేసిన గత పాలకులు

## సాగురైతులందరికీ పట్టాలు అందజేస్తాం: మంత్రి సీతక్క

**మంగపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ గత పాలకులు దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలిసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తహశీల్దార్‌తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించు కోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మంగపేట మండల పరిధి లోని 38 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులకు చెక్కులను మంత్రి అందచేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, తహసిల్దార్ రవీందర్, ఎంపిడిఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, కళ్యాణ లక్ష్మి, షాది ముభారాక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మే 7 నుంచి జరిగే ఆర్టీసి సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలి

## జెఏసి చైర్మన్ ఈదురు వెంకన్న

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మే 7 నుంచి జరిగే ఆర్టీసి సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలని మంగళవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన టిజిఎస్ఆర్‌టిసి జేఏసీ సమావేశం పిలుపునిచ్చింది. జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎస్ డబ్ల్యుఎఫ్ (సి.ఐ.టియు) ప్రధాన కార్యదర్శి వి.ఎస్. రావు. ఎస్‌డబ్ల్యుయు (ఐఎన్‌టియుసి) ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, కోచైర్మన్ కె.హనుమంతు ముదిరాజ్, వైస్‌చైర్మన్ ఎం.థామస్‌రెడ్డి, కన్వీనర్ ఎం.డి. మౌలానా, కోకన్వీనర్‌లు కత్తుల యాదయ్య,సుద్దాల సురేశ్ మాట్లాడుతూ విశాల ఐక్యత కోసం జేఏసీ ప్రయత్నిస్తోందన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రధాన కార్యదర్శి విఎస్.రావు మాట్లాడుతూ తమ కమిటీ తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. కార్మిక ప్రయోజనాల కోసమే తమ నిర్ణయాలుంటాయన్నారు. ఎస్‌డబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా కార్మికులందరినీ ఒకత్రాటిపై నడిపించడానికి జెఏసి నాయకత్వం విశాల ఐక్యత కొరకు సురోకసారి ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి కోశాధికారి ది యాదయ్య. మీడియా ఇచ్చార్జి అప్పారావు ప్రతినిధులు ఎస్. కమలాకరీ గౌడి మొకటి గౌడ్, ఎస్ యు ఎఫ్ నాయకులు సి ఎస్.డబ్ల్యుము నాయకులు అబ్రహం, ఎస్.సాయిరెడ్డి. జి.ఎస్.పాల్, సి.ఎస్ కృష్ణ . రాండ ఎ. గౌరీ శంకర్, జి.రాములు, ఎస్. వెంకటేష్, రవీందర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. మంగళవారం ప్రపంచ ధరత్రీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ఎర్త్ డే స్టూడెంట్, యూత్ ఇన్ యాక్షన్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి సమస్త జీవరాశులకూ ఆధారమని, పుడమి తల్లి మానవాళి జీవనానికి అవసరమైె గాలి, నీరు, ఆహారం, ఉపాధి కల్పిస్తోందన్నారు.వాతావరణ మార్పులు వంటి ఇతరత్రా చర్యలతో ప్రకృతి వనరులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇంధనాలు, గ్రీన్‌హౌస్ వాయువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు.అలాగే, సౌరపవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనాలను పెంచుకోవాలన్నారు.రానున్న రోజుల్లో భూమిని కాపాడుకునేందుకు సోలార్ ఎనర్జీ చాలా అవసరమని, సోలార్ ఎనర్జీని ప్రోత్సాహించేందుకు దేవాదాయ శాఖకు చెందిన భూముల వినియోగంపై చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు.ప్రతి ఒక్కరూ సోలార్ ఎనర్జీని వినియోగించుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాని ఆమె పిలుపునిచ్చారు.

# నేడు హైదరాబాద్ లోకల్‌బాడీ ఎమ్మెల్సీ ఎన్నిక

## బరిలో నిలిచిన ఎంఐఎం-బిజెపి అభ్యర్థులు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నేడు జరగనుంది. అందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరుగనుంది. అనంతరం ఏప్రిల్ 25న (శుక్రవారం) కౌంటింగ్ జరుగుతుంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల కోసం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకటి కార్పొరేటర్లకు, మరొకటి ఎక్స్ ఆఫీషియో సభ్యులకు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం, బీజేపీ పార్టీలు పోటీలో ఉన్నాయి. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్‌రావు బరిలో ఉన్నారు. హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా హైదరాబాద్ జిల్లాకు చెందిన జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో మెంబర్స్‌గా జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం ఓటర్లు 112, కార్పొరేటర్లు 81,ఎక్స్ ఆఫీషియో సభ్యులు 31 మంది ఓటు వేయనున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మంత్రి సీతక్క శుభాకాంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇంటర్ సెకెండ్ ఇయర్ ఫలితాల్లో తన సొంత జిల్లా ములుగు మొదటి స్థానంలో, తాను ఇంచార్జీగా ఉన్న ఆసిఫాబాద్ జిల్లా రెండో స్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు.

వెనకబడిన జిల్లాలు, గిరిజన ప్రాంతాలుగా పేరున్న ఈ రెండు జిల్లాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటడం తనకు ఎంతో సంతోషానిచ్చిందన్నారు. ఈ విజయానికి కారణమైన ఆయా జిల్లా కలెక్టర్లను, డీఈవోలను, ఇతర అధికారులకు మంత్రి సీతక్క అభినందనలు తెలిపారు. మొదటి స్థానంలో ములుగును నిలపడంలో కృషి చేసిన కలెక్టర్, ఐటీడీఏ అధికారులు, డీఈవోను మంత్రి సీతక్క ప్రత్యేకంగా అభినందించి వారిని కలెక్టర్ కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయభేరి మోగించింది. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకు గాను శ్రీచైతన్య స్టేట్ టాప్ మార్క్ 468తో 103 మంది, 467 ఆపైన 462 మంది, 466 ఆపైన 1073 మంది, 460 ఆపైన 4490 మంది, 450 ఆపైన 8479 మంది శ్రీచైతన్య విద్యార్థులే. జూనియర్ ఇంటర్ బైపిసిలో 440 మార్కులకుగాను శ్రీచైతన్య స్టేట్ టాప్ మార్క్ 438తో 26 మంది, 437 ఆపైన 136 మంది, 436 ఆపైన 304 మంది. 435 ఆపైన 459 మంది, 430 ఆపైన 1495 మంది శ్రీచైతన్య విద్యార్థులే. సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకుగాను 996 స్టేట్ టాప్ మార్క్‌తోపాటు 995 ఆపైన 7 మంది 994 మార్కులు ఆపైన 46 మంది, 990 మార్కులు ఆపైన 610 మంది, 985 మార్కులు ఆపైన 1776 మంది, 980 మార్కులు ఆపైన 3050 మంది. 950 మార్కులు ఆపైన 9697 మంది శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు.

ఇప్పటికే విడుదలైన జెఇఇ మెయిన్- 2025లో 300కి 300 మార్కులు సాధించి ఓపెన్ కేటగిరిలో రెండు ఆలిండియా 1st ర్యాంకులతో పాటు, ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 10లోపు 4 ర్యాంకులు, 100 లోపు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 31 ర్యాంకులు సాధించి సెన్సేషనల్ రికార్డ్ సృష్టించారు శ్రీచైతన్య విద్యార్థులు. జెఇఇ మెయిన్‌లో అత్యధిక ర్యాంకులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శ్రీచైతన్య విద్యార్థులకే రావడం పట్ల శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ హర్షం వ్యక్తం చేస్తూ... రేపటి ఐఐటి అడ్వాన్స్‌డ్, నీట్‌లలోనూ నంబర్ వన్ ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుష్మశ్రీ మాట్లాడుతూ... శ్రీచైతన్య సృష్టించిన పటిష్టమైన ప్రోగ్రాములు, సరైన ప్రణాళిక, అగ్రశ్రేణి ఆధ్యాపకుల శిక్షణతో, ఇంటర్మీడియేట్లో సబ్జెక్ట్స్‌పై మా విద్యార్థులకు కాన్సెప్ట్యువల్‌గా పట్టు సాధించడంతో జాతీయస్థాయి పోటీపరీక్షల్లో మా విద్యార్థులు టాపర్స్‌గా నిలుస్తున్నారని అన్నారు. స్ట్రాంగ్ ఫౌండేషన్ వల్లనే ఈ ఇంటర్మీడియెట్ మార్కులు సాధ్యమయిందని, దీనితో పాటు రాబోయే రిజల్ట్స్ అన్నీ శ్రీచైతన్యవే అనే నమ్మకం మాకుందని అన్నారు. అదేవిధంగా 2023వ సంవత్సరం ఐఐటి-జెఇఇ, నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నంబర్ వన్ హ్యాట్రిక్ ర్యాంకులతో శ్రీచైతన్య రికార్డ్ బ్రేక్ చేసి తమ సత్తా చాటుకున్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, మా విద్యాసంస్థపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులను, దోహదపడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని, శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ అభినందించారు.

# వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని యువకుడి హత్య



## సుపారీ గ్యాంగ్‌తో చంపించిన నిందితుడు కానిస్టేబుల్ శ్రీనివాస్

## శవాన్ని బావిలో పడేసిన నిందితులు

## వివరాలు వెల్లడించిన వరంగల్‌సిటీ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం), ప్రభాతవార్త:** వారం రోజులుగా సంచలనం రేపిన చేయూత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు చిడెం సాయి ప్రకాశ్ మిస్సింగ్ కేసు మిస్టరీ వీడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి పిన్ని నిర్మల.. తనను హాస్పిటల్‌కు తీసుకెళ్లమని చెప్పడంతో ఈ నెల 15వ తేదీ సాయంత్రం వెంకటాపురంలోని తన ఇంటి నుండి కారులో హన్మకొండలోని మ్యాక్స్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆస్పత్రి నుంచి బయలుదేరిన సాయిప్రకాశ్ రెండురోజులు అయినా ఇంటికి రాకపోవడంతో వరంగల్ లోని పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ సిటీ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ విలేకరులకు వెల్లడించిన వివరాల ప్రకారం.. మృతుడు చిడెం సాయిప్రకాష్ ఈ నెల 15వ తేదీ సాయంత్రం హాస్పిటల్ నుండి 10.30 గంటలకు తన కారులో వెళ్తూ ఉండగా వెనకనే ఆటో అనుసరించినట్టు సీసీ పుటేజ్ ఆధారంగా గుర్తించినట్టు తెలిపారు. నయీమ్‌నగర్ దగ్గర ఆటోతో కారుని అడ్డగించి సాయిప్రకాష్‌పై దాడిచేసి అదే కారులో నిందితులం దరూ వెళ్లినట్టు సీపీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. హసన్‌పర్తి సమీపంలో హుస్నాబాద్ దగ్గర చున్నీతో గొంతునొక్కి చంపి వ్యవసాయ బావిలో పడేశారని వివరించారు. హాస్పిటల్ నుండి సాయిప్రకాష్ వెళ్లిపోతున్న సమయంలో ప్రధాన నిందితుడు కానిస్టేబుల్ బాసబోయిన శ్రీనివాస్‌కు సెల్‌ఫోన్ ద్వారా నిర్మల తెలపడంతో దుండగులు ప్రకాష్‌ను అనుసరించారని తెలిపారు. వెంకటాపురంలో కానిస్టేబుల్ శ్రీనివాస్ పనిచేస్తున్న పోలీస్‌స్టేషన్‌కు భూ వివాదం కేసులో చిడెం నిర్మల తన భర్తతో ఫిర్యాదు చేసిన సమయంలోనే కానిస్టేబుల్ శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడి, ఆ పరిచయం వివాహేతర సంబంధంగా మా రింది. ఈ విషయం భర్తకు తెలిసి తన దగ్గర బంధువు వరుసకు కొడుకు అయిన చిడెం సాయిప్రకాష్ చెప్పాడు. దీనితో సాయిప్రకాష్ తన పిన్ని నిర్మలను మందలించి, కానిస్టేబుల్ శ్రీనివాస్‌పైన నిర్మల భర్త చేత ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ఉన్నతాధికారులు స్పందించి నిందితుడు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ తర్వాత ములుగులోని వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ ఉన్నాడు. తమ వివాహేతర బంధానికి అడ్డుగా వచ్చి, తన సస్పెన్షన్‌కు కారణమైన సాయిప్రకాష్‌పైన నిందితులు ఇద్దరు పగ పెంచు కున్నారు. అవకాశం కోసం ఎదురుచూసి పథకం ప్రకారమే అనారోగ్యం నాటక మాడి హత్య చేయించారని పోలీసు కమిషనర్ తెలియజేసారు. హత్య చేశాక శవాన్ని బావిలో పడేసి మృతుడి కారును వరంగల్‌లోని చింతకుంట డంపింగ్ యార్డ్‌లో వదిలేసారని అన్నారు. స్థానికులు బావిలో నుండి శవాన్నితీసి సమీ పంలో ఉన్న ప్రభుత్వాస్పత్రికి సమాచారం ఇచ్చినప్పటికీ సంబంధికులు ఎవరూ రాకపోవడంతో గ్రామస్తులే శవాన్ని ఖననం చేసినట్టు సిపి వివరించారు. ఈ కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ములుగు వెంటా పురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ బాషబోయిన శ్రీనివాస్, దేవిలీసాయి, ఆలోత్ అరుణ్‌కుమార్ ఆలియాస్ పండు, సబావత్ అఖిల్‌నాయక్, రాజు, చింతం నిర్మల పోలీసులు గుర్తించారు.



# శానిటరీ ప్యాడ్ల ఫ్యాక్టరీపై బిఐఎస్ దాడులు

## ఐఎస్ఐ ముద్రలేని 30 వేలు స్వాధీనం

**హైదరాబాద్, ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** ఐఎస్ఐ మార్కు లేని శానిటరీ ప్యాడ్లు సరఫరా చేస్తున్న ఓ కేంద్రంపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, హైదరాబాద్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. సోమవారం, కుషాయిగూడలోని ఓ కేంద్రంలో జరిగిన సోదాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న 30 వేలప్యాడ్లు, 7వేలకుపైగా లేబుల్ కవర్లకు ఐఎస్ఐ మార్కు లేనట్లు గుర్తించిన అధికారులు వాటన్నింటినీ జప్తు చేశారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఐఎస్ 5405:2019 ప్రమాణాలున్న శానిటరీ ప్యాడ్లను భారత ప్రభుత్వం క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ గెజిట్ ద్వారా బీఐఎస్ ధ్రువీకరణ తప్పనిసరి చేసింది. బీఐఎస్ ధ్రువీకరణ పొందకుండా అమ్మినా, తయారు చేసినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశించింది. అయితే, ఈ కేంద్రంలో ఎలాంటి ధ్రువీకరణ లేకుండా పెద్దఎత్తున శానిటరీ న్యాప్‌కిన్లు నిల్వ ఉంచినట్లు సమాచారం అందడంతో అందడంతో సోదాలు నిర్వహించినట్లు బీఐఎస్ హైదరాబాద్ శాఖ అధిపతి, సంచాలకులు పీవీ శ్రీకాంత్ తెలిపారు. జాయింట్ డైరెక్టర్లు సవిత, రాకేశ్ తన్నీరు ఆధ్వర్యంలో బృందాలు ఈ దాడుల్లో పాల్గొన్నాయి.బీఐఎస్ చట్టం 2016లోని పలు సెక్షన్ 17 ప్రకారం భారత ప్రభుత్వం బీఐఎస్ ధ్రువీకరణ తప్పనిసరి చేసిన ఉత్పత్తులేవీ ఐఎస్ఐ మార్కు, ఎలక్ట్రానిక్ వస్తువులకు రిజిస్ట్రేషన్ మార్కు లేకుండా, బీఐఎస్ అనుమతి పొందకుండా తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా రెండేళ్ల జైలు శిక్ష, రూ.2లక్షల జరిమానా మొదటిసారి, ఐదేళ్ల జైలు శిక్ష, రూ.5లక్షల వరకూ జరిమానా రెండోసారి, తదుపరి దీనికి పదిరెట్ల వరకూ శిక్ష పడే అవకాశం ఉంది. ఇప్పటివరకు భారత ప్రభుత్వం 679 ఉత్పత్తులను తప్పనిసరి చేస్తూ పలు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు విడుదల చేసింది. వీటిని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగదారుడూ అవగాహన కలిగి ఉండాలని, బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమాణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

# లగచర్ల బాధితులకు ఇంకా తప్పని వేధింపులు

## చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టుకు వెళతాం: మాజీమంత్రి కెటిఆర్



మంగళవారం లగచర్లలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 22:** లగచర్ల బాధితులను ఇంకా కొందరు పోలీసులు వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి అధికారుల పేర్లను రాసిపెట్టుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు అతిగా ప్రవర్తించిన అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంగళవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, లగచర్ల భూసేకరణ వివాదంలో మహిళలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. బాధ్యులైన పోలీసు అధికారులను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ ఘటనపై తాము జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ), జాతీయ మహిళా కమిషన్‌లను ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక తర్వాత అయినా రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోని పక్షంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.ఎన్‌హెచ్ఆర్సీ సూచించిన విధంగా ఆరు వారాల్లోగా చర్యలు తీసుకోకుంటే రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి పాత్ర ఉందని భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. లగచర్లలో భూసేకరణపై హైకోర్టు స్టే విధించినప్పటికీ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కేటీఆర్ అన్నారు. దీనిని వెంటనే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్ఆర్సీ రిపోర్ట్‌లో చెప్పారు. సొంత నియోజకవర్గ రైతులను దారుణంగా కొట్టించిన రేవంత్ రెడ్డికి సిగ్గు, ఇజ్జత్ ఉంటే ఈపాటికి రాజీనామా చేయాలి. కానీ రేవంత్ రెడ్డికి ఇజ్జత్ లేదు. పోలీసులు తమపై లైంగిక దాడి చేశారని లగచర్ల మహిళలు ఎన్‌హెచ్ఆర్సీ బృందానికి తెలిపారు. రాత్రిపూట గ్రామంపై పోలీసులు దాడి చేసి మహిళల తొడలపై దారుణంగా కొట్టి, కొట్టినట్టు జడ్జి ముందు చెప్తే ఇంకా దారుణంగా కొడతామని బెదిరించారని గిరిజన మహిళలు ఎన్‌హెచ్ఆర్సీ వాళ్లకు చెప్పారని కేటీఆర్ తెలిపారు.

# మనస్తాపంతో విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య



అరుంధతి (ఫైల్)

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షలో ఫెయిల్ కావడంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుక్కు అరుంధతి (17) ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం చదువుతోంది. మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో బోటనీ సబ్జెక్టులో అరుంధతి ఫెయిల్ అయినట్లు ఫలితాల్లో వెల్లడయింది. దీంతో మనస్థాపానికి గురైన అరుంధతి మధ్యాహ్నం 1.20 గంటలకు ఇంటి పైనఉన్న రాడుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అరుంధతి ఉరి వేసుకున్న విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నాగోల్ సుప్రజ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే అరుంధతి మరణించినట్లు వెల్లడించారు. అరుంధతి సోదరుడు సుక్కు గౌతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు

# వరుసగా రెండోసారి అత్యుత్తమ మార్కులతో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మంగళవారం ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్-2025 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను 469 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్కు సాధించి విజయదుందుభి మోగించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 995 మార్కులను 18 మంది నారాయణ విద్యార్థులు సాధించారు. అలాగే జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులను గాను 438 మార్కులను ఏకంగా 13 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలోనూ 1000 మార్కులకు గాను 995 మార్కులను ఇద్దరు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఫలితాలను గ్రూపుల వారీగా విశ్లేషిస్తే జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఇంటర్ బోర్డ్ చరిత్రలోనే అత్యధికంగా 470 మార్కులకు గాను 469 మార్కులతో నారాయణ విద్యార్థి పి వర్షిణి చరిత్ర సృష్టించింది, 468 మార్కులు 132 మంది, 467 మార్కులు 487 మంది, 466 మార్కులు 866 మంది విద్యార్థులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 995 వంటి అత్యుత్తమ మార్కులను 13 మంది విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అలాగే 994 మార్కులను 30 మంది, 993 మార్కులను 73 మంది, 992 మార్కులను 106 మంది సాధించారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులను మొత్తం 13 మంది విద్యార్థులు కైవసం చేసుకోగా.. 437 మార్కులను 27 మంది, 486 మార్కులను 44 మంది, 485 మార్కులను 84 మంది నారాయణ విద్యార్థులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 995 మార్కులు ఇద్దరు సాధించగా, 994 మార్కులు నలుగురు, 993 మార్కులు ఇద్దరు, 992 మార్కులు ఐదుగురు సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ, శరణి నారాయణ, రమా నారాయణ తెలిపారు. అదే విధంగా జూనియర్ ఇంటర్ హెచ్‌పిజిలోనూ నారాయణ విజయప్రస్థానం కొనసాగిందని తెలిపారు. 475 మార్కులకు గాను 470 మార్కులు ఒకరు, 469 మార్కులు ఒకరు, 468 మార్కులు నలుగురు, 467 మార్కులు 7 మంది.. అలాగే సీనియర్ ఇంటర్ హెచ్‌పిజి విభాగంలో స్టేట్ టాప్ మార్కు 988 మార్కులు కాగా, టాప్ మార్కును నారాయణ విద్యార్థి కైవశం చేసుకున్నారు. అలాగే 985 మార్కులను ముగ్గురు, 984 మార్కులను నలుగురు సాధించారన్నారు. హెచ్‌పిజిలో టాప్ మార్కులన్నీ నారాయణ విద్యార్థులే కైవసం చేసుకోవటం గమనార్హం. ఈ స్థాయి ఫలితాలు నారాయణ తప్ప మరి ఏ ఇతర సంస్థ సాధించలేదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రమా నారాయణ మాట్లాడుతూ జూనియర్ ఇంటర్లో ఆల్‌టైమ్ హయ్యస్ట్ మార్కులు వరుసగా రెండవ సారి నారాయణ సాధించటం ఎంతో గర్వకారణం అన్నారు. ఆరంభం నుండి ఇంటిగ్రేటెడ్



ప్రోగ్రాము పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్ రూపొందించి కాన్సెప్ట్యువల్ ఓరియంటేషన్లో విద్యాబోధన చేయటం వల్లనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగారని తెలిపారు. శరణి నారాయణ మాట్లాడుతూ తెలంగాణలోని నారాయణ విద్యాసంస్థల్లో జూనియర్, సీనియర్ ఇంటర్‌లో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని చెప్పారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణిలో విద్యార్థుల మేధోసంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశాల బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకతగా చెప్పారు. డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ గత 46 సంవత్సరాల నారాయణ అప్రతిహత విజయప్రస్థానానికి కొనసాగింపుగా, నేటి ఇంటర్ ఫలితాలే నిదర్శనమన్నారు. నేటి ఈ ఫలితాలే రేపటి జేఈఈ అడాన్స్‌డ్, నీట్ ఫలితాలకు సోపానమన్నారు. ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తను విద్యార్థులే అత్యద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఆధ్యాపకబృందానికి నారాయణ విద్యాసంస్థల తరఫున అభినందనలు తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం : వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు



డుంబ్రిగుడ, రూరల్,ఏప్రిల్ 22ప్రభాతవార్త

మండలం సొవ్వ గ్రామ పంచాయితీ దే ముడువలస గ్రామం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ను వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొవ్వ పంచాయితీ సర్పంచ్ పొండోయి అశోకుమార్, వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా ప్రతినిధి పాంగి నరసింగరావు, వైఎస్ఆర్సీపీ డుంబ్రిగుడ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పొట్టాంగి రాంప్రసాద్ ముఖ్య అతిదులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన యువకులు క్రీడలో రాణించాలని అన్నారు. క్రిడా తో మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ సజావుగా నిర్వహించాలని దేముడు వలస గ్రామం యూత్ మేనేజ్మెంట్ వలకు కోరారు. ఈ కార్యక్రమంలో పేసా కమిటీ సభ్యులు పొట్టాంగి హరి, గేమ్మెలి లోకినాథ్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాంగి కామరాజు, దామో, రంజిత్, గ్రామ నాయుడు కిరణ్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ సభ్యులు అనిల్ యువకులు నాయకులు పాల్గొన్నారు.

## ఆరు పోలవరం ముంపు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన సబ్ -కలెక్టర్

### ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం చేస్తాం



చింతూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఏ పిఓ-సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ మంగళవారం చింతూరు, వి అర్.పురం మండలాల్లోని ఆరు పోలవరం ముంపు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. పోలవరం ముంపుకు గురి అవుతున్న విఆర్ పురం, చింతూరు మండలాల్లోని ఏజి కోడేరు, అడవి వెంకన్న గూడెం, ప్రతిపాక, గుండు గూడెం, రామవరం, రామవరం పాడు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించిన పిఓ ప్రజల సమస్యలు తెలుసుకొని, వారి వద్ద నుండి వినతులు స్వీకరించారు. నిర్వాసితుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. జాబితాలో అనర్హుల అయిన వారి నుండి ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ స్వయంగా అభ్యంతరాలు నిర్వాసితుల నుండి స్వీకరించి వాటిని మళ్ళీ రెండవ గ్రామసభ నాటికి అర్హులైన వారిన తుది జాబితాలో పేర్లను చేర్చటం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్రామాల్లో మొత్తం 1753 పిడిఎఫ్ లు ఉండగా 1605 మంది అర్హులుగా గుర్తించడం జరిగినదని. ఈ ఆరు గ్రామాల వారు వెంటనే తదుపరి డ్రాఫ్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనల కోసం అన్ని ఫిజికల్ డాక్యుమెంట్స్ వెంటనే సచివాలయంలో సమర్పించాలి అని ప్రాజెక్టు అధికారి నిర్వసితులకు సూచించారు. ఇప్పటికీ వరకు 24 గ్రామాలకు గ్రామ సభలు నిర్వహించడం పూర్తి అవ్వగా మిగిలిన 8 గ్రామాలకు కూడా వచ్చే వారం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహాశీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

### ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. అన్నిశాఖల మండలస్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో ఉదయం 10.30ని. ప్రారంభమయ్యే సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ తెలియజేస్తున్నారు.

## నేడు అడ్డతీగలలో దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

రాజవొమ్మంగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

బుధవారం అడ్డతీగల మండల పరిషత్ కార్యాలయం వద్ద దివ్యాంగులకు ఉపకరణాలు ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని రాజవొమ్మంగి మండల అభివృద్ధి అధికారి ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. మండలంలో గల 472 మంది దివ్యాంగులు వీలు చైర్, వినికిడి పరికరాలు, కర్రలు ఇలా ఉపకారణాలు అవసరమయిన వారు సదరన్ సర్టిఫికెట్, రేషన్ కార్డు, ఆధార్తో బాటు సహాయకులను వెంట తీసుకొని వెళ్ళాలన్నారు. భోజన సౌకర్యం కూడా ఉందన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం



అరకు రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ అంగీకారం మేరకు కళాశాలలో మూఢనమ్మకాల నిర్మూల నపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా అందరూ మొక్కలు నాటి ఆక్సిజన్ వాయువును పెంచాలని, అలాగే మూఢనమ్మ కాలపై అవగాహన కల్పించడం చాలా అవసరం అన్నారు. మూఢనమ్మకాలు ప్రజల జీవితాలను చాలా వరకు ప్రభావితం చేస్తాయని కొన్నిసార్లు చాలా నష్టం కూడా కలిగిస్తాయని చెప్పారు. ప్రజల తమ జీవితాలను భయంతో జీవించకుండా వాస్తవానికి ఆధారపడి ఉండాలని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షులు కే రాంబాబు, సింహాద్రి, వికాస్, జలంధర్,పెద్దన్న, లైకోన్, మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు తెలియజేసారు. అధ్యాపకులు కే.బాలరాజు, డా.సి హెచ్ మురళీకృష్ణ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## విద్యుత్ షాక్తో చూడిగేదె మృతి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



రాజవొమ్మంగి శాంతినగర్ సమీప వాగులో విద్యుత్ షాక్ తో చూడిగేదె మృతి చెందింది. రాజవొమ్మంగి శివాలయం వీధికి చెందిన ఏడాకుల అప్పారావు చూడిగేదె నాలుగు రోజులుగా కన్పించకపోవడంతో వెతుకుచుండగా ఈరోజు వాగులో చనిపోయి కన్పించడంతో కన్నీటి పర్యంతమైనాడు. ఈగేదె విలువ రూ. 60 వేలు ఉంటుందని అప్పారావు అన్నారు. రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్ కుమార్ పోస్ట్ మార్టమ్ అనంతరం విద్యుత్ షాక్ వల్లే గేదె చనిపోయిందని ధ్రువీకరించారు. గేదెను కోల్పోయిన రైతు పరిస్థితిని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దృష్టికి సమస్యను తీసుకొని వెళ్తానని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన రీజనల్ జాయింట్ డైరెక్టర్ కళాశాల విద్య డా.ఎస్.శోభారాణి

పాడేరు,ఏప్రిల్22,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళవారం రీజనల్ జాయింట్ డైరెక్టర్ కళాశాల విద్య డాక్టర్ ఎస్ శోభారాణి సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ఆఫీసులో పలు రికార్డులను ఆమె తనిఖీ చేశారు. ఆఫీసు సిబ్బందికి కొన్ని సూచనలు ఆమె చేశారు. ఇటీవల పాడేరు డిగ్రీ కళాశాలకు నేక్ బి ప్లస్..ప్లస్ గ్రేడ్ రావడం వలన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిత్తా అబ్బాయి కి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు కి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎన్ వసూల్కి కళాశాల సిబ్బందికి అధ్యాపకేత్ర సిబ్బందికి రీజనల్ జాయింట్ డైరెక్టర్ శోభారాణి అభినందనలు తెలియజేశారు.



## డాగ్ స్క్వాడ్తో ముమ్మరంగా వాహన తనిఖీలు



అరకులోయ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

అరకులోయలో మంగళవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి నేత్రత్వంలో డాగ్ స్క్వాడ్తో ముమ్మరంగా వాహన తనిఖీలు జరిగాయి. దీనిలో భాగంగా అరకులోయ ఆర్ఐటిఐ జంక్షన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హిమగిరి తమ సిబ్బందితో వచ్చి పోయే వాహనాలను నిలిపివేసి డాగ్ స్క్వాడ్తో తనిఖీలు నిర్వహించారు. అరకు నుండి విశాఖపట్నంకు వెళ్లే వాహనాలలో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందన్న సమాచారంతో ప్రతి ఒక్క వాహనాలను క్షుణ్ణంగా డాగ్తో తనఖీ చేసారు. అలాగే వాహనాల తనిఖీల్లో వాహనదారుల యొక్క రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని, అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు వాహనం నడిపిన లేక మైనర్లకు వాహనం ఇచ్చిన యజమానులపై చర్యలు చేపడతామన్నారు. అరకు పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ ఎస్సై, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల ధర్నా



పాడేరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో రాష్ట్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ యూనియన్ పిలుపుమేరకు తమ సమస్యలు పరిష్కారం చేయాలని ఐటిడిఏ కార్యాల యం ఎదురుగా అల్లూరి జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ యూనియన్ నాయకురాలు దుర్గ భవాని ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం మంగళవారం నిర్వ హించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ న్యాయమైన మా డిమాండ్ల కోసం గతంలో చాలాసార్లు ఉన్నత అధికారులకు వినతిపత్రలు ఇవ్వడం జరిగిం దని, కానీ నేటికీ ఆ సమస్యల పరిష్కారానికి చొరవక చూపకపోవడం వలన గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఐటీడీఏ ఎదురుగా ఒకరోజు నిరసన కార్యక్రమాన్ని తెలియజేశామన్నారు. అధికారులు నేటికైనా మా డిమాండ్లైన ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాకాలను అందించాలని, ఈపీఎఫ్ ను పునరుద్ధరించాలని, క్లినిక్ అదే బకాయిలను వెంటనే చెల్లించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. వీటి పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని అందులో భాగంగా ఈనెల 24, 25 తేదీల్లో ధర్నా చౌక్ వద్ద రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లందరూ కూడా తమ సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని, దీని మూలంగా గ్రామ స్థాయిలో ఉన్న వయసు పైబడిన వారికి, బీపీ -షుగర్ వ్యాధులతో బాధపడుతున్న వారికి, అత్యవసర సేవలు అందకుండా ఆగిపోతుందని దానికి ప్రభు త్వం ఉన్నతాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, కావున తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు పత్రికముకంగా డిమాండ్ చేసారు. యూనియన్ నాయకులు గణేష్, అల్లూరి జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అందరూ పాల్గొన్నారు.

## మెగా డీఎస్సితో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం

### జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం



పాడేరు, ఏప్రిల్ 22,ప్రభాతవార్త

మెగా డీఎస్సితో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం, సిఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, అసోసియేట్ అధ్యక్షులు ఎం.ఈశ్వరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగాడీ ఎస్ సి లో షెడ్యూల్డ్ ప్రాంత ఎస్టీ లకు 6% పోస్తులు కేటాయించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ పెద్దలకు, అధికారులకు అనేకమార్లు కలిసి షెడ్యూల్డ్ ప్రాంత ఎస్టీ అభ్యర్థులకు 100% రెసర్వేషన్ కల్పిచాలని విన్నవించిన కూడా ఫలితం లేకుండా పోయింది. సీఎం అరకు సభలో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు.కావున రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీ ఎస్ సి లో ఆదివాసీలకు జరిగిన అన్యాయం పై పునరాలోచన చేయాలి. వేలాది మంది నిరుద్యోగులు ఆవేదనతో ఆందోళనతో మరియు ఆదివాసీ ప్రజనీకంకు అన్యాయం జరిగి దిక్కుతోచని స్థితిలో ఉన్నందున తమకు రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం, 100%ఉద్యోగాలు సాధించేవరకుఅఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆదివాసీ సంఘాలతో ఆందోళనలు చేపట్టడం జరుగుతుంది. ఈ సమావేశాలో జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, అసోసియేట్ అధ్యక్షులు ఎం.ఈశ్వరావు, ఉప కోశాధికారి వలస వి.కొండలరావు పాల్గొన్నారు

## మెగా డిఎస్సీతో శూన్యం.. స్పెషల్ డిఎస్సీతోనే గిరిజనులకు న్యాయం ..!

### కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు

కొయ్యూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తో గిరిజన నిరుద్యోగయువతకు ఒరిగేదేమీ లేదని, స్పెషల్ డిఎస్సీతోనే గిరిజన నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు అన్నారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు అరుకు వేదికగా గిరిజన ప్రాంత ప్రజల ముందు బహిరంగ సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3ని పునరుద్ధరిస్తామని, లేదా ప్రత్యామ్నాయ జీవోని తీసుకువస్తామని మాటిచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం జీవో నెంబర్ 3 లేదా ప్రత్యామ్నాయజీవో ని ఏర్పాటు చేశాకే ఈ మెగా డీఎస్సీ విడుదల చేయాలని ఎంపీపీ బడుగు రమేష్ కోరారు.మొత్తం జిల్లాలో 512 పోస్టులు ఉండగా 1/70 చట్టం అమల్లో ఉన్న ఎస్టీలకు 6 శాతం పోస్టులు కేటాయించి, గిరిజననేతరులకు 94 శాతం పోస్టులు ఇవ్వడమా? ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేసి జీవో నెంబర్ 3 లేదా ప్రత్యామ్నాయం జీవో నీ అమలు చేశాకే మెగా డీఎస్సీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెగా డిఎస్సీ వల్ల గిరిజనులకు ఒరిగేది ఏమీలేదని, ఎన్నికల ప్రచారంలో సీఎం ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3కి ప్రత్యామ్నాయంగా వేరే కొత్త జీవో నీ తీసికొని వచ్చి గిరిజన నిరుద్యోగులకు స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు డిమాండ్ చేశారు.




## ఆదివాసీ స్పెషల్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### ఆదివాసీ స్పెషల్ డీఎస్సి సాధన కమిటీ

పాడేరు,ఏప్రిల్22,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ నిరుద్యోగులతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ఆర్డినెన్సు జారీచేయాలని మరియు ఆదివాసీ స్పెషల్ నోటిఫికేషన్ విడుదల చేయాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేసినట్లు ఆదివాసీ స్పెషల్ డీఎస్సి సాధన కమిటీ ప్రతి నిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 20న రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేసింది. కాని 5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వల్ల ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకు గాను. ఎస్టీలకు కేవలం 24 పోస్టులు మాత్రమే కేటాయించారు. ఆదివాసీలకు 6శాతం, నాన్ ట్రైబ్స్కు 94% పోస్టులు కేటాయించడం ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగింని దీనిపై పున:పరిశీలన చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలనీ పీఓ డీఎస్సీ సాధన కమిటీ విజ్ఞప్తి చేసామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తున్న జీఓ నెంబర్ 3ను సుప్రీంకోర్టు రద్దు చేయడంపై 2020లో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి మొత్తం 17 రివ్యూ పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలై ఉన్నది. మరోపక్క ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు ఉద్యోగ రిజర్వేషన్కు గత రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్ క్లాజ్ (2) ప్రకారం చట్టబద్ధత కన్పిస్తామని ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ (టిఏసి) లో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమశాఖ సిఫార్సు చేసింది. టి.ఏ.సి తీర్మానాన్ని కూడా గత రాష్ట్ర ప్రభుత్వం కనీసం గౌరవించలేదు. మరోపక్క జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్తో అదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అభద్రత భావం, ఆందోళన కలిగిస్తోంది.జీ.ఓ నెంబర్ 3 రద్దు చేసిన తర్వాత అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశం నిర్వహించింది. కానీ ఏనాడు ఆదివాసులకు 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్ కు చట్టబద్ధత గూర్చి ప్రస్తావన చేయలేదు. పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలకు ఉపక్రమించకపోవడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు భద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గూర్చి స్పష్టంగా పేర్కొనబడినది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్ (1)(2) ప్రకారం గవర్నర్, టి.ఏ.సి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తిని తమ ప్రభుత్వం కాపాడాలన్నారు.కావున తక్షణమే నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీచేసి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీల కోసం ప్రత్యేక డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయుటకు ఏప్రిల్ 30 నాటికి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నాం. లేని యెడల ఆదివాసీలు తీవ్ర ఆందోళనకు గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జాతీయ నాయకులు పి.అప్పల నరసయ్య, డిఇఓ కేంద్ర కమిటీ నాయకులు సమరెడ్డి మాణిక్యం, గిరిజన ఉద్యోగులు మాజీ అధ్యక్షులు కుడుముల కాంతారావు, టి డబ్ల్యూ టి ఏ జిల్లా అధ్యక్షులు నీలకంఠం, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతాల నాగేశ్వరరావు, సిఐటియు, నాయకులు సుందర్రావు, భానుచందర్, సిహెచ్ నాగేశ్వరరావు యుటిఎఫ్, సలీం బి టి ఏ జిల్లా నాయకులు, ఏపీ టీఎస్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్రావు, డిఇఓ రాజబాబు, ఆదివాసి సేన రాజ్, ఏపీటీఎఫ్ కృష్ణారావు, ధనుంజయ్ డీఈవో జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. 2025 ఏప్రిల్ 20న రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేసింది. కాని 5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వల్ల ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకు గాను. ఎస్టీలకు కేవలం 24 పోస్టులు మాత్రమే కేటాయించారు. ఆదివాసీలకు 6శాతం, నాన్ ట్రైబ్స్కు 94% పోస్టులు కేటాయించడం ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. పునర్పరిశీలన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు డీఎస్సీ సాధన కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తున్న జీఓ నెంబర్ 3 ను సుప్రీంకోర్టు రద్దు చేయడంపై 2020లో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి మొత్తం 17 రివ్యూ పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలై ఉన్నది. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలకు ఉద్యోగ రిజర్వేషన్కు గత రాష్ట్ర ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్ క్లాజ్ (2) ప్రకారం చట్టబద్ధత కన్పిస్తామని ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ (టిఏసి) లో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమశాఖ సిఫార్సు చేసింది. టి.ఏ.సి తీర్మానాన్ని కూడా గత రాష్ట్ర ప్రభుత్వం కనీసం గౌరవించలేదు. మరోపక్క జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్తో అదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అభద్రత భావం, ఆందోళన కలిగిస్తోంది. జీ.ఓ నెంబర్ 3 రద్దు చేసిన తర్వాత అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశం నిర్వహించింది. కానీ ఏనాడు ఆదివాసులకు 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్కు చట్టబద్ధత గూర్చి ప్రస్తావన చేయలేదు. పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలకు ఉపక్రమిం చకపోవడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోంది.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్ (1)(2) ప్రకారం గవర్నర్, టి.ఏ.సి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తిని తమ ప్రభుత్వం కాపాడాలి. కావున తక్షణమే నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీచేసి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీల కోసం ప్రత్యేక డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయుటకు ఏప్రిల్ 30 నాటికి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నాం. లేని యెడల ఆదివాసీలు తీవ్ర ఆందోళనకు గురవుతారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర జయప్రదానికి

# అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి

### చింతపల్లి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నవజ్యోతి మిశ్రా

చింతపల్లి, ఏప్రిల్22,ప్రభాతవార్త



గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఈనెల 24 నుండి 27 వరకు జరగనున్న నేపథ్యంలో జాతర విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని చింతపల్లి అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నవ జ్యోతి మిశ్రా కోరారు. మంగళవారం ఆయన జాతర జరిగే ప్రధాన కూడళ్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సీపట్నం, లంబసింగి వైపు నుండి వచ్చే భక్తులకు ఏపీ టీ డబ్ల్యూ ఆర్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద , అలాగే సీలేరు పెద్దవలస అంతర్ల వైపు నుండి వచ్చేభక్తులకు జడ్పీ గెస్ట్ హౌస్ గ్రౌండ్ వద్ద, పాడేరు అన్నవరం చౌడిపల్లి వైపునుండే వచ్చే భక్తులకు డిగ్రీ కాలేజీ గ్రౌండ్ వద్ద వాహనాలకు పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తప్పనిసరిగా పోలీసు వారి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు. అలాగే జాతర సందర్భంగా వాహనాలను నిర్లక్ష్యంగా నడపకూడదు అని ట్రాఫిక్కుకు ఎటువంటి అంతరాయం కలిగించిన చర్యలు తీసుకుంటామన్నారు. చింతపల్లి గ్రామంలోనికి వచ్చే వాహనాలకు సాయంత్రం మూడు గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని తర్వాత వచ్చిన వాహనాలు నిర్దేశించిన పార్కింగ్లో వాహనాలను నిలుపుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే జాతర సందర్భంగా షాపులు పెట్టుకునే వ్యాపారస్తులు మరియు భక్తులు ట్రాఫిక్కుకు భంగం కలకుండా చూడాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలిగించే విధంగా బూరలు వంటివి ఊది ధనులు చేయడం, ఈవిటేజింగ్ మరియు పిక్ పాకిటింగ్ చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జాతర సందర్భంగా 300 మంది పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని, డ్రోన్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందన్నారు. అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 112 కు ఫోన్ ఫోన్ చేయవచ్చునన్నారు. సమస్యలు ఏమైనా ఎదురైనప్పుడు ఎస్సై సెల్ నెంబర్ 9440 90 4238, సీఐ సెల్ నెంబర్ 944090 4239, అడిషనల్ ఎస్పై 9494157957 నెంబర్లకు కాల్ చేసి సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సీఐ ఎం వినోద్ బాబు, ఎస్సై, వెంకటరమణ, సిబ్బంది, ఉత్సవ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు, దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వర్తక సంగం ప్రెసిడెంట్ పెదిరెడ్ల బేతాళుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైడ్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు విజేతగా రోలుగుంట ఉపాధ్యాయురాలు పి.వి.ఎం. నాగజ్యోతి



రోలుగుంట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట ప్రభుత్వ పాఠ శాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న పి.వి.ఎం. నాగజ్యోతి, తన వైవిధ్యభరిత మైన బోధనతో ఎందరో విద్యార్థుల భవిష్యత్తు ను తీర్చిదిద్దడంలో విశిష్ట పాత్ర పోషిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగా ప్రఖ్యాత 'స్ఫూర్ మోర్ ఫౌండేషన్' వారు ఆమెకు 'ప్రైడ్ ఆఫ్ ఇండియా-2025' జాతీయ అవార్డును ప్రదానం చేశారు. ఆంగ్ల భాషా బోధనలో ఆమె అభ్యాసకులకు మౌలిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, నైపుణ్యపూరితమైన మెలకువలు- వాక్య నిర్మా ణం, ఉచిత ప్రయోగం, శబ్దోచ్చారణ, పఠన నైపుణ్యం, రచనా నైపుణ్యం, భావ ప్రకటన – వంటి అంశాలను సరళమైన, వినూత్నమైన పద్ధతుల్లో నేర్పిస్తున్నారు. విద్యార్థుల్లో స్వయంగా మాట్లాడే ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడంలో ఆమె బోధన శైలికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. అంతేకాక, ఆమె రూపొం దించిన క్రియాశీలక బోధనా పద్ధతులు, వర్క్‌షాపులు, కథనాల ద్వారా నేర్పే విధానాలు విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేయడమే కాకుండా, నిజ జీవితానికి అవసరమైన భాషా నైపుణ్యాలను అలవాటు పరుస్తు న్నాయి. వివిధ బోధనాభ్యాస పరికరాల వినియోగంతో ఆమె నిర్వహించే కృత్యాధారిత బోధన పద్ధ తులు భాషా అభ్యాసాన్ని మరింత చైతన్యవంతంగా, ఆసక్తిదాయకంగా మారుస్తున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో స్వతం త్రంగా ఆలోచించే, అన్వయించే సామర్థ్యాలు పెరిగాయి. నాగజ్యోతి నిబద్ధత, విద్య పట్ల ఉన్న నైపుణ్యం, నాణ్యమైన బోధన ఆమెను విద్యారంగంలో ప్రేరణాత్మక నాయకురాలిగా నిలిపాయి. ఈ అవార్డు రోలుగుంట ప్రాంతానికే కాకుండా, రాష్ట్రానికే గర్వకారణంగా మారింది. స్ఫూర్ మోర్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లా డుతూ 'ఆమె విద్యార్థుల్లో పై చూపిన శ్రద్ధ, భాషా నైపుణ్యాల బోధనలో వినూత్నత దేశవ్యాప్తంగా ఉపాధ్యా యులకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆమె సాధన అనేకమంది విద్యావేత్తలకు స్ఫూర్తిగా నిలుస్తోంది, అని ప్రశం సించారు. కార్యక్రమానంతరం ప్రసంగించిన నాగజ్యోతి, "ఈ అవార్డు నాకు గౌరవమే కాకుండా, మరింత బాధ్యతను కలిగించింది. భవిష్యత్తులో మరిన్ని క్రియాశీలక బోధన పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన ఆంగ్ల బోధన అందించేందుకు కృషి చేస్తాను," అని తెలిపారు. ప్రముఖ సినీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు సీనియర్ సినీ నిర్మాత తుమ్మలపల్లి సత్యనారాయణ, ప్రముఖ టీవీ ఆర్టిస్ట్ చలపతిరాజు హాజరయ్యారు.

## ఘనంగా తాళ్ల అమ్మవారి పండుగ
### దర్శించుకున్న శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్..



ఎలమంచిలి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలో పురుషోత్తపురం, కొత్తలి, పోతిరెడ్డి పాలెం, రుక్మిణీపురం గ్రామాల్లో మంగళవారం నాడు తాళ్లమ్మ అమ్మవారి పండగ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఐదు గంటల నుంచి భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమ సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ పురుషోత్తపురంలో, పోతిరెడ్డి పాలెం గ్రామంలో గల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు అన్నం బాబ్జి, టిడిపి అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, కూటమి నాయకులు శ్రీరామదాసు, కొలుకులూరి విజయ్ బాబు, రాజన వెంకు నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతం



అనకాపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యలో అనకాపల్లి ఏడీ కాలేజీలో మంగళ వారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయ వంతం అయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9గంటలకు అనకాపల్లిలోని ఏడీ స్కూల్ బిల్డింగ్, ఫూల్ బాగ్ రోడ్డు నందు దాదాపు 15 పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనడంతో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయిన నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్థతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ, ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సం.ల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారు. మొత్తం 455 మంది హాజరు కాగా 171 మంది సెలెక్ట్ అయినట్లు ఏడీ కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు.

## యువకుడు అదృశ్యంపై కేసు నమోదు.!



నక్కపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం కర్రివానిపాలెం గ్రామానికి చెందిన సిద్దిల్ల వెంకట సాయి అదృష్టం పైన ఎస్. రాయవరం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదు చేశారు. అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిల వెంకట సాయి ఎన్ ఏ ఓ బి నందు సెక్యూరిటీగా పనిచేస్తున్నాడని, ఈనెల 18వ తేదీన గ్రామంలో జరిగే పండగకు వెళ్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదని, తల్లి వెంకట్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ విభీషణరావు తెలిపారు. ఆచూకీ తెలిస్తే 94407 96107, 9440 9 042 08 నెంబర్లకు సమాచారం అందజేయగలరని తెలిపారు.

## ఊరెళితే సమాచారం ఇవ్వండి
### నర్సీపట్నం టౌన్ సిఐ గోవిందరావు

నర్సీపట్నం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త



ఊరు వెళితే తమకు సమాచారం ఇవ్వాలని నర్సీపట్నం టౌన్ సీఐ జీ. గోవిందరావు సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు నర్సీపట్నంలో ఎవరైనా సరే ఇల్లు వదిలి కొన్ని రోజులు బయటకు వెళ్లాల్సి వస్తే 112కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, లేదా నేరుగా సమాచారం ఇస్తే ఎలా హెచ్ఎంఎస్ కెమెరాలను మీ ఇంటికి అమర్చడం జరుగుతుందని, తద్వారా దొంగతనాలను నివారించవచ్చునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## అవిశ్వాస తీర్మానంపై వెనక్కి తగ్గినట్లు ప్రకటిస్తున్న మాజీ ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు



ఎలమంచిలి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మంగళవారం మున్సిపల్ చైర్పర్సన్ రామ కుమారిపై అవిశ్వాస తీర్మానం సంబంధించిన సమావేశాన్ని తాము పాల్గొనడం లేదని వైసీపీ మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు తెలిపారు. పట్టణంలోని వైసీపీ మాజీ ఎమ్మెల్యే వివి రమణమూర్తి రాజు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో యు వి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ తాము అధిష్టానం నిర్ణయం మేరకు గత నెలలో 18 మంది కౌన్సిలర్లు సంతకాలతో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమకుమారిపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చామని, కానీ కొంతమంది కౌన్సిలర్లు బెదిరించి, ప్రభావాలతో లొంగదీసుకున్నారని దీనివల్ల తమ బలం తగ్గిపోవడంతో ఈ సమావేశంలో పాల్గొనడం లేదని తెలిపారు. కానీ మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎలమంచిలి అభివృద్ధిపై తాము గట్టిగా పోరాడుతామని తెలిపారు. ఉన్న కౌన్సిలర్లతోనే మున్సిపల్ సమావేశంలోని అభివృద్ధి గురించి చర్చిస్తామని కూడా తెలియజేశారు. తాను గతంలో ఎలమంచిలి అభివృద్ధి చేశానని రైల్వే పై ఓవర్ నిర్మాణం చేశానని, స్టేషన్ రోడ్డు నిర్మాణం చేసి సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేశామని ఇప్పుడున్న ప్రభుత్వం ఏమి చేసిందని అడిగారు. తాను చేసిన అభివృద్ధి ఈ ప్రభుత్వం చెప్పుకొచ్చిందంటూ తెలిపారు. ఏదేమైనా నియోజవర్గ అభివృద్ధి చెందితే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లో బెజవాడ నాగేశ్వరరావు గుప్త, ఎంపీపీ బోదుపు గోవింద్, వైసిపి నాయకులు ఎర్రయ్య దొర, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



అనకాపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగపాకలో మంగళవారం ఒక వివాహిత ఆత్మహత్య కు పాల్పడింది. శివకోటి శరణ్య (20) కు తన మేనమామ దుర్గాశంకర్ ప్రసాద్‌తో ఈ ఏడాది ఫిబ్రవరి లో వివాహం జరిగింది. మంగళవారం ఉదయము 11 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో చీర సాయంతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఆమె భర్త డ్యూటీకి వెళ్లిన తర్వాత ఈ సంఘటన జరిగింది. ఆమె ఆత్మహత్యకు గల కారణం గురించి కుటుంబ సభ్యులను ప్రశ్నించగా, ఆమె తల్లి అప్పికొండ నాగమణి మాట్లాడుతూ తమ కుమార్తె శారణ్య తన తమ్ముడైన శివకోటిదుర్గాశంకర్ ప్రసాద్‌ను కుటుంబ పెద్దల సమక్షంలో, స్వయంగా అంగీకరించి వివాహం చేసుకున్నదని చెప్పారు. అయితే వివాహం జరిగిన తర్వాత శారణ్య అంతగా అనుసంధానంగా ఉండకుండా, కొంత ఇంట్రోవర్ట్‌గా ప్రవర్తించేదని, మరియు ఆమెకు కొన్ని గైనకాలజీ సంబంధిత ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయని చెప్పారు. ఇదే విషయాన్ని ఆమె భర్త కూడా చెప్పాడని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం కూడా తాను ఇంటికి వచ్చి ఏవైనా సమస్యలుంటే చెప్పమని కోరినప్పటికీ శారణ్య ఏమీ చెప్పలేదు. అనంతరం ఆమె భర్త హాస్పిటల్, అనకాపల్లి కి డ్యూటీకి వెళ్లిన తర్వాత శారణ్య ఈ చర్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు ఆమె మృతిపై ఎటువంటి అనుమానాలు లేదని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు.

## గంజాయితో పట్టుబడిన ఇరువురు యువకులు.!



నక్కపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

గంజాయికి అలవాటు పడి ఆ గంజాయిను తీసుకొస్తుండగా ఎస్. రాయవరం పోలీసులకు ఇరువురు యువకులు పట్టుబడిన సంఘటన సోమవారం మధ్యాహ్నం వచ్చిన సమాచారం మేరకు ఎస్సై విభీషణరావు ఆధ్వర్యంలో పెద్ద గుమ్మలూరు నర్సీపట్నం రహదారి మార్గంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కాకినాడ జిల్లా తుని ప్రాంతాలకు చెందిన కప్పరాతి శ్రీను, రామిశెట్టి సాయిబాబా అనే ఇరువురు యువకులు రెండు కేజీల గంజాయి ని తీసుకొని ద్విచక్ర వాహనం తో ప్రయాణిస్తుండగా పోలీసులకు పట్టు పడ్డారు. విచారణ చేయగా అన్నవరం ఏజెన్సీ ప్రాంతం నుంచి ఈ గంజాయిని తీసుకొస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన ఇరువురు వ్యక్తులను వీఆర్వో రాంబాబు సమక్షంలో పంచనామా నిర్వహించారు.

## కమ్యూనిటీ పోలీసింగ్‌లో విద్యార్థులకు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

గొలుగొండ ఏప్రిల్ 22, ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ ఆదేశాలతో కృష్ణాదేవిపేట పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ కు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులకు ఎస్ఐ తారకేశ్వర రావు మంగళవారం సత్కరించారు. కోచింగ్ సెంటర్ కు వాలంటీర్స్ గా వచ్చి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దారని అన్నారు. ఈ శిక్షణకు 32 మంది విద్యార్థులు పాల్గొనగా... కోచింగ్ ఇస్తున్న ఎం మణి బాబు, బి రాజేష్, సిహెచ్ రాజులు డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో ప్రిపరేషన్కు వెళ్తున్నారని అన్నారు. కోచింగ్ సెంటర్ కు సహకరించినందుకు సందర్భంగా ప్రత్యేకించి ధన్యవాదాలు తెలుపుతూ డీఎస్సీలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలుపుతూ వీరిని సన్మానించారు. అలాగే పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ కు హాజరైన 32 మంది విద్యార్థులకు 300 విలువచేసే స్టడీ మెటీరియల్ పోలీసులు అందజేశారు.

## వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి ధరించాలి
### కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు

కసింకోట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

కశింకోట జంక్షన్‌లో ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు సబ్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్ నేతృత్వంలో వాహన తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో వాహనదారులకు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవడం గురించి అవగాహన కల్పించారు. ఇటీవల పెరిగిన చలానాలపై కూడా స్థానిక ప్రజలకు వివరించారు. కొత్త చలానాల విధానం ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో భారీ జరిమానాలు విధించబడతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాణాలను రక్షించుకోవడం కోసం, చట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించాలని అన్నారు. కశింకోట పోలీసులు ఈ తనిఖీలను నిరంతరం కొనసాగించనున్నారని పేర్కొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ఉపాధ్యాయుడు, విద్యార్థుల తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్

సబ్బవరం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

సబ్బవరంలో డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం లోని 13 మంది విద్యార్థులు, ఒకఉపాధ్యాయుడు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదిం చారు. వీరు పిరియాడిక్ టేబుల్‌ని, ఫిజిక్స్ కాన్స్టెంట్ వాల్యూస్, ఫిజిక్స్ ఫార్ములాస్, కెమిస్ట్రీ ఫార్ములాస్‌నీ అతి తక్కువ టైంలో చెప్పినారు. దీనికి గాను 13మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం సబ్బవరం స్కూలుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. పాఠశాల/కళాశాలప్రిన్సిపాల్ఎన్రామకృష్ణ తెలియజేశారు. తెలుగు బుక్ ఆఫ్ ప్రతినిధి వి. వి బుచ్చిరాజు, సబ్బవరం ఎమ్మార్వో బి.చిన్ని కృష్ణ, సబ్బవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రమణ, సబ్బవరం గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ లెక్చరర్ వి.వి.జె వేణుగోపాలరావు, వెల్ఫేర్ ఇంజనీరింగ్ కాలేజీ కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా. కే.జయరావు, డాక్టర్ మూర్తి సమక్షంలో జె నిశాల్ పిరియాడిక్ టేబుల్ ను 16 సెకండ్లు లోను, డి విశ్వనాథ్ 18 సెకండ్లలోనూ, బి మనోహర్ష 19 సెకండ్‌లోను, ఎల్. తనుష్ 21 సెకండ్ లోనూ, ఎం.అశోక్ 21 సెకండ్‌లోనూ, కె.శివ హేమంత్ 21 సెకండ్ లోనూ, కె. సుధాకర్ 21.సెకండ్ లోనూ, జె. సంపత్ వినయ్ 22 సెకండ్ లోనూ, జె. సందీప్ 22 సెకండ్లను, విజయ్ కుమార్ 22 సెకండ్ లోనూ, కె. యోగేంద్ర 22 సెకండ్ లోనూ, పి.ప్రవీణ్ 22 సెకండ్ లోనూ, భరద్వాజ 23 సెకండ్లు లోను , వారిని గైడ్ చేసిన డాక్టర్ టి.రాంబాబు పిరియాడిక్ టేబుల్‌ని 37 సెకండ్‌లో పర్యటించారు. వీటితో పాటుగా ఫిజిక్స్ కాన్స్టెంట్ వాల్యూస్, ఫిజిక్స్ ఫార్ములాస్, కెమిస్ట్రీ ఫార్ములాస్ కూడా చెప్పిరు. ఈ విద్యార్థులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను సైతం అధిగమించారు. గతంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో పిరియాడిక్ టేబుల్ ని 22 సెకండ్స్‌లో చెప్పినారు, 13 మందిలోముగ్గురువిద్యార్థులు జె.నిశాల్ 16 సెకండ్ లోనూ డి. విశ్వనాథ్ 18 సెకండ్ లోనూ, బి.మనోహర్ష 19 సెకండ్ లోను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్రికార్డునుఅధికమించరు, వీటి మీద పట్టు సాధించడం ద్వారా రేపు నీట్ రాసి డాక్టర్ సీటు సాధించాలన్న, ఐఐటి జేఈఈ రాసి ఇంజనీరింగ్ సాధించా లన్న ఇవిఎంతగానో ఉపయోగపడతాయి అని డిగ్రీకాలేజీలెక్చరర్అయినటువంటి వి.వి.జే గోపాల్ రావు తెలిపారు. విద్యార్థులను ఇలాంటి పోటీల్లో రాణించడం ద్వారా వారికి టైం యొక్క విలువ తెలుస్తుందని స్థానిక సిఐ పి.రమణతెలియజేశారు, మిగిలిన విద్యార్థుల్లో పోటీ తత్వం కలిగి అందరూ కొత్త విషయాలు నేర్చు కోవడానికి అలవాటు పడతారని స్థానిక ఎమ్మార్వో తెలియజేసినారు, దీనంతటికీ ఇంకా కారణమైన గైడ్ టీచర్, సైన్స్ టీచర్ అయినటువంటి టి.రాంబాబును, ప్రిన్సిపాల్ ఎన్.రామకృష్ణను, విశాఖపట్నం అనకాపల్లి జిల్లాల సమన్వయకర్త సి.ప్రభావతమ్మ, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రమణ, ఎమ్మార్వోబి చిన్నికృష్ణ అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



### తెలుగుదేశంలో చిత్తశుద్ధితో పనిచేసే
## వారికి స్థానిక కమిటీలలో చోటు
### - టీడీపీ నియోజకవర్గ అబ్జర్వర్ వాసిరెడ్డి ఏసుదాసు



వి.మాడుగుల ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో చిత్తశుద్ధితో పనిచేసే వారికి స్థానిక కమిటీలలో చోటు ఉంటుందని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ వాసిరెడ్డి ఏసుదాసు అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాకినాడకు చెందిన వాసిరెడ్డి ఏసు దాసు రాష్ట్ర జేడీపీ అధ్యక్షుడిగా ఉన్న ఆయనను మాడుగుల నియోజకవర్గ అబ్జర్వర్ గా తెలుగుదేశం పార్టీ నియమించిన ఆయన పాల్గొని మాట్లా డారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి ముందుగా మండల స్థాయి కమిటీలు, స్థానిక కమిటీలు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి మహానాడులో రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నిర్ణయం మేరకు నెలాఖరిలోగా ఈ కమిటీలన్నీ పూర్తి చేస్తామని ఏసుదాసు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నలభై మూడు సంవత్సరాలు సుదీర్ఘ అనుభవం ఉన్న పార్టీగా నిలదొక్కుకుంటూ, స్వచ్ఛందంగా కోటి మంది సభ్యత్వాలు గల పార్టీగా కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈసారి ప్రత్యేకంగా మహానాడు కార్యక్రమం కడపలో ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మాడుగుల మండలం 29 పంచాయతీలకు గాను గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి కమిటీలో 12 మంది సభ్యులు తో కూడిన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిటీలను పూర్తిచేసుకుని కడపలో జరగబోయే మహానాడును విజయ వంతం చేయ బోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మండల క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు, కేజె పురం ఎంపీటీసీ బీశెట్టి శ్రీను, అలమండ సూర్యారావు పాల్గొన్నారు


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమాస్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమాస్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 01.02.2025 నాటికి రూ. 31,69,602/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు): శ్రీ చింతా నూకరాజు, తండ్రి: సిహెచ్. పోలయ్య, డి.నెం. 31-43-1/17, ఫ్లాట్ నెం. 503, 504, కె యస్ రాయుడు రెసిడెన్సి, గ్లోరియస్ స్కూల్ దగ్గర మాతృశ్రీ నగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046. శ్రీమతి చింతా పార్వతి, డి.నెం. 31-43-1/17, ఫ్లాట్ నెం. 503, 504, కె యస్ రాయుడు రెసిడెన్సి, గ్లోరియస్ స్కూల్ దగ్గర మాతృశ్రీ నగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 వారిని కోరుతూ తేది 01.02.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 17.04.2025 న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత, హామీదారు & యావన్మంది సాధారణ ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 01.02.2025 నాటికి రూ. 31,69,602/- (అక్షరాల ముప్పై ఒక్క లక్షల అరవై తొమ్మిది వేల ఆరు వందల రెండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమాస్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గింపబడును. చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, గాజువాక యస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, కూర్మన్నపాలెం గ్రామం, డోర్ నెం. 31-43-1/17, అసెస్‌మెంట్ నెం. 1086347434, ఎలక్ట్రికల్ మీటర్ సర్వీస్ నెం.11133000k3002823, సర్వే నెం. 35, వుడా కాలనీ ఫేజ్-II, ఆడ్ బిట్ నెం. 238, మొత్తం స్థలం 777.88 చ॥గ॥ లేదా 650.38 చ॥మీ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 58 చ॥గ॥ లేదా 48.49 చ॥మీ॥ స్థలం వాటాతో "కె యస్ రాయుడు రెసిడెన్సీ", నాల్గవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1440 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్ లో 75 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం. 503 (510 చ॥అ॥) మరియు 504 (930 చ॥అ॥) యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: మాతృశ్రీ లేఅవుట్, పడమర: మాతృశ్రీ లేఅవుట్, ఉత్తరం: MIG-41,42 మరియు ఆడ్ బిట్ నెం. 222. ఫ్లాట్: తూర్పు: ఉమ్మడి వరండా & మెట్లు, దక్షిణం: సెట్ బ్యాక్, పడమర: సెట్ బ్యాక్, ఉత్తరం: సెట్ బ్యాక్.

తేది: 17.04.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీ చెట్టి శ్రీనివాస రావు, తండ్రి : సిహెచ్ సూర్యా రావు, డి.నెం.22-12-5/1, ద్వారం వారి వీధి, పంజా జంక్షన్, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
2. శ్రీమతి చెట్టి విజయలక్ష్మీ, భర్త : సిహెచ్ శ్రీనివాస రావు, డి.నెం.22-12-5/1, ద్వారం వారి వీధి, పంజా జంక్షన్, టౌన్ కొత్త రోడ్డు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, విశాఖపట్నం పెదగంట్యాడ బ్రాంచ్ నుండి శ్రీ చెట్టి శ్రీనివాస రావు మరియు శ్రీమతి చెట్టి విజయలక్ష్మి గార్లు పొందిన లోన్స్ / ఋణ సౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | వడ్డీతో కలిపి ఈ తేది నాటికి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| Canara Home Loan Plus - OD A/c. No. 3506220000002 | రూ. 5,00,000/- తేది: 28.03.2017 | రూ. 5,02,427/- | 12.3% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది.17.03.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.5,02,427/- (అక్షరాల ఐదు లక్షల రెండు వేల నాలుగు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, మహారాణిపేట వార్డు, అఫీషియల్ కాలనీ, టి.ఎస్.నెం.1090-1091, బ్లాక్ నెం.31, ప్లాట్ నెం॥.10 & 11 వద్ద గల మొత్తం విస్తీర్ణం 239 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని 35 చ॥గ॥లు లేదా 29.264 చ॥మీ॥లు స్థలం వాటాతో సాయి కృష్ణ రెసిడెన్సీ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని విస్తీర్ణం 900 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) మరియు విస్తీర్ణం 100 చ॥గ॥లు కార్ పార్కింగ్ ఏరియా, డోర్ నెం.16-2-14, అసెస్‌మెంట్ నెం.28305, నీటి అసెస్‌మెంట్ నెం. 32093, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.1122051210272218 కలిగిన ఫ్లాట్ నెం.జి-1. మొత్తం ఆస్తికి హద్దులు : తూర్పు : ఈ ఆస్తికి మరియు డి.నెం.16-5-8 తో ఉన్న శ్రీ చాగంటి నరసింగ రావు గారి ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ, దక్షిణం : గోర్తి వీధిగా ప్రసిద్ధి చెందిన మున్సిపల్ రోడ్డు, పడమర : చిన్ని మంగాయమ్మ గారి లేన్, ఉత్తరం : ఈ ఆస్తికి మరియు కనక నర్సింగ్ హోమ్ యొక్క ప్రొప్రయిటర్ డా. సుబ్రహ్మణ్యేశ్వర రావు గారి ఆస్తికి మధ్యన ఉన్న ఉమ్మడి గోడ. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జి-1 యొక్క హద్దులు : తూర్పు : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం : పార్కింగ్ స్పేస్ మరియు కామన్ మెట్లు, పడమర : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం : ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్,
టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ చెట్టి శ్రీనివాస రావు

తేది: 21.04.2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## విడివికెలు ద్వారా జీడి పిక్కలు కొనుగోలు : ఉద్యానవనశాఖ జిల్లాఅధికారి శ్యామల



పాచిపెంట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలో వన్ దన్ వికాస కేంద్రాలు ద్వారా గిరిజన రైతులు పండిస్తున్నజీడిపిక్కలను కొనుగోలు చేస్తామని మన్యం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.శ్యామల వెల్లడించారు. మండలంలోమంగళవారం పద్మాపురం పంచాయతీలో గల పింద్రింగివలస గ్రామంలో జీడి పిక్కలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో నందేడావలస,పద్మాపురం విడివికెలు ద్వారా జీడి పిక్కలు కొనుగోలు చేస్తామన్నారు. గిరిజనరైతులు దళారులను ఆశ్రయించకుండా వీ.డి. వీ.కేలకు అమ్మాలని సూచించారు. వీ.డి .వీ.కే. కమిటీ సభ్యులు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈమె వెంట వెలుగు సీసీ లు పడాల రామకృష్ణ రావు, కె.ఆనంద రావు, కె.భాస్కరరావు, ఆర్. రాము, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## పాత పెన్షనర్ విధానంతో పెన్షనర్లకు న్యాయం

బొబ్బిలి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



పాత పెన్షన్ విధానంతో పెన్షనర్లకు న్యాయం చేకూరు తుందని ఏపీ స్టేట్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ రైతు రామమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరం హాజరు ఆర్థిక సంవత్సరంలో ఢిల్లీతోపాటు కేంద్ర సివిల్ సర్వీస్ పెన్షన్ రూల్స్ 1972లకు సవరణ చేస్తూ గెజిట్ పబ్లికేషన్ ఇచ్చారు. ఈ సవరణ ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి తన పెన్షనర్లు వర్గీకరించే అధికారం కలుగుతుంది. ఇప్పుడు పింఛను పొందుతున్న కేంద్ర ప్రభుత్వం పింఛనుదారులు ఒకటి ఒకటి 26 నుండి అమలు చేయబోతున్న ఎనిమిదో వేతన సవరణ పింఛన్ రివిజన్ అనర్హులో అవుతారు భవిష్యత్తులో వారి ప్రస్తుత పెన్షన్‌లో పెరుగుదల ఉండదు పెన్షన్లు వర్గీకరణ పనికిరాని పనికిరాదని గతంలో సుప్రీంకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వులకు ఈ కొత్త నిబంధనలు విరుద్ధంగా ఉన్నాయని ఇది చాలా అన్యాయం ప్రస్తుతం దేశంలో ఉన్న కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పింఛనుదారులంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎల్.జగన్నాథం నాయుడు ఎల్ సూర్యనారాయణ ఆర్‌కే ఎం.నాయుడు పెన్సిల్దారులంతా పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్స్ సాధించిన డీవీఎల్ స్కూల్ విద్యార్థులు..

శృంగవరపుకోట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త




ఇంటర్నేషనల్ సోషల్ ఒలింపియాడ్ పరీక్షల్లో మండలంలోని భవానీనగర్ డాక్టర్ వరలక్ష్మీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను చాటారు.గత డిసెంబర్ నెలలో నిర్వహించిన సోషల్ ఒలింపియాడ్ పరీక్షల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదివ తరగతి వరకు విద్యార్థులు పోటిస్పేట్ చేయగా ఇందులో ఆరుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు అలాగే విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు అన్ని వేళల కృషి చేస్తున్న స్కూల్ ఉపాధ్యాయులకు డీవీఎల్ స్కూల్ అధినేత డా.కొలపర్తి వరలక్ష్మీ,డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ జానకీదేవి అభినందించారు.

## అల్లువారి ఇంట్లో శ్యామలంబ అమ్మవారి ఘటాలు

సాలూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



సాలూరు ప్రజల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ వచ్చే నెల 18, 19, 20 తేదీలలో ఉత్సవాలు జరపడానికి పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు నిర్ణయంచిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. అందులో భాగంగా సోమవారం రాత్రి జన్నివీధి నుంచి అమ్మవారి ఘటాలను తమ ఆడపడుచు కనుక అల్లు వారి కుటుంబసభ్యులు తమ అల్లువీధి ఇంటి (గద్దె) దగ్గరకు సాంప్రదాయ పద్ధతిలో తీసుకువెళ్లారు. అంతేకాకుండా ఇప్పటి నుండి మూడు వారాలు ఇక్కడ నుండే అమ్మవారి ఘటాలు పట్టణ ప్రజలకు దర్శనం ఇస్తాయి. అలాగే భక్తులు అల్లు వారి ఇంటి దగ్గరకు వచ్చి ఘటాలకు పూజలు చేయవచ్చునని అల్లువారి కుటుంబ సభ్యుడు అల్లు శ్యామ్ తెలిపారు. ఉత్సవ కమిటీ అ ధ్యక్షుడు అక్కాన అప్పారావు, నిమ్మాది చిట్టి,చంద్ర శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి రామానాయుడుకు రవిశేఖర్ వినతి



నెల్లిమర్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తారక రామతీర్థ సాగర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు, నిర్వాసితులకు పిఎఎఫ్ (ప్రోజెక్టు ఎఫెక్టేడ్ ప్యామిలీస్) ప్యాకేజీని అమలుచేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని సారిపల్లి, కుదిపి, నీలంరాజుపేట గ్రామాల టిడిపి నాయకులు, బాధితులు కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా తారక రామతీర్థసాగర్ రిజర్వాయర్ నిర్మాణ పరిశీలనకు వచ్చిన మంత్రి రామానాయుడును మంగళవారం వారు నెల్లిమర్లలో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ముంపు బాధితుల సమస్యలను టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ మంత్రి రామానాయుడుకు వివరించారు. మార్కెట్ చైర్మన్ కరోతు బంగార్రాజుతో పాటు ఎం.ఎల్.ఎ లోకం నాగమాధవి, కూటమి నాయకులు సువ్వాడ రవిశేఖర్, చనుమలు వెంకటరమణ,గేదెల రాజారావు సారిపల్లి బాబూరావు, పతివాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. మంత్రి రామానాయుడుకు మాజీ మంత్రి నారాయణ స్వామి నాయుడుతో పాటు రవిశేఖర్ పార్టీ నాయకులు కంది చంద్రశేఖర రావు పతివాడ అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గరుగుబిల్లిలో పోషన్ పక్వాడా

### వెయ్యి రోజులు పోషకాహారంతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం -ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి

మెరకముడిదాం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



గర్భిణీగా నిర్ధారణ అయినప్పటినుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేంతవరకు ప్రతి గర్భిణీ గర్భవతి కాలంలో సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి అన్నారు. మంగళవారం గరుగుబిల్లిలో పోషన్ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ డెలివరీ అయిన గంట లోపు తప్పనిసరిగా ముర్రుపాలు అందించాలని, ఆరు నెలలలోపు తల్లిపాలు తప్ప మరే ఏ రకమైనటువంటి ద్రావణాలు ఇవ్వకూడదని అన్నారు. సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, ఎంపీటీసీ చిరంజీవి నాయుడు పాల్గొన్నారు.

## బలిజిపేట మండలం ఉపాధి బిల్లులు చెల్లించాలి : సిపిఎం



బలిజిపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

బలిజిపేట మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు ధర్నా సిపిఎం పార్టీ నాయకులు యమ్మలమన్మధరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిస వెంకటస్వామి మాట్లాడుతూ పెద్ద పెంకి గ్రామంలో సుసర్ల బంధలో గతవారం 8 గ్రూపులు సుమారు 300 మంది పనిచేశారు మాస్టర్ ఉపాధి కార్యాలయ మునకు ఇస్తే మాస్టర్ పేమెంట్ జనరేట్ చేయకుండా రిజెక్ట్ చేయడం మంచిది కాదని వెంటనే మాస్టర్ పేమెంట్ జనరేట్ చేయాలని అందరికీ పనులు కల్పించాలని అన్నారు. ఎండలు తీవ్రత వడదెబ్బ పిడుగులు వర్షాలు పడే ప్రమాదం గుర్తించి ఒక్క పూట ఉదయం ఏడు గంటల నుండి 11గంటల వరకు పనులు కల్పించాలని అన్నారు ధర్నా దగ్గరికి ఎంపీడీవో నగేష్, ఏపీఓ కేశ్వర రావు, వచ్చి మీ సమస్య పరిష్కారం చేస్తామని హామీ మేరకు ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు భారతి నాగ లలిత స్వప్న ప్రసాదు కృష్ణవేణి మరియమ్మ శాంతమ్మ తనియేలో రామయ్య ప్రసాదు పాల్గొన్నారు.

## తారక రామ ప్రాజెక్టు పనులకు 807 కోట్ల కేటాయింపు

### మంత్రి నిమ్మల రామానాయుడు

గుర్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



తారకరామ ప్రాజెక్ట్ అభివృద్ధి లక్ష్యంగా పనులు పూర్తి చేసేందుకు 807 కోట్లు కేటాయించి మిగిలి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం ఆయన మండలంలో ఆందపురం వద్ద చంపావతి నది పై నిర్మిచిన తారక రామా ప్రాజెక్ట్ బెరెజిని పరిసిలించారు. ముందుగా ప్రాజెక్టు వ్యూ మ్యాపును పరిశీలించి సంబంధిత ఇంజనీర్ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.బ్యారేజ్ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బెరెజి పనులు 90 శాతం పూర్తి అయ్యాయన్నారు. టెనల్ పనులు20శాతం, రిజర్వాయర్ ఎర్త్ బండింగ్ పనులు 60శాతం జరిగాయన్నారు.రిజర్వాయర్ సామర్థ్యం 2.7 టిఎంసి అన్నారు. ఎమ్మెల్యే తనయుడు రామ్ మల్లిక నాయుడు తోటపల్లి కుడి కాలువ ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే తనయుడు రామ్ మల్లిక నాయుడు తోటపల్లి కుడి కాలువ ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

## ప్రభుత్వ భూములను పరిశీలించిన తహశీల్దార్



గరివిడి ఏప్రిల్,22 ప్రభాతవార్త

మండలంలోని ఆవగూడెం గ్రామంలో మండల తహశీల్దార్ చింత బంగార్రాజు ప్రభుత్వ భూముల ను పరిశీలించారు. రీ సర్వేలో భాగంగా రెవెన్యూ సిబ్బంది తో ఆయన ఆవగూడెం గ్రామంలో భూములను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వేలో రీ సర్వే డెప్యూటీ తహశీల్దార్ దమరసింగి శివ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కంది అచ్చుతరావు, వి.ఆర్.ఓ.జి. కనకమహాలక్షి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బడా నేతల అండతో రెచ్చిపోతున్న భూకబ్జారాయలు

### జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ విసనగిరి

చీపురుపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బడా నేతల అండతో అనుచరులు కబ్జాలకు పాల్పడుతున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విష్ణగిరి శ్రీనివాసరావు ఆరోపించారు. మంగళవారం చీపురుపల్లి పట్టణ పరిధిలోని జీ అగ్రహారంలో భూ కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులను ఆయన అడ్డుకున్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలను సైతం భూకబ్జాదారులు బెదిరించడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు భూకబ్జాల పైన దృష్టి సారించి అక్రమార్కుల పైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## భూ సమస్యలను పరిష్కరించుకోండి : ఆర్డీవో సత్యవాణి



చీపురుపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రెండవ విడత సర్వేలో భాగంగా రైతులు వారి భూ సమస్యలను పరిష్కరించుకోవాలని చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిని బి.సత్యవాణి అన్నారు. చీపురుపల్లి మండలంలోని రెండవ విడత జరుగుతున్న భూ సర్వేలను సోమరాజు పురంలో ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రైతులు వారీగా తమ తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఈ సర్వే ద్వారా రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె వివరించారు. మండల తాసిల్దార్ ఎం రాజారావు సర్వే శ్రీనివాసరావు డిప్యూటీ తాసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

గజపతినగరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మండలంలోని జిన్నాం గ్రామంలో మంగళవారం సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనది. 58 మంది కంటి రోగులకు డాక్టర్ జాక్సన్ పరీక్షలు నిర్వహించగా, 22 మందిని కేటరాక్ట్ సర్జరీకి సిఫారసు చేశారు. ఈ కాటరాక్ట్ ఆపరేషన్కు ఎంపికైన రోగులను బస్సులో విశాఖపట్నం తీసుకొని వెళ్ళి ఉచితంగా సర్జరీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాయి కుమార్, రేవంత్, గడసాం పీపుల్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు చందక సూర్యారావు, క్యాంప్ జూనియర్ మేనేజర్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలోనే విద్యపై పదును పెట్టాలి



శృంగవరపుకోట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులందరూ విద్యపై పదును పెట్టాలని కౌముది స్కూల్ ప్రిన్సిపాల్ శాంతి మోహంతి తెలిపారు. మంగళవారం ఎస్.కోట కౌముది గ్లోబల్ స్కూల్లో స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శాంతి మోహంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు పిల్లలు ఆటపాటలతో పాటు ఓనామాలు దిద్దుకున్నారని ఇక కిండర్ గార్డన్ పూర్తి చేసి విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో అడుగు పెడుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గైనకాలజిస్ట్ అపర్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు మెడల్స్ ఇచ్చి అభినందించారు. స్నాతకోత్సవం సందర్భంగా పిల్లలు డాన్స్, ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవధాన్యాలపై అవగాహన

బాడింగి, ఏప్రిల్ 22,ప్రభాతవార్త



బాడంగి మండలం కోడూరు గ్రామంలో ఉపాధి హామీ పనులు వద్ద రైతులు, మహిళా రైతులు ఎస్హెచ్ జి సభ్యులు వద్ద మంగళవారం ప్రత్యేక సమావేశం పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో యూనిటీ ఇన్చార్జ్ వై సత్య నారాయణ నవధాన్యాలపై అవగాహన చేయడం జరిగింది. నవధాన్యాలు వేయడం వలన భూసారం పెరుగుతుందని కలుపు నివారణ తగ్గుతుందని భూమి వైవిధ్యము పెరిగి భూమికి పోషకాలు అందుతాయని వానపాముల అభివృద్ధి చెందుతాయని ప్రధాన పంటకు పోషకాలు అందుతాయని ఖర్చులు తగ్గుతాయని పంట దిగుబడి పెరుగుతుందని రైతులకువివరించడం జరిగింది హాజరు ఐసిఆర్పి సుభద్ర మేట్స్ రైతులు పాల్గొన్నారు

## చిలకలపల్లి గ్రామంలో విద్యుత్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోనాల



బలిజపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

చిలకలపల్లి గ్రామంలో సుమారుగా 42 లక్షల రూపాయలతో మంగళవారం విద్యుత్ సంబంధించిన పనులు మార్పిడి కొరకై నిధులు కేటాయించిన పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర గ్రామంలో బీసీ కాలనీ వద్ద రోడ్డు మార్గంలో విద్యుత్తు తీగలు ప్రమాద స్థాయిలో ఉన్నాయని మరియు మార్గాన్ని మధ్యలో స్తంభాలతో ఉండటంతో రహదారికి ఇబ్బంది ఉందని గ్రామస్తులు తెలియపరచుగా చొరవ తీసుకుని తన నిధుల నుంచి 42 లక్షలు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన నేడు చేశారు విద్యుత్ ఘాతకానికి గురైన వ్యక్తిని పర్యమర్శించి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంకి వేణు నాయుడు బూరాడ రవికుమార్ గులుపల్లి మురళి జనసేన నాయకులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాట్సాప్ సేవలను ఉపయోగించుకోవాలి



పార్వతీపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన వాట్సాప్ సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ వాట్సాప్ నంబరు 9552300009 ను మన మిత్ర పేరుతో సేవ్ చేసుకోవాలని, ఆ నంబరుకు "హాయ్" అని సందేశం పంపడం ద్వారా చాట్ చేయడం ప్రారంభించ వచ్చని అన్నారు. ఈ వివరాలను సర్వీస్ కన్ఫర్మేషన్ పొందాలని, ఇచ్చిన వివరాలను ఒకసారి తనిఖీ చేసిన తర్వాత, అందులోని సిస్టమ్ రియల్-టైమ్ అప్డేట్స్ లేదా ఒక కన్ఫర్మేషన్ సందేశాన్ని పంపుతుందని, చెల్లింపుల కొరకు, భద్రతతో కూడిన ఒక పేమెంటు లింక్ ను కూడా పంపుతుందని, జరిపిన లావాదేవీలకు సంబంధించి డిజిటల్ కాపీ లేదా రశీదును డౌన్లోడు చేసుకోవాలని ఆయన సూచించారు.

## కంపెనీలతో ఒప్పంద పత్రం తప్పనిసరి

### జిల్లా వ్యవసాయ అధికారి కే రాబర్ట్ పాల్



పాచిపెంట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఖరీఫ్‌లో కొంతవరకు రబీ సీజన్లో మొక్కజొన్న విత్తనాలను వేసేముందు విత్తన ఉత్పత్తి కంపెనీలతో సరియైన ఒప్పందం పత్రం కుదుర్చుకొని రైతులు సాగు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ ఫాల్ రైతులకు సూచించారు. రైతులు ఒప్పందం కుదుర్చుకోకుండా విత్తనాలు వెయ్యడం వలన దిగుబడి తగ్గిన తర్వాత వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేస్తున్నారని ఆయన అన్నారు. కాబట్టి రైతులందరూ తప్పనిసరిగా విత్తనోత్పత్తి కోసం విత్తనాలు వేసినప్పుడు ఒప్పంద పత్రాన్ని రాతపూర్వకంగా తీసుకోవాలని కోరారు. మండలంలో పాంచాలి గురువు నాయుడుపేట గ్రామాలలో వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ ఒప్పంద పత్రంలో ఉండాల్సిన నియమ నిబంధనలు తెలుపుతూ తయారుచేసిన ఒప్పంద పత్రాన్ని రైతులకు అందజేశారు. వ్యవసాయ శాఖ ఏడి మధుసూదన్ రావు మండల వ్యవసాయ అ ధ్ధికారి తిరుపతిరావు, వైస్ ఎంపీపీ ధనుంజయ్ రావు సహాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## గోదావరి జలాలతో ఉత్తరాంధ్రాని సస్యశ్యామలం చేస్తాం :మంత్రి నిమ్మల రామానాయుడు

విజయనగరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ప్రతినిధి



పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి గోదావరి నదీ జలాలతో ఉత్తరాంధ్రా ను సస్యశ్యామలం చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ జూన్ నాటికి పూర్తి చేసి గోదావరి నుండి వంశధార వరకు అనుసంధానం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర కు సాగు నీరందిస్తామన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.6500 కోట్లను కేటా యించినట్లు తెలిపారు. మంత్రి తారకరామా తీర్థసాగర్ బేరేజ్ ను సందర్శించిన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జలవనరుల శాఖ అధికారులతో జిల్లాలోని సూక్ష్మ, మధ్య తరహ, భారీ ప్రాజెక్టులపై సమీక్షించారు. ఇకపై నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని అధికారులనుహెచ్చరించారు. ఎమ్మెల్యేలు అదితి గజపతి రాజు, లోకం మాధవి, జిల్లా కలెక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కూడా పాల్గొన్నారు.

## 147 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ కోర్టుకు తరలింపు



రామభద్రపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మంగళవారం మండలంలో రామభద్రపురం బైపాస్ వద్ద 12 గంటలకు వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు సిఐ నారాయణ రావు తెలిపారు రామభద్రపురం పోలీస్ వారి కాదనం ప్రకారం 10-2-2025 నా కొట్టక్కి చెకపోస్ట్ వద్ద కారుపై గంజాయి తరలిస్తు చెకపోస్ట్ వద్ద కారు విడిచిపెట్టి ముద్దాయి పరారు అయ్యినట్టు చెప్పిరి కారును గంజాయిని స్వాధీనం చేసుకొని ఆడినము నుండి వీరికోసం గాలించిరి ఈ దినము 12 గంటలకు కొర్ర భోగేశ్వర్ రావు తురాయి గూడా గ్రామం అరకు మండలం అల్లూరి సీతారామ రాజు జిల్లా సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు కు తరలించి నట్టు సి ఐ నారాయణ రావు తెలియపరచిరి సదరు వ్యక్తిని ఆరవ ముద్దాయిగా గుర్తించిరి సి ఐ నారాయణ రావు ఎస్ ఐ వెలమల ప్రసాద్ రావు కేసు ధర్యాప్తు చేస్తున్నట్టు చెప్పిరి.

## రామభద్రపురం మండలంలో పలువురు టీడీపీలో చేరిక

బొబ్బిలి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మండలంలో గొల్లలపేట గ్రామంలో పలువురు వైసీపీని వీడి టిడిపి పార్టీలో ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే కే రంగారావు ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అప్పలరాజుపేట గొల్లలపేట గ్రామాలకు చెందిన మీసాల తిరుపతమ్మ పెనుమజ్జి కొండపల్లి శారద అల్లా ఆదినారాయణ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతి రావు సమక్షంలో మీరంతా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా బేబీ నాయన మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనులతో వారు ఆకర్షితులై మరిన్ని పనులు చేయించడానికి పార్టీ లోకి వచ్చారని మీరందరికి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలి : కమీషనర్

సాలూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం కమీషనర్ డీటివి కృష్ణారావు ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ ఇస్తున్న పథకాలు అలాగే సర్వేలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులు అందరికీ అందే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సర్వేలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు. మేనేజర్ బి.వి ప్రసాద్, దేవీప్రసాద్, మెప్మా సీసీఎం పుష్ప ఇంకా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సెలవులలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కురుపాం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పాఠశాల సెలవులలో పిల్లలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించా లని విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశంలో ప్రధానోపాధ్యా యులు శంకరరావు అన్నారు. మంగళ వారం మండలంలో కాగుమాను గూడ గ్రామ పాఠశాల తల్లిదండ్రుల సమావేశం జరిగింది 2024-25 విద్యా సంవత్సరం చివరి పని దినానికి ముందు రోజు పాఠశాలలో ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, తోట శంకర రావు ఆధ్వర్యంలో తల్లి,దండ్రుల సమావేశం జరిగింది. ఎస్ఎంసి కమిటీ చైర్మన్, మెంబర్స్ గామ పెద్దలు హాజరైరు.

## రేపు స్వర్ణాంధ్ర -2047పై నియోజకవర్గ స్థాయి శిక్షణ

గజపతినగరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఈనెల 24వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక శ్రీ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి రెవెన్యూ సిబ్బందికి స్వర్ణాంధ్ర విజన్-2047పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించను న్నట్లు తహశీల్దార్ బి.రత్నకుమార్ మంగళవారం తెలిపారు. కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పాల్గొంటారని తెలిపారు.

## గర్భిణీలు, బాలింతల పోషకాహారం తీసుకోవాలి



గరుగుబిల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు, పోషక పదార్థాలు ఉండే ఆహారము ను తీసుకోవాలని మండల పరిషత్తు అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు. పౌష్టికాహార పక్షోత్సవాలు కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు, అంగన్వాడీ వర్కర్లు, మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్లు ఎం సావిత్రి, పల్ల కృష్ణవేణి ,మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, తది తరులు పాల్గొన్నారు.

## వంతెన వద్ద అక్రమ ఇసుక తవ్వకాలు

మక్కువ ఏప్రిల్ 22 ప్రభాతవార్త



మండలంలోని సరాయి వలస దగ్గర ఉన్న సువర్ణముఖి నది వంతెన కు దగ్గరలోనే నదిలోని జెసిబి లతో ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. ఇసుక రవాణాకు ఏ విధమైన అను మతులు లేకపోయినా వంతెన సమీపంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న విషయం తెలిసి మీడియా సిబ్బంది అక్కడికి వెళ్లడంతో నదిలో జెసిబి తో తవ్వకాలు చేపట్టి ట్రాక్టర్ల తో తరలిస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ షేక్ ఇబ్రహీం ను వివరణ కోరగా ఎవరికి అనుమతులు ఇవ్వలేదని తవ్వకాలు జరుపుతున్న వాటిని ఆ ప్రాంతం నుంచి పంపించేయడం జరిగిందని అన్నారు. ఇప్పుడే వచ్చామని వారు తెలిపారని వెంటనే అక్కడ ఉన్న ఖాళీ ట్రాక్టర్లను బయటకు పంపించామని ఆయన తెలిపారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమసంస్థ యొక్క అనుబంధ సంస్థ)

రి. నెం ABC - CS/006/2015

HO : ABCCS, Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225, Phone: 0866-6650307.
BO: ABCCS: # 8-25-9, Sainagar, Thotapalem, Vizianagaram-535002, Ph: 08922-228822.

ఈ ప్రకటనలోని వారి తాలుకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 7 రోజులలోపుగా లిఖిత పూర్వకముగా అభ్యంతరములను రిజిష్టర్ పోస్ట్ విత్ ఏక్ నాలెడ్ మెంట్ ద్వారా మా బ్యాంకు కు తెలియ పరచవలసినదిగా కోరుతున్నాము.

| Sl.No | Applicant Name & Present Address | Description of the Mortgaged Property |
| --- | --- | --- |
| 1 | Sri Dhulipala Venkata Krishna Rao, G.L.No: 90518 S/o. (late) Sri D V Joga RAo Cell:9866621706/6302343465/9347531138 | The property which is an extent of undivided and unspecified site of 33.33 Sq.yards out of 400 Sq.Yards of RCC Roofed residential building under the name and style of "VENKATADRI NILAYAM", Second Floor, Flat No:SF-2 (With plinth area of 1050 sft including common area), in R.S NO:133/10 & 12,Plot No :14 Asst No: 2448, Situated at Pedathadivada (V&GP), Denkada Mandal, Vizianagaram District-535006. Value: Rs. 29.90 Lakhs. |
| 2 | Sri SANGEESAPU APPALA NARSIMHAM,G.L.No: 93832(A) S/o. (late) Sri S Nageswara rao Cell:9502187122/7386555610/7989123345 | The property which is an extent of Eastren side 52.5 Sq.yards of site along with RCC roofed residential building therein, in Town Survey No:29, ward no:4, Block No:3, Door No:4-3-18 , Asst No :1093006214, Situated at Santhapet South ward, 2nd Street , Kotha Agraharam, Vizianagaram-535002. Value: Rs.34.65 Lakhs. |

VIZIANAGARAM
Date: 21.04.2025

Branch Manager
M V N MURTY
Cell: 9281029462/8555833588

# విశాఖపట్నం విమానాశ్రయ సలహా కమిటీకి కొత్త సభ్యుడిగా దుంపల శివప్రసాద్ నియామకం



శ్రీకాకుళం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

విమానాశ్రయాల కార్యనిర్వాహక సామర్థ్యాన్ని, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు జనవరి 6న విశాఖపట్నం విమానాశ్రయ సలహా కమిటీను పునః ఆవిష్కరించారు. ఈ కమిటీకి పార్లమెంట్ సభ్యుడు భరత్ అధ్యక్షత వహిస్తున్నారు. ఓ.నరేష్ కుమార్, సీఈఓ, సింబయోసిస్ టెక్నాలజీస్, మురళీకృష్ణ-ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఫ్లూయెంట్‌గ్రిడ్, సి.వి.ప్రత్యూమ్న-డైరెక్టర్, సి.వి.ఇన్‌ఫ్రా, కంచర్ల రామ్‌ప్రసాద్-డైరెక్టర్, రామబ్రహ్మం అండ్ సన్స్ లిమిటెడ్, వెంకటకృష్ణ-సీఈఓ, దాస్‌పల్లా, మన్వేందర్ మోర్-రాధిక గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, దుంపల శివప్రసాద్-మేనేజింగ్ డైరెక్టర్, సీబ్రీజ్ రిసార్ట్స్ అండ్ ఎపెక్స్ ఇన్‌ఫ్రా. ఈ జాబితాలో తాజాగా దుంపల శివప్రసాద్‌ను కూడా కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సిఫార్సుతో కమిటీ సభ్యునిగా నియమించారు. దుంపల శివప్రసాద్ స్పందిస్తూ నన్ను ఈ గౌరవ స్థాయికి చేర్చిన నాప్రేరణ, మార్గదర్శకుడు ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ళినాకు ఈ అవకాశం కల్పించిన కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విశాఖ విమానాశ్రయం అభివృద్ధిలో ఇది కీలకదశగా భావించబడుతోంది. కొత్త కమిటీ పరిశీలనలు, సిఫార్సుల ఆధారంగా మరింత అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనున్నాయి.

# సిరీస్ లాంచ్ చేసిన ఇండియా

ఎచ్చెర్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

వరుసగా 16 ఏళ్ల నుంచి నెంబర్ వన్ ప్రధాన గృహోపకరణాల అంతర్జాతీయ బ్రాండ్‌గా నిలుస్తున్న హైయర్ అప్లయన్సెస్ ఇండియా ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న గ్రావిటి సిరీస్ ఎయిర్ కండిషనర్లను ఆవిష్కరించింది. ఫ్యాబ్రిక్ ఫినిష్‌తో భారతదేశపు ఏకైక ఏఐ క్లైమెట్ కంట్రోల్ ఎయిర్ కండిషనర్లుగా ఈ సృజనాత్మక ఏసీలు ఇంటెలిజెంట్ కూలింగ్ టెక్నాలజీతో ఫ్యాబ్రిక్ ఫినిష్‌లో చక్కగా ఒదిగిపోయి ఆధునిక గృహ వాతావరణ పరిష్కారాల్లో కొత్త ప్రమాణాలు నిర్దేశిస్తాయి. ఈ గ్రావిటీ సిరీస్ ఏడు అద్భుతమైన రంగులు మార్నింగ్ మిస్ట్, మూన్‌స్టోన్ గ్రే, మిడ్‌నైట్ డ్రీమ్, గెలాక్సీ స్లేట్, ఆక్వా బ్లూ, కాటన్ క్యాండీ, వైట్‌లో అందుబాటులో ఉంది.

# సోపేరు నూతన గ్రామసచివాలయం ప్రారంభోత్సవం ఎప్పుడు?

## అయోమయంలో గ్రామప్రజలు



రాజాం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రాజాం మండలం సోపేరు గ్రామంలో అన్ని హంగులతో సిద్ధంగా ఉన్న నూతన గ్రామ సచివాలయాన్ని వెంటనే ప్రారంభోత్సవం చేసి ప్రజలకు అంకితం చేయాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. ఈ గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 3వేల జనాభా కలిగి ఉండడంతో పాటు కొఠారిపురం, నందబలగ పంచాయతీ ప్రజలు కూడా ఈ సచివాలయాల పరిధిలోకి రావడంతో చాలా ఇబ్బంది ఎదుర్కోవల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయంపై స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావును వివరణ కోరగా సోపేరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన సచివాలయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నది వాస్తవమేనని, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌కు చెప్పడం జరిగిందని తెలిపారు. అదే విధంగా వెంటనే ఆ గ్రామ సచివాలయాన్ని ప్రారంభోత్సవం చేయడానికి ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# సింగులు వీధిలో నెరవేరిన మురుగు కాలువ సమస్య



సంతబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మురుగు నీరు వెళ్లేందుకు దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తంగి సింగులువీధిలో ఎట్టకేలకు మురుగు కాలువ సమస్య నెరవేరింది. మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీలో సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు చొరవ చూపి మురుగు కాలువను దారి మళ్లించి సమస్య పరిష్కారం చూపారు. గతంలో ఈ వీధిలో మురుగు కాలువ ఉన్నప్పటికీ దిగువకు నీరు వెళ్లేందుకు అడ్డుకట్ట వేశారు. దీంతో మురుగు పేరుకుపోయి దుర్గంధంగా మారింది. ఈ విషయం పలుమార్లు తంగి సింగులు, మరి కొంతమంది గ్రామ పంచాయతీ సర్పంచ్ లక్ష్మి దృష్టికి తీసుకు రాగా సర్పంచ్, పంచాయతీ అధికారులు దుంప శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ మహేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఝాన్సీలు ఆ వీధి సమస్యను ముందుగా పరిశీలించారు. అనంతరం సర్పంచ్, అధికారులు పర్యవేక్షణలో నూతనంగా కాలువ నిర్మాణం చేపట్టి మురుగు నీటిని దారి మళ్లించారు. దీంతో ఆ వీధిలో మురుగు ప్రవాహానికి అడ్డుకట్ట తొలగిపోయింది.

# జవహర్ విద్యాలయంలో సీటు సంపాదించినందుకు అభినందన



కంచిలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కంచిలి మండల ప్రాథమిక పాఠశాలలో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న బంగారు కోటేశ్వరరావు జవహర్ నవోదయ విద్యాలయం-2025 ఫలితాల్లో విజయం సాధించినందుకు అభినందన సభ హెచ్‌ఎం రెల్ల కామరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారు కోటేశ్వరరావుకు పాఠశాల రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు షావుకారి సోమేశ్వరరావు 5000 రూపాయలు నగదు బహుమతి, మెమెంటోతో సత్క రించారు. మండల విద్యాశాఖాధికారి శివరాంప్రసాద్ మాట్లాడుతూ నవోదయలో సీటు సాధించిన కోటేశ్వరరావుకు అభినందనలు తెలుపుతూ ఉపాధ్యాయులు కృషిని ప్రశంసించారు. అనంతరం విజయం సాధించిన కోటేశ్వరరావు, నోవదయ పరీక్షకు శిక్షణ ఇచ్చిన నల్లాన రవిలను గ్రామపెద్దలు, మండల విద్యాశాఖాధికారులు ఆధ్వర్యంలో, పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. మండల విద్యాశాఖ అధికారులు శివరాంప్రసాద్, చిట్టిబాబు, పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ సీతారామ నాయుడు, జగదీష్ పట్నాయక్, బంగారు కురయ్య, మురళిమోహన్ పట్నాయక్, మద్దిల కేశవయ్య, ఎంపీటీసీ సాహుకారి చిరంజీవి, కుర్రయ్య, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ కొల్లి జగన్నాథరావు, కంచిలి పాఠశాలలో ఇంతకు ముందు పని చేసిన సోంపేట సిబిఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురింద్ర బిసాయి, పురుషోత్తపురం పాఠశాల హెచ్‌ఎం శారద తదితరులు పాల్గొన్నారు.

# రైతు గుర్తింపు కార్డులపై అవగాహన

కంచిలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



కంచిలి మండలంలో బెల్లుపడ, కొల్లూరు, కుమ్మరినౌ గాం పంచాయతీల్లో స్వదేశ్ ఆర్గనైజేషన్ జిల్లా వ్యవసాయ కోఆర్డినేటర్ డి.రాజేష్ రైతు గుర్తింపు కార్డుల వలన లాభాల కోసం రైతులకు వివరించారు. కుమ్మరి నౌగాం మాజీ సర్పంచ్ దుర్గాప్రసాద్ పండ మాట్లాడుతూ రైతులందరూ రైతు గుర్తింపు కార్డులు చేయించుకోవాలని చెప్పారు. దీని వల్ల రైతులకు ప్రభుత్వం నుంచే వచ్చే అనేక లాభాలను పొందవచ్చని తెలిపారు. కంచిలి మండల వ్యవసాయ సహాయ అధికారి చంద్రకళ పాల్గొన్నారు.




కంచిలి మండలం కొండపోలేరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌బాబు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

# బదిలీ టీచర్‌కు వీడ్కోలు పలుకుతూ... ఘన సన్మానం



కొత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కొత్తూరు మండలం పాతపొన్నుటూరు ఎంపీయుపీ పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పని చేస్తోన్న కుదుమ తిరుమలరావు, ఆ పాఠశాలనుంచి బదిలీ అయిన సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ మంగళవారం ఘనంగా సన్మానిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమలరావు సేవలను కొనియాడారు. గతేడాది సెప్టెంబర్ 4న పని సర్దుబాటు, డెప్యుటేషన్ బదిలీల్లో భాగంగా కదుము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఈ పాఠశాలకు నియామకం పొందిన తిరుమలరావు తిరిగి నేడు కదుము పాఠశాలలో చేరే క్రమంలో ఈ బదిలీ సన్మానం జరిగింది. హెచ్‌ఎం గుర్రాల కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వ్యవస్థకు తిరుమలరావు గర్వకారణంగా నిలిచారని, తోటి ఉపాధ్యాయులకు ఆయన అనేక అభ్యుదయ అంశాలందు గొప్ప మార్గదర్శకులని అన్నారు. విద్యార్థుల లో చదువుల స్థాయిని పెంచేందుకు నిరంతరం కృషి చేయుటతో పాటు వారిలో అంతర్గతంగా దాగియున్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించుటతో పాటు పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి తిరుమలరావు ఎంతగానో శ్రమించారని ఉపాధ్యాయులంతా ప్రసంగించారు. విద్యార్థులు పతివాడ హరిణి, గంగు మణి, గేదెల బాలకృష్ణలు ప్రసంగాలలో తిరుమలరావు అందించిన స్ఫూర్తిని వివరించారు. అనంతరం హెచ్‌ఎం గుర్రాల కృష్ణారావు, ఉపాధ్యాయులు అందవరపు రాజేష్, పైసక్కి చంద్రశేఖరం, బూడిద సంతోష్‌కుమార్, ఇసై సౌజన్యవతి, బొమ్మాళి నాగేశ్వరరావులు శాలువా, జ్ఞాపికలతో తిరుమలరావును ఘనంగా సన్మానించారు.

# దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు పంపిణీ



సంతబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మంగళవారం ఉపకరణాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందించే ఈ ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగించుకోవాలని టెక్కలి ఉపవిద్యా శాఖాధికారి జె.విలియమ్స్ కోరారు. టెక్కలి ఉపవిద్యాశాఖాధికారి జె.విలియమ్స్, మాజీ సర్పంచ్‌లు మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, అలాగే పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఎ.భాస్కర రావు, మండల విద్యాశాఖ అధికారులు జె.చిన్నవాడు, డి.అర్జునుడు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.కామరాజు, సహిత విద్య ఉపాధ్యాయులు భాస్కరరావు, అచ్యుతరావు, రాంబాబు, ఫిజియోథెరపీ డాక్టర్ జి.కిరణ్‌కుమార్, ప్రత్యేకఅవసరాలు గల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డీజీపురంలో ధరిత్రి దినోత్సవం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో ధరిత్రి దినోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి పాఠశాల హెచ్‌ఎం కోత చైతన్య మాట్లాడుతూ మనకు ఉన్నది ఒకే ఒక్క భూమి. దానిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అందుచేత ఈ ధరిత్రి దినోత్సవం సాక్షిగా మనందరం జరుగుతున్న పరిణామాలు, ప్రమాద కారకాలను ప్రచారం చేస్తూనే, భూతాపం తగ్గించే రక్షణ చర్యలను కూడా నిర్వర్తించాలన్నారు. మన బాధ్యత మరింత పెరిగిందని పర్యావరణ పరిరక్షణకు పాటు పడదామని తెలియజేప్పే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ ఉపాధ్యాయులు, విద్యార్థులు చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంత అవసరమో తెలియజేస్తూ 8వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన రూపకం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, శ్రీనివాసరావు, దయాసాగర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీచింతామణి అమ్మవారి ఉత్సవం

కవిటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

కవిటి మండల కేంద్రంలో కొలువై ఉన్న చింతామణి అమ్మవారి ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలం జగతి గ్రామానికి చెందిన పిరియా వెంకటరావు దంపతులు శ్రీచింతామణి అమ్మవారి ప్రతిరూపాన్ని కవిటి పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు శ్రీచింతామణి అమ్మవారి ప్రతిరూపాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గంట దేవరాజు సేవలు మరువలేనివి

కవిటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో గణిత ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన గంట దేవరాజు సేవలు మరువలేనివి అంటూ హెచ్‌ఎం రామకృష్ణ అన్నారు. బొరివంక పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పని చేస్తూ ఎందరో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. బదిలీపై వెళ్తున్న దేవరాజుకు బొరివంక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి ఛైర్మన్ బి.శ్రీపతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి

## ఉప విద్యాశాఖాధికారి జె.విలియమ్స్




కోటబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

విద్యతో పాటు క్రీడలు, సహపాఠ్యాంశాలలోనూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి, పాఠశాలలను బలోపేతం చేయా లని ప్రజలను టెక్కలి ఉప విద్యాశాఖాధికారి జె.విలి యమ్స్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.గోవిందరావు ఆధ్వర్యంలో ఎంఈఓ సీహెచ్.గోవింద్, ఉపాధ్యాయ బృందం, ఎస్‌ఎంసి ఛైర్మన్ బి.వెంకటరమణ, విద్యార్థులు మంగళవారం వినూత్నంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆటపాటలతో తమ పాఠశాల ప్రత్యేకతలు, విద్యార్థులు సాధించిన ప్రగతి, పాఠశాలలోని సౌకర్యాలు వివరిస్తూ భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విలియమ్స్ స్థానిక మెయిన్‌రోడ్డులో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, తగినన్ని తరగతి గదులు, క్రీడల మైదానం సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తు న్నారని అన్నారు. ప్రభుత్వం సైతం పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, విద్యార్థు లకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, మధ్యాహ్న భోజనంతో పాటు తల్లికి వందనం పేరుతో ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గడచిన ఏడాది శతశాతం ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయిలో నాల్గవ స్థానం, అలాగే క్రీడల్లో జాతీయస్థాయిలో విద్యార్థులు గుర్తింపు పొందారని హెచ్‌ఎం గోవిందరావు తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా తీవ్ర ఎండను కూడా లెక్క చేయక పాఠశాల విద్యార్థినిలు చేసిన కోలాటాలు అందరినీ అలరించాయి. తమ పాఠశాలలోనే పిల్లలు ఎందుకు ప్రవేశించి చదవాలనే విషయమై విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడిన తీరు అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి వైశ్యుల వీధి, 1, 2, 3 వార్డులు, రెడ్డిక వీధి, కరణాలవీధి, నాయిబ్రాహ్మణవీధి, మెయిన్‌రోడ్డు మీదుగా మండల విద్యాశాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

# సివిల్ సర్వీస్‌లో లింగూడు జోషిబాబుకు 790వ ర్యాంకు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండలం తర్లిపేట పంచాయతీ, చలమయ్యపేట గ్రామానికి చెందిన లింగూడు జోషిబాబు మంగళవారం విడుదలైన సివిల్ సర్వీస్ ఫలితాల్లో 790 ర్యాంకు సాధించి ఎంపికయ్యాడు. జోష్‌బాబు తండ్రి లింగుడు బాలయ్య మాజీ బీఎస్‌ఎఫ్ సైనిక ఉద్యోగి, తల్లి లింగుడు రాజ్యలక్ష్మి గృహిణి. అలాగే జోషిబాబు చిన్నాన్న, అత్తయ్య పోలీస్ శాఖలో వివిధ హోదాలో పని చేస్తున్నారు. జోషిబాబు అగ్నికుల సామాజికవర్గం నుంచి సివిల్ సర్వీస్‌లో మొదటి వ్యక్తి కావడం విశేషం. ఆయన ఎంపిక పట్ల అస్సాం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డాక్టర్ కోత రవి, అభ్యుదయ రైతు కోత మధుసూదనరావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అలాగే గ్రామపెద్దలు అంగ గున్నయ్య, గేదెల వీరన్నస్వామి, గ్రామ యూత్ సభ్యులు లింగూడు జోషిబాబుకు అభినందనలు తెలిపారు.

# పాఠశాలల్లో ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్



నందిగాం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

నందిగాం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. 2025-26 విద్యాసంవత్సరంలో ఒకటో తరగతి నుంచి అన్ని తరగతుల్లో ప్రవేశాల నిమిత్తం ఉపాధ్యాయులు గ్రామాల్లో పర్యటించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. నందిగాం, పెద్దతామరాపల్లి, పాలవలస, లఖిదాసుపురం, దేవళభద్ర తదితర పాఠశాలల ఉపాధ్యాయులు, బడిఈడు పిల్లల ఇళ్లకు వెళ్లి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు వారి తల్లిదండ్రుల నుంచి అనుమతి పొందారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ

వీరఘట్టం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

వీరఘట్టం మండల పరిధిలో గల కత్తుల కవిటి గ్రామంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళ వారం స్థానిక ఎంపీడీఓ బి.వెంకటరమణ పరిశీలిం చారు. కొలతల ప్రకారం పని చేయించడం ద్వారా గరిష్టంగా 309 రూపాయలు వేతనం పొందేందుకు అవకాశం ఉన్నందున ఆ విధంగా పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకుల్ని ఆదేశించారు. వేసవి ఎండ కారణంగా వేతనదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్క వేతనదారులు ఎక్కువగా నీరు తాగాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టి.ఏ.రమేష్, తదితరులు పాల్గొన్నారు.



23 -4pg9Cheli.qxd:23 -4pg9Cheli.qxd 1/1/02 6:37 AM Page 1



# వేసవిలో చెమటబారిన పడకుండా..

ఎండాకాలంలో బయట ఎండ, ఇంటిలోపల ఉక్కపోత సర్వసాధారణం. వేడికి ఇళ్లల్లో ఒకప్పుడు విసనకర్రలు, ఫ్యాన్లు వాడేవారు. పెంకుటిల్లు చుట్టూ చెట్లు, ఇంటికి పెరడు, వసారాలు, వాటిల్లో చెట్టు, ఇంటి ముందర వేపచెట్టు వంటివి ఉండేవి కాబట్టి అంతగా ఇబ్బందులు ఉండేవి కావు. కాని నేడు ప్రతిచోట అద్దె ఇళ్లు. అవి కూడా ఇరుకు గదులు. ఇక ఫ్యాన్లు సరిపోక కూలర్లు, ఎసిలు వాడకం ఎక్కువయింది. ఇంట్లో ఫ్యాన్లు, కూలర్లు ఉన్నప్పటికీ ఎండాకాలం చెమట సమస్య ఉండనే ఉంటుంది. దీన్ని పెద్దగా పట్టించుకోకపోతే డీహైడ్రేహషన్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, అధిక బరువు, ఆందోళన, శ్వాసకోశ, గుండె సంబంధిత సమసనయలు ఉన్నవారికి చెమట ఎక్కువగా ఉంటుంది. చెమట వల్ల శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలు బయటికి పోయినప్పటికీ ఎక్కువయితే మాత్రం జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. కొంతమందికి చంకల్లో ఎక్కువ చెమట పడుతుంది. అలాంటి వారు కొద్దిగా కార్న్‌స్టార్చ్‌లో కాస్త బేకింగ్ సోడా, సరిపడినంత ఎసెన్షియల్ ఆయల్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని చంకల్లో అప్లై చేసి అరగంట తర్వాత శుభ్రం చేసుకుంటే మంచిది. తరచూ ఇలా చేస్తుంటే మంచి ఫలితం ఉంటుంది. ఎండాకాలంఓ పండ్ల రసాలు తాగుతాం. కానీ ఔషధ గుణాలు పానీయాలు తాగాలంటే కొంచెం అయిష్టంగానే ఉంటుంది. అయితే చెమట సమస్య ఉన్నవారికి ఔషధాలు ఉన్న పానీయాలు బాగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా గోధుమగడ్డి, టొమాటో రసం వంటి వాటిలో సి, బి6, బి12 విటమిన్లు, ఫోలికామ్లం, ఇతర ఖనిజాలు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి. ఇవన్నీ శరీరం నుంచి ఎక్కువ మొత్తంలో విడుదలయ్యే చెమటను తగ్గిస్తాయి. తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా



జాగ్రత్తపడవచ్చు. వేసవిలో నీళ్లు ఎక్కువ తాగాలి. పాలకూర, కాలిఫ్లవర్ కూరగాయాలు తీసుకోవాలి. పుచ్చకాయ, ద్రాక్ష, తర్బూజా వంటి పండ్లు తీసుకోవడం తప్పనిసరి. ఇవన్నీ శరీరం నుంచి విడుదలయ్యే చెమటను తగ్గించడంతో పాటు జీవక్రియల్ని వేగవంతం చేస్తాయి. పచ్చిమిర్చి, మసాలాలు వంటి ఘాటైన పదార్థాలు శరీరంలో అధిక వేడిని పుట్టించి ఎక్కువ చెమట విడుదలయ్యేలా చేస్తాయి. కాబట్టి ఈ కాలంలో వీటిని తీసుకోవడం తగ్గించాలి. కెఫిన్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరంలో అడ్రినలిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాబట్టి కాఫీని సాధ్యమైనంత తక్కువగా తీసుకోవడం ఉత్తమం. ఒత్తిడి, ఆందోళనలు వంటివి తగ్గించుకోవడం కూడా ముఖ్యమే. అలాగే ఈ కాలంలో శరీరానికి గాలి తగిలేలా వదులుగా ఉండే దుస్తులు, అది కూడా కాటన్ దుస్తుల్ని ధరిస్తే సౌకర్యవంతంగా ఉంటుంది. ఇలాంటి జాగ్రత్తలు తీసుకుంటే వేసవిని ఇబ్బందిగా కాకుండా ఆహ్లాదంగా ఆస్వాదించవచ్చు.

# పార్టీకి ప్రత్యేకంగా..

పుట్టినరోజులు, ఫ్రెండ్స్‌తో గెట్‌టూగెదర్..సందర్భం ఏదైనా ఆ పార్టీలో మనం అందరిలోనూ మెరిసిపోవాలని అనుకోవడం సహజమే.కానీ, అయితే, ఫ్యాషన్ నిపుణులు చెప్పే ఈ సూత్రాలు

సందర్భం ఏదైనా, ఎన్ని సార్లు ధరించినా కొత్తదనం కనిపించేలా చేయడంలో బ్లాక్ అండనవైట్ రంగులకు మించినవేం ఉంటాయి. అందుకే పార్టీవేర్‌గా.. మీవార్డ్‌రోబ్‌లో వీటిని తప్పక ఉంచుకోవాలి. కాలేజీ అమ్మాయిలకు లిటిల్ బ్లాక్ డ్రెస్, వైట్ జంప్‌సూట్‌లు బాగుంటాయి. వీటిమీదకు స్టేట్‌మెంట్ జ్యూయెలరీ అదిరిపోతుంది. మరీ ఆధునికంగా వేసుకోలేం అనుకుంటే బ్లాక్ అనార్కలీనో, లాంగ్ గౌన్‌నో ఎంచుకుంటే సరి. ఈ సందర్భాలకు నలుపు రంగు చీరకు నప్పుతుంది.

సీక్విన్–గ్లిట్టర్ హంగులు : ఏ తరహా రంగు దుస్తులు ఎంచుకున్నా, వాటిమీదకు చమక్కుమనే ఎంబ్రాయిడరీ, సీక్విన్ల డిజైన్ ఉంటే చాలు. ఎంతమందిలో ఉన్నా ప్రత్యేకంగా కనిపించొచ్చు.



యాక్సెసరీలు: మీ అవుట్‌ఫిట్‌ని గోల్డ్, సిల్వర్ మెటాలిక్ వెయిస్ట్ బెల్ట్, స్లింగ్ బ్యాగ్, క్లచ్‌లు మరింత అందంగా కనిపించేలా చేస్తాయి. ఇక, చెప్పుల విషయానికి వస్తే.. నలుపు, తెలుపు మాత్రమే కాదు, గ్లిట్టర్, మెటాలిక్ ఫినిషింగ్ ఉన్న ఎరుపు, గోల్డ్, న్యూడ్ కలర్ స్నీకర్స్, స్టిలెటోస్, వెడ్ రకాలు బాగుంటాయి. హైఫ్లాట్ పామ్ ఫ్లిప్‌ఫ్లాప్స్, బాలేరి యన్స్ కూడా మంచి ఎంపికే.

## ఆధ్యాత్మికం

# ధర్మం, న్యాయం

ధర్మం, న్యాయం అనేవి ఇంచుమించు ఒకే అర్థాన్ని ఇస్తాయి. ధర్మం నాలుగు పాదాలలో నడవాలి అనే మాట రామాయణంలో మనం చూస్తాం. నీకిది న్యాయమా అనే మాట మనం తరచుగా వింటూ ఉంటాం. ధర్మాన్ని కాపాడితే అదే నిన్ను కాపాడుతుంది. ఇక న్యాయం మాటకు వస్తే అన్యాయంగా ప్రవర్తించకు న్యాయంగా చెప్పు అనే మనం ఎవరికైనా చెబుతూ ఉంటాం. ఈ రెండు సమపాళ్లలో ఉండేది చాలా తక్కువ. ఒక్క శ్రీరాముని కాలంలోనే ధర్మం, న్యాయం అనేవి ఒకటి ఎక్కువ కాకుండ, మరొకటి తక్కువ కాకుండ ఉండటం చూస్తాం. అంటే శ్రీరాముని పరిపాలన అటువంటిది. శ్రీరాముడు రాజు పదవి చాలా పవిత్రమైనదిగా చూశాడు. అందుకే ధర్మం, న్యాయం చాలా సమంగా ఉండేవి. ఎక్కడా అధర్మం కాని, అన్యాయం కాని జరిగిన దాఖలాలు ఉండేవి కావు. శ్రీరాముడు తన వేగులను పిలిచి 'మీరు నలు దిక్కులకు వెళ్లి మా పాలనపై ప్రజల అభిప్రాయం, వారు ఏమంటున్నారో నిక్కచ్చిగా మాతో చెప్పండి' అని వేగులను పంపించి వేశాడు. వాళ్లు నలు దిక్కులకు వెళ్లి సమాచారం సేకరించారు. ప్రభు మీ పాలన చాలా అద్భుతం అని కొనియాడారు అని చెప్పారు. ఒక వేగు మాత్రం ప్రభు అంటూ కళ్లనీళ్లు పెట్టుకుని శ్రీరాముని పాదాలపై పడ్డాడు. శ్రీరాముడు ఆ వేగు వాలకం చూసి లేవనెత్తి 'నువ్వు విన్నది, కన్నది ఏ భయం లేకుండా చెప్పు' అన్నాడు. 'ప్రభూ! అంటూ అతను కన్నీళ్లు పెట్టుకుని ఒక చాకలి వాడు ధర్మం, న్యాయం ఎక్కడ ఉంది అంటూ ఆ వెర్రి రాముడు కనుక లంకలో ఉండిన సీతమ్మను ఏలుకున్నాడు అని బొంగురు గొంతుతో చెప్పాడు.

వెంటనే శ్రీరామునిలో మార్పు కలిగి ప్రజల అభిప్రాయం శిరసా వహించి ధర్మం, న్యాయం కోసం సీతమ్మ వారిని త్యజించాడు. నాటి పాలకులు ప్రజల అభిప్రాయాలు గౌరవించేవారు. ధర్మం, న్యాయం పాటించే వారిలో ముందు వరుసలో ఉండేది శ్రీరాముడు ఒక్కడే.

**- కనుమ ఎల్లారెడ్డి**

## అతిగా ఆలోచించవద్దు

కొంత మంది ప్రతి చిన్నవిషయాన్నీ భూతద్దంలో చూస్తూ అతిగా ఆలోచిస్తూ ఉంటారు. దీని వల్ల మానసిక ప్రశాంతత దెబ్బ తింటుంది. అనవసరమైన ఆలోచనలను దూరం చేసేందుకు నిపుణులు సూచిస్తున్న చిట్కాలు ఇవే.. మనసుకు నచ్చిన పనిచేస్తూ అందులో లీనమైతే అనవసరమైన ఆలోచనలు రావు. ఏదైనా హాబీ, సృజనాత్మక కార్యక్రమాలు, చేతి పనులు లాంటి వాటి మీదికి దృష్టి మరలిస్తే ఆందోళన అనేది ఉండదు. భయం, ఆందోళనలను మౌనంగా భరించకుండా స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో పంచుకుంటే ఒత్తిడి తగ్గి మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది.

ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం కొద్దిసేపు ధ్యానం చేస్తూ ఉంటే భావోద్వేగాలపై నియంత్రణ పెరుగుతుంది. ఆలోచనలు నిశ్చలంగా ఉంటాయి. ప్రతికూలంగా మాట్లాడుతూ నిరుత్సాహ పరిచేవారి నుంచి దూరంగా ఉండడం మంచిది. దీని వల్ల మానసిక ఆందోళన తగ్గుతుంది. మనసులోని భావాలను కాగితం మీద రాయడం అలవాటు చేసుకుంఏట భారమైన భావోద్వేగాలు బయటికి వ్యక్తమవుతాయి. మనసు తేలిక పడుతుంది. ప్రకృతిని ఆస్వాదిస్తూ విహారయాత్రలకు వెళ్లడం వల్ల మనసు ఉపశమనం పొందుతుంది. కొత్త ప్రదేశాలు చూసినప్పుడు కలిగే అనుభూతులు ఆనందాన్నిస్తాయి.

## చెలి చిట్కాలు

నకర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది. ఉత్సాహం కలిగిస్తుంది. గుండెకు చైతన్యం కలిగిస్తుంది. గ్లాసు పాలల్లో గురువింద గింజంత కర్పూరం కరిగించి తాగితే గుండెకు మంచిది. దంతాల చిగుళ్లలో చీము, నొప్పి బాధలున్నవారు కర్పూరంతో పళ్లు తోముకుంటే బాధలన్నీ పోతాయి. కర్పూరం, ఆవనూనె కలిపి సూర్యరశ్మిలో వేడిచేసి కీళ్లనొప్పులున్నవారు, కండరాల నొప్పులు కలవారు, వెన్నునొప్పి, కాళ్లు సాగకపోవడం లాంటివి ఉన్నప్పుడు ఈ మిశ్రమాన్ని రాస్తే నొప్పులు తగ్గుతాయి.



# కాబేజీతో వైద్యం!

'కాళ్లు వాచాయా? మోకాళ్ల నొప్పా.. అయితే క్యాబేజీ చుట్టేయండి.. సోషల్ మీడియాలో ఈ వీడియో తెగ వైరలవుతోంది. ఈ జపనీస్ చిట్కాతో మేం నొప్పి తగ్గించుకున్నామని కొందరంటే.. క్యాబేజీకి కాస్త మయునైజ్, ఉప్పు కారం కూడా చల్లండని జోక్ చేస్తున్నవారు మరికొందరు. మరి నిపుణులేమంటున్నారు? గంటలకొద్దీ నిల్చున్నప్పుడు పాదాలు వాయడం,కాల్షియం తగ్గాక కీళ్ల వద్ద నొప్పులు సహజమే కదూ! చిన్న చిట్కాతో వాటి నుంచి ఉపశమనం పొందొచ్చు అంటే ఎవరైనా ప్రయత్నించకుండా ఉంటారా? అందుకే ఈ 'క్యాబేజీ' చిట్కా వైరల్ అవుతోంది. దీనిలో క్యాబేజీ పొరను సమస్య ఉన్నచోట ఉంచి, వస్త్రం లేదా బ్యాండేజీతో పడిపోకుండా కడతారు.

ఈ ఆకుల్లో విటమిన్లు ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఆకుల్ని మృదువుగా చపాతీ కర్రతో రుద్ది, కడితే ఇవన్నీ చర్మం ద్వారా శరీరంలోకి ఇంకి వాపు, నొప్పి తగ్గుతాయట. నిపుణులూ దీన్ని అంగీకరిస్తున్నారు. అయితే కట్టే ముందు వాటిని శుభ్రపరచడం మాత్రం తప్పని సరట. దీన్ని రోజులో నాలుగైదు సార్లు ప్రయత్నించొచ్చు అనీ చెబుతున్నారు.



ఎప్సమ్ సాల్ట్‌ను వేడినీటిలో వేసి వాటిలో పాదాలను ఉంచినా, సమస్య ఉన్నచోట యూకలిప్టస్, పెప్పర్‌మింట్, లావెండర్ వంటి నూనెలతో మర్దన చేసినా నొప్పి, ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతాయి. చల్లని లేదా వేడి నీటితో కాపడం పెట్టినా ఉపశమనం కలుగుతుంది అంటున్నారు నిపుణులు. అయితే చిట్కాలపైనే ఆధారపడక నిపుణులనీ కలవమంటున్నారు. పెద్ద సమస్య అయితే వెంటనే చికిత్స ప్రారంభించడంతోపాటు పాటించాల్సిన ఆహార నియమాలూ వ్యాయామాలనూ సూచిస్తారు అని సలహానిస్తున్నారు. అదండీ సంగతీ.. మరి మీరేం చేయాలనుకుంటున్నారు?

# కల్యాణకట్టలో మళ్లీ డబ్బులు డిమాండ్!

## - భక్తుల పుకార్లతో క్షురకుల ఆవేదన



**తిరుమల,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడ...అనాదరక్షకా గోవిందా అంటూ తిరుమలకు వచ్చిన భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించడం ఆనవాయితీ. ఇక్కడ కల్యాణకట్టలో తలనీలాల సమర్పణకు భక్తులు పూర్తి ఉచితం. అయితే కొందరు క్షురకులు డబ్బులు అడిగారనే విషయం మంగళవారం మధ్యాహ్నం తిరుమలలో పుకార్లు హల్‌చల్ చేశాయి. ప్రధాన కల్యాణకట్టతోబాటు 12వరకు మినీకల్యాణకట్టలు ఉన్నాయి. ఇక్కడ మహిళా క్షురకులతోబాటు పురుష క్షురకులు సేవలందిస్తున్నారు. భక్తులు తమ తలనీలాలు సమర్పణకు కౌంటర్‌ల వద్ద రశీదు తీసుకుని బ్లేడ్‌ను ఉచితంగా అందుకుంటారు. ఈ నంబర్ల ప్రకారం క్షురకులు తలనీలాలు తీస్తారు. కల్యాణకట్టలో కొందరు భక్తుల నుండి వందరూపాయలు డిమాండ్ చేశారనేది సామాజిక మాధ్యమం వేదికగా ఆరోపణలు వెలుగుచూశాయి.

ఆ వీడియో చూసిన భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. సాదారణంగా భక్తులే కొందరు తలనీలాలు సమర్పించుకున్న తరువాత సంతోషంగా క్షురకులకు వారికి తోచిన డబ్బులు ఇస్తుంటారు. అలా కొందరు భక్తులు ఇచ్చిన దానిని అతస్యఆరోపణలు చేశారని క్షురకులు,క్షురకుల యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కల్యాణకట్టలో సిసికెమెరాలు పనిచేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. టిటిడి ఉన్నతాధికారులు వేసవి సెలవుల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాల్సి ఉందని భక్తులు కోరు తున్నా రు. సాధారణంగా ప్రతిరోజూ 25వేల మంది నుండి 30వేలమంది వరకు భక్తులు తలనీలాలు సమర్పిస్తున్నట్లు టిటిడి సమాచారం. కొందరు క్షురకులు భక్తుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# లిక్కర్ స్కాంపై నేను విజిల్ బ్లోయర్‌ను: విజయసాయిరెడ్డి

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణంలో తన పాత్ర విజిల్ బ్లోయర్‌లాంటిదని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఎక్స్(శ్రీ)లో ఆయన పోస్ట్ చేశారు. తప్పించుకునేందుకే దొరికిన దొంగలు, దొరకని దొంగలు నా పేరుని లాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అవినీతిలో ఏ రూపాయీ తాను ముట్టలేదని తెలిపారు. లిక్కర్ దొంగల దుస్తులు సగమే విప్పారని కానీ వారి మిగతా దుస్తులు విప్పేందుకు పూర్తిగా తాను సహకరిస్తానని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో పాత్రధారి, సూత్రధారి కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డేనని ఇటీవల విజయసాయిరెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే.

మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కెసిరెడ్డేనని దీనికి సంబంధించి చెప్పాల్సి వస్తే మరిన్ని వివరాలు భవిష్యత్తులో వెల్లడిస్తానని ఆయన చెప్పారు.

ఈ కేసులో నిన్న (సోమవారం) కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విజయ సాయిరెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే సీనియర్ పిఆర్ఐ కరుణాకర్ సేవలు మరువలేనివి

## రైల్వే సిపిఆర్ఓ కార్యాలయంలో సంతాప సభలో వక్తలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 22,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఇన్స్పెక్టర్ బి కరుణాకర్ సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు. ఆయన గత సోమవారం కార్డియాక్ అరెస్టుతో గుండెపోటుకు గురైహఠాత్ మరణం గావించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం రైల్వే సిపిఆర్ఓ కార్యాలయంలో విషాద వదనాల మధ్య జరిగిన సంతాపసభలో పలువురు ఉన్నతాధికారులు, సహచరులు, జర్నలిస్టులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాపసభలో రైల్వే ఉన్నతాధికారులు శ్రీధర్ రాకేష్, షకీల్ అహ్మద్, అనిల్ కుమార్, రాజేష్ పలువురు సహచరులు వేదనాభరత హృదయంతో మాట్లాడుతూ కరుణాకర్ గత కొన్నేళ్లుగా రైల్వే పౌర సంబంధాల విభాగానికి డిప్యూటేషన్‌పై వచ్చారని, వ్యక్తిగతంగా సౌమ్యుడు, మృదుస్వభావి అయిన కరుణాకర్ ఎల్లవేళల సహచరులతో సన్నిహితంగా ఉంటూ రైల్వే యాజమాన్యం, మీడియా మధ్య అనుసంధానకర్తగా బాధ్యతలు నిర్వహిస్తూ సమన్వయకర్తగా వ్యవహరించేవారన్నారు. ఎప్పుడు ఎలాంటి సమయంలో అయిన మీడియా ప్రతినిధుల సందేహాలను విసుగించుకోకుండ నివృత్తి చేసేవారన్నారు. కరుణాకర్ మృతి పట్ల రైల్వే పౌరసంబంధాల విభాగం సీనియర్ పబ్లిసిటీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, నాగరాజు, షర్మిల, నుశ్రత్, హేమంత్ పలువురు జర్నలిస్టులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# సిఎం జిల్లాలో జనాదరణ కోల్పోతున్న ఎమ్మెల్యేలు!

## - పదినెలల్లోనే కొందరి తీరుపై వ్యతిరేకత!

**తిరుపతి,ఏప్రిల్ 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారం చేపట్టి పదినెలలు కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత ఉమ్మడి చిత్తూరుజిల్లాలో సొంత పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేల తీరుపై జనంలో వ్యతిరేకత కనిపిస్తోంది. ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేల జనాదరణ గ్రాఫ్ కూడా తగ్గిపోయిందని ఇటీవల టిడిపిరాష్ట్రవ్యాప్తంగా చేయించిన సర్వే నివేదికలు కూడా వెల్లడించడం విశేషం. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 13మంది టిడిపి ఎమ్మెల్యేల్లో తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే జనసేన పార్టీకి చెందిన వ్యక్తి. ఇక 11మంది ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో అనుకున్న స్థాయిలో పనితీరు లేదనేది పార్టీ అధిష్టానానికి అందిన నివేదికలు. 11మంది అధికారపార్టీల ఎమ్మెల్యేల్లో ఏడుగురు వరకు ఎమ్మెల్యేల వ్యవహారం వారివారి సొంత పనులు చక్కబెట్టుకోవడం, రకరకాల వ్యాపారాలు చేసుకోవడంలో బిజీఅయ్యారనేది సమాచారం.పార్టీ నేతలకుగానీ, కార్యకర్తలకు కూడా అందుబాటులో లేరనేది నియోజకవర్గాల్లో ప్రజల నుండి వ్యక్తమవుతున్న విమర్శలు. ప్రజలనుండి ఎమ్మెల్యేల పనితీరుపై సదభిప్రాయం లేదనే వ్యాఖ్యలు ఉన్నాయి. పదినెలలపాలనకే వారి పరిస్థితి ఇలా దారుణంగా తయారైందని, రానున్న నాలుగేళ్ళు నియోజకవర్గాల్లో ఏమేరకు ప్రజలకు అందుబాటులో ఉండి మళ్ళీ ఎన్నికల్లో ఓటు అడుగుతారనేది అనుమానమే. కుప్పం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తుండగా నగరి, సత్యవేడు, శ్రీకాళహస్తి, పలమనేరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యేలు కొనసాగుతున్నారు. తిరుపతిలో జనసేనపార్టీ ఎమ్మెల్యే. వీరిలో ఆరేడుగురు ఎమ్మెల్యేలపై సొంత పార్టీ నేతలేగాక కార్యకర్తలు చివరకు నియోజకవర్గ ప్రజల్లో కూడా ఆ స్థాయిలో వ్యతిరేకత మొదలైందంటే కారణాలను సిఎం చంద్రబాబు సర్వేలతో నివేదిక రాబట్టారు. చాలావరకు జిల్లాలో తొలిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ఎక్కువగా ఉన్నారు. పాలనపై పట్టు, నియోజకవర్గాల్లో జనాదరణ కలిగిఉండాల్సింది పోయి ఎమ్మెల్యేలు ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో జోక్యం చేసుకోవడం, ఖాళీస్థలాలు పై అనుచరులతో పాగా వేయించడం, ఇసుక మద్యం వ్యాపారాలపై దృష్టి ఉంచారనేది ఫిర్యాదులు ఉన్నాయి. ఇదే సమయంలో పాలనపై పూర్తిస్థాయిలో పట్టుసాధించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా ముందుకు తీసుకెళ్ళడం, ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజల అవసరాలను తెలుసుకుని పరిష్కరించడం వంటివాటిపై దృష్టి పెట్టారు. సొంత పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ఇప్పటికే నివేదికల రూపంలో అందిన సమాచారాన్ని సిఎం ప్రాతిపదికగా తీసుకుని జనంలోనే వుండాలని, జనం సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి బుధవారం ప్రజాదర్బార్ పేరుతో వినతులు స్వీకరించాలని స్పష్టంగా ఆదేశించారు. జనంలోనే ఉండాలని కూడా నిర్దేశం చేశారు. అయినా సొంత జిల్లాలోనే ఎక్కువమంది ఎమ్మెల్యేల పనితీరుపై, జనాదరణ లేకపోవడంపై ఆయన ఆగ్రహం వెలిబుచ్చిన సందర్భాలు ఉన్నాయని పార్టీలో సీనియర్ నేతలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. పనితీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల్లో సీట్లు కష్టమని కూడా బాబు హెచ్చరించారు. ఇప్పటికీ చాలావరకు ఎమ్మెల్యేలు చుట్టపుచూపుగా నియోజకవర్గాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటునాన్నరనేది కూడా సిఎంకు అందింన సర్వే రిపోర్ట్‌లో విస్తుబోయే అంశాలు.

మరీ ఇదే నేపథ్యంలో మేనెలలో జరగనున్న పార్టీ మహానాడులో ఎమ్మెల్యేల జాతకాలు ఆధారంగా సీనియర్ నేతలకు, పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న కార్యకర్తలకు పదవులు ఇచ్చేందుకు అధినేత బాబు సుముఖతగా ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం.

పార్టీలో క్రియాశీలక పదవుల పదవీకాలం కూడా ముగిసింది. వచ్చేనెలలో మహానాడులోనే మళ్ళీ క్రియాశీలక ఎన్నికలు జరిపి పదవులు కేటాయింపు ఉంటుంది. ఎమ్మెల్యేల పనితీరు బాగోలేకుంటే ఆయా చోట్ల మాజీఎమ్మెల్యేలకు,సీనియర్ నాయకులకు పెత్తనం ఇచ్చేందుకు కూడా పార్టీ సిద్ధమైందనేది విశ్లేషకుల అభిప్రాయం.

# నీటి తొట్టెల నిర్మాణాన్ని నెలాఖరులోగా పూర్తి చేస్తాం

## పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనర్ కృష్ణతేజ



**విజయవాడ, ఏప్రిల్22, ప్రభాత వార్తప్రతినిధి :** ఉపాధి హామీ పథకంలో పశువుల కోసం చేపట్టిన 15 వేల నీటి తొట్టెల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ విఆర్ కృష్ణతేజ తెలిపారు. ఇప్పటి వరకూ 12 వేల తొట్టెల నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కో తొట్టె నిర్మాణానికి రూ.45 వేల వ్యయంతో పశు సంవర్ధకశాఖ గుర్తించి ప్రదేశాల్లో 15 వేల తొట్టెల నిర్మాణం ఉపాధి హామీ పథకంలో చేపట్టినట్లు తెలిపారు. ఒక్కో తొట్టె 3 వేల లీటర్ల పరిమాణం కలిగి ఉందన్నారు. వీటివల్ల 15 లక్షల మూగ జీవాలకు తాగునీటి వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి రైతులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. వీటి నిర్మాణాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటిన ప్రారంభించినట్లు తెలిపారు. ఉపాధి పథకంలో వ్యవసాయ అనుబంధ పనుల్లో భాగంగా ఇప్పటికే మినీ గోకులాల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.

# సివిల్స్‌కు ఎంపికైన రైల్వే రత్నం ధనుష్

## - జాతీయ స్థాయిలో 232వ ర్యాంకు



**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 22,ప్రభాతవార్త** కేంద్ర యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మంగళవారం విడుదల చేసిన యుపిఎస్‌సి–2024తుది పరీక్షా ఫలితాల్లో రైల్వే అధికారిణి కుమారుడు పూల ధనూష్ జాతీయ స్థాయిలో 232వ ర్యాంకు సాధించి సివిల్స్ గ్రూపు–ఎ క్యాడర్‌కు ఎంపికయ్యారు. సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఆడిట్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ ఆడిట్ అధికారిణిగా పనిచేస్తున్న జి నాగమణీ, తెలంగాణలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న పూల శ్రీనివాసులు దంపతుల కుమారుడైన ధనూష్ 1997అక్టోబరు 9న గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలో జన్మించాడు. తల్లిదండ్రులు స్థానిక వివినగర్‌లో నివాసం ఉండగా తల్లి రైల్వే అధికారిణి కావడంతో సికింద్రాబాద్‌కు బదిలీపై వెళ్లారు. ధనూష్ విద్యాభ్యాసం హైదరాబాదులో జరిగింది. హైదరాబాద్ జెయన్‌టియు విశ్వవిద్యాలయం నుండి ఇసిఇ బ్రాంచిలో బిటెక్ చేసిన ధనూష్, స్వతహాగా చిన్నప్పటి నుంచి మానవత్వం, సేవాదృక్పదం గల స్వభావి, వన్యప్రాణులంటే అమితంగా ఇష్టపడే వ్యక్తిత్వం, 2021,2022లో వరుసగా యూపిఎస్‌సి ప్రిలిమ్స్‌కు ఎంపికైన,మంగళవారం యుపిఎస్‌సి విడుదల చేసిన 2023లో జరిగిన సివిల్స్ తుది పరీక్ష ఫలితాల్లో ప్రిలిమ్స్,మెయిన్స్,ఇంటర్వ్యూలలో జాతీయ స్థాయిలో 480వ ర్యాంకు సాధించి సివిల్ సర్వీసెస్ గ్రూప్–ఎ క్యాడర్‌కు ఎంపికయ్యాడు.

# వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్22,ప్రభాతవార్తప్రతినిధి:** సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీకి మళ్లీ నిరాశే ఎదురైంది. ఆయన రిమాండ్‌ను ఎస్సీ, ఎస్టీ కోర్టు మరోసారి పొడిగించింది. మే 6 వరకు వంశీ రిమాండ్‌ను పొడిగించింది.

ఈ కేసులో నేటితో ఆయన రిమాండ్ ముగుస్తుండటంతో వంశీ కస్టడీని మరోసారి పొడిగించాలంటూ పోలీసుల తరఫు న్యాయవాది కోర్టులో తమ వాదనలను బలంగా వినిపించారు. దీంతో వల్లభనేని వంశీతో పాటు మరో నలుగురు నిందితులకు ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు మే 6వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసులో వంశీ రిమాండ్ ఖైదీగా విజయవాడ జిల్లా జైలు రిమాండ్‌లో ఉన్నారు.

23-4-25 TERA PAGE 8.qxd:23-4-25 TERA PAGE 8.qxd 1/1/02 6:34 AM Page 1



తెర

# మే 9న 'శుభం'

ప్రముఖ నటి సమంత నిర్మాతగా మారిన సంగతి తెలిసిందే. సమంత సొంత ప్రొడక్షన్ కంపెనీ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద శుభం అనే సినిమాను నిర్మించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. శుభం చిత్రాన్ని మే 9న శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఆల్రెడీ శుభం టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. సెన్సిబుల్, హ్యూమర్‌తో శుభం చిత్రం అందరినీ పాత కాలానికి తీసుకు వెళ్లేలా ఉంది. ఫ్యామిలీ మొత్తం కలిసి చూడదగ్గ చిత్రంగా 'శుభం'ను మేకర్లు రూపొందించినట్టుగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి యువ ప్రతిభావంతులంతా కలిసి పని చేశారు. వివేక్ సాగర్ ఆకర్షణీయమైన నేపథ్య సంగీతం, క్లింటన్ సెరెజో అందించిన మెలోడీ పాటలు ఈ చిత్రానికి హైలెట్ కాబోతోన్నాయి. ఆకర్షణీయమైన కథ చెప్పడంలో 'శుభం' సినిమాతో నిర్మాణంలోకి అడుగు పెట్టిన సమంత నిబద్దత అందరికీ అర్థం అవుతోంది. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్‌తో వినోదాన్ని అందించే చిత్రాలను రూపొందించడమే తన లక్ష్యం. శుభం ఆ కోవలోకి చెందే చిత్రం అవుతుంది. శుభం కోసం తన టీం ఎంతో కష్ట పడింది. ఈ ప్రత్యేకమైన కథను అందరితో పంచుకోవడానికి మేము సంతోషిస్తున్నాము అని సమంత అన్నారు. మే 9న ప్రపంచ వ్యాప్తంగా శుభం విడుదలకు సిద్ధమవుతోంది. ఇది ప్రేక్షకులను పూర్తిగా సంతృప్తిపరిచే చిత్రం అవుతుందని మేకర్లు చెబుతున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ నుంచి మరిన్ని ఎంటర్టైన్మెంట్ చిత్రాలు రానున్నాయని, ఇలానే వినోదాన్ని అందిస్తామని మేకర్లు చెబుతున్నారు.




# మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న మూవీ 'సయారా'

అహాన్ పాండే, అనీత్ పద్దా జంటగా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న చిత్రం సయారా. తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్డేట్‌ను ఇచ్చారు. ఈ సినిమాను జులై 18, 2025న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతోన్నారు. ఆదిత్య చోప్రా సమర్పణలో అక్షయ్ విద్వానీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సయారా చిత్రాన్ని ఓ ఇంటెన్స్ ఎమోషనల్ లవ్ స్టోరీగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీతో హిందీ చిత్ర పరిశ్రమలో అహాన్ పాండే అడుగు పెడుతున్నారు. అనీత్ పద్దా కథానాయికగా నటించిన సయారా చిత్రం యూత్ ఫుల్ రొమాంటిక్ లవ్ ఎంటర్టైనర్‌గా జులై 18, 2025న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




అనన్య పాండే నయా లుక్



# వచ్చే యేడాది 'మర్దానీ 3'

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాతణంలో వచ్చిన మర్దానీ ఫ్రాంచైజీ ఎంతగా విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఈ పదేళ్లలో వచ్చిన రెండు సీజన్లకు ఆడియెన్స్‌ను మంచి ఆదరణ లభించింది. భారత దేశంలో అతిపెద్ద, ఏకైక మహిళా కాప్ ఫ్రాంచైజీగా మర్దానీ రికార్డులు క్రియేట్ చేసింది. ప్రస్తుతం మర్దానీ మూడో సీజన్‌కు సంబంధించిన అప్డేట్ వచ్చింది. మర్దానీ 3లోనూ రాణి ముఖర్జీ న్యాయం కోసం నిస్వార్థంగా పోరాడే డేర్‌డెవిల్ కాప్ శివానీ శివాజీ రాయ్ పాత్రను తిరిగి పోషించనున్నారు. సోమవారం (ఏప్రిల్ 21) నాడు మర్దానీ 3 విడుదల తేదీని ప్రకటించారు. మర్దానీ 3 వచ్చే ఏడాది



ఫిబ్రవరి 27న రిలీజ్ కానుంది. పవిత్రమైన హోలీ పండుగ సందర్భంగా మర్దానీ 3ని రిలీజ్ చేయబోతున్నారు. మార్చి 4న వచ్చే హోలీ సందర్భంగా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా మర్దానీ 3ని విడుదల చేయబోతోన్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది.

# 'శివ శంభో' ప్రీరిలీజ్

తెలుగు వెండితెరపై మరో భక్తిరస చిత్రం కనువిందు చేయబోతోంది. అనంత ఆర్ట్స్ బ్యానర్‌పై కృష్ణ ఇస్లావత్, సాయి చక్రవర్తి, కేశవర్థిని బేబీ రిషిత ప్రధాన పాత్రల్లో, నర్సింగ్ రావు దర్శకత్వంలో బొజ్జ రాజ గోపాల్, దోరవేటి సుగుణ నిర్మించిన చిత్రం శివ శంభో. తనికెళ్ళ భరణి, సుమన్ ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఈనెల (ఏప్రిల్) 25న థియేటర్‌లలో విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డా. గోరటి వెంకన్న, బీజేపీ నేత, జంతు ప్రేమికుడు చీకోటి ప్రవీణ్, ప్రముఖ నటుడు, రచయిత డా. తనికెళ్ల భరణి, బర్దీపుర పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వర గిరి స్వామీజీ, ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి దామోదర ప్రసాద్, చిత్రపురి కాలనీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, తదితరులు పాల్గొని చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణి మాట్లాడుతూ, చిత్రయూనిట్ సభ్యులందరికి పేరుపేరున శుభాకాంక్షలు, అభినందనలు. ఇలాంటి భక్తిరస చిత్రాలు చాలా అరుదుగా వస్తాయి. భారతీయ కళలైన సంగీతం, సాహిత్యం, నృత్యం ప్రధానాంశాలుగా కలిగిన ఈ సందేశాత్మక చిత్రాన్ని ప్రతి ఒక్కరు ఆదరించగలరనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. బీజేపీ నేత, జంతు ప్రేమికుడు చీకోటి ప్రవీణ్ మాట్లాడుతూ, నర్సింగ్ రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రతి ఒక్కరి హృదయాల్లో నిలిచిపోతుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. తెలుగు చిత్రసీమలో ఇది చెప్పుకోదగ్గ సినిమాగా నిలవాలని కోరుకుంటున్నాను. అని అన్నారు. ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ.. "సంగీతం, సాహిత్యం, నృత్యం ప్రధానాంశాలుగా కలిగిన ఈ అరుదైన సినిమాను మనమంతా గౌరవించాలి. ఇటువంటి చిత్రాలను ఉత్తమ అభిరుచి గల ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారు. చిత్రయూనిట్ సభ్యులందరికి పేరుపేరున శుభాకాంక్షలు, అభినందనలు". అని అన్నారు. చిత్ర నిర్మాతల్లో ఒకరు, రచయిత, సంగీత దర్శకులు దోరవేటి మాట్లాడుతూ, ఏప్రిల్ 25న శివ శంభో చిత్రం విడుదల చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ థియేటర్‌కు వెళ్లి చూసి సినిమాను ఆదరించాలని కోరుతున్నాము. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది. ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు అని అన్నారు. దర్శకుడు నర్సింగ్ ఎంతో శ్రమకోర్చి ఈ సినిమా ను నిర్మించామని, తప్పకుండా మంచి స్పందన వస్తుందని తెల్పుతూ, చిత్ర నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం చివర స్వామీజీ ఆశీఃప్రసంగం చేసి, అందరికీ జ్ఞాపికలు బహూకరించారు. బ్యానర్: అనంత ఆర్ట్స్ నిర్మాతలు: బొజ్జ రాజ గోపాల్, సుగుణ దోరవేటి. డైరెక్టర్: నర్సింగ్ రావు డిఓపి: కారె సతీశ్ కుమార్, హీరో హీరోయిన్: కృష్ణ ఇస్లావత్, సాయి చక్రవర్తి, కేశవర్థిని బేబీ రిషిత. పాటలు మాటలు, సంగీతం: దోరవేటి, ముఖ్యపాత్రలో: తనికెళ్ళ భరణి, సుమన్, టార్జాన్, విజయ్ రంగరాజన్, చిల్లర వేణు.



# '6జర్నీ' ట్రైలర్ లాంచ్

పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం '6జర్నీ'. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్య రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బసీర్ అలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సెన్సార్ సహా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఏప్రిల్ 25న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ మాట్లాడుతూ, 'మా హీరో సమీర్ ఎంతో కష్టపడి నటించారు. రవి ప్రకాష్ రెడ్డి ఈ మూవీని ముందుండి నడిపించారు. మా హీరోయిన్లు అద్భుతంగా నటించారు. టేస్టీ తేజ ఎనర్జీతో నటించాడు. మాకు సింహా మంచి పాటలు ఇచ్చారు. సురేందర్ రెడ్డి మమ్మల్ని ముందుకు నడిపించారు. ఈ మూవీ ఇక్కడకు వచ్చిందంటే అది ఆయన వల్లే. ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. నాకు ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన మా నిర్మాతకు థాంక్స్. ట్రైలర్‌ను రిలీజ్ చేయండి ఆనందంగా ఉంది. సినిమాను ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నాం. సినిమా తప్పకుండా మెప్పిస్తుంద్ధి అని అన్నారు. హీరో సమీర్ దత్త మాట్లాడుతూ, డిఫరెంట్ లవ్, యాక్షన్ థ్రిల్లర్‌గా 6జర్నీ తెరకెక్కింది. ఎంటైర్ టీమ్ ఎంతో కష్టపడ్డాం. బసీర్‌గారు సినిమాను బాగా తెరకెక్కించారు. నిర్మాత పాల్యం రవిప్రకాష్‌రెడ్డికి థాంక్స్. ఏప్రిల్ 25న రిలీజ్ కాబోతున్న మా సినిమాను ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. హీరోయిన్ పల్లవి రాథోడ్ మాట్లాడుతూ, ఏప్రిల్ 25న మా 6జర్నీ మూవీ మీ ముందుకు రానుంది. బసీర్‌గారు, రవిప్రకాష్ సపోర్ట్‌తో సినిమాను ఎంతో బాగా తెరకెక్కించారు. సినిమాలో అన్నీ ఎలిమెంట్స్ ఉన్నాయి. తప్పకుండా సినిమా అందిరికీ నచ్చుతుంది అన్నారు. టేస్టీ తేజ మాట్లాడుతూ, ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటించిన 6 జర్నీ నటుడిగా మంచి గుర్తింపు నిస్తుంది. ఈ ప్రయాణాన్ని ఇంత సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేశామంటే కారణం బసీర్‌గారు, నిర్మాత రవిప్రకాష్‌గారు. ఏప్రిల్ 25న వస్తోన్న ఈ సినిమాను తప్పకుండా ఆదరించాలని కోరుకుంటున్నాం అన్నారు. నిర్మాత పాల్యం రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, లవ్, యాక్షన్, మిస్టరీ ఇలా అన్ని ఎలిమెంట్స్‌తో 6జర్నీ మూవీని రూపొందించాం. ట్రైలర్‌కు చాలా మంచిరెస్పాన్స్ వచ్చింది. బసీర్ సినిమాను చాలా బాగా తెరకెక్కించారు. ఏప్రిల్ 25న సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నాం. మంచి చిత్రాలను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మాసినిమాను సపోర్ట్ చేస్తారని నమ్ముతున్నాం అన్నారు.



# 'డియర్ ఉమ' సక్సెస్ మీట్

సుమ చిత్ర ఆర్ట్స్ బ్యానర్ మీద సుమయ రెడ్డి రచయితగా, నిర్మాతగా, హీరోయిన్‌గా నటించిన చిత్రం డియర్ ఉమ. ఈ సినిమాను సాయి రాజేష్ మహదేవ్ తెరకెక్కించాడు. రధన్ సంగీత దర్శకుడిగా, రాజ్ తోట కెమెరామెన్‌గా పని చేశారు. ఇక ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదలై మంచి ఆదరణను దక్కించుకుంది. ప్రేక్షకులు డియర్ ఉమ చిత్రానికి మంచి విజయాన్ని అందిస్తున్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించి ప్రేక్షకులకు థాంక్స్ చెప్పింది. ఈ కార్యక్రమంలో..

సుమయ రెడ్డి మాట్లాడుతూ, డియర్ ఉమ చిత్రానికి మీడియా ఎంతగానో సపోర్ట్ చేసింది. ఈ చిత్రానికి వస్తున్న రెస్పాన్స్ చూసి నాకు ఎంతో ఆనందమేస్తుది. ఎన్నో సినిమాలు ఇంకా బయటకు రావడం లేదు. కానీ మేం మాత్రం సక్సెస్ ఫుల్‌గా సినిమాను రిలీజ్ చేశాం. అదే నాకు పెద్ద సక్సెస్. మా సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఆడియెన్స్ మా చిత్రాన్ని ఆదరిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ ఈ చిత్రాన్ని అంకితం చేస్తున్నాను. మా అమ్మ, తమ్ముడు, మా టీం సహకారం వల్లే ఈ స్థాయి వరకు వచ్చాను. రధన్ గారి సంగీతం అందరినీ ఆకట్టుకుంది. హాస్పిటల్‌లోనే మన జీవితం ప్రారంభం అవుతుంది.. అక్కడే మన జీవితం ముగుస్తుంది. ఇలాంటి ఓ మంచి సబ్జెక్ట్ మీద తీసిన మా డియర్ ఉమ చిత్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. మా సినిమాను ఆదరిస్తున్న ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. దర్శకుడు సాయి రాజేష్ మహదేవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం జనాలు థియేటర్లకు రావడం లేదు. కానీ మీడియా, మౌత్ టాక్ వల్లే థియేటర్లకు ఆడియెన్స్ వస్తున్నారు. మా సినిమాను ఇంతగా సపోర్ట్ చేస్తున్న మీడియాకు థాంక్స్. మా చిత్రానికి మంచి రివ్యూలు ఇచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ కూడా మంచి సినిమాను ఎంకరేజ్ చేసి సక్సెస్ చేస్తూనే ఉంటారు. మా చిత్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మీడియాని, ఆడియెన్స్‌ని కోరుతున్నాను. మా చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, సుమయ రెడ్డి ఎంతో కష్టపడి డియర్ ఉమ సినిమాని చేశారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. రాజ్ తోట కెమెరా వర్క్ బాగుందని అంతా మెచ్చుకుంటున్నారు. రధన్ మ్యూజిక్‌కు ప్రశంసలు వస్తున్నాయి.



# గుర్తుండిపోయే మూవీ 'సారంగపాణి జాతకం'

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం సారంగపాణి జాతకం. ప్రియదర్శి, రూపా కొడువయూర్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..

సారంగపాణి జాతకంలో అన్ని రకాల అంశాలు ఉంటాయి. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ, లవ్ ఇలా అన్ని రకాల అంశాలుంటాయి. ఇంద్రగంటి కథను చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. థియేటర్లో అందరూ హాయిగా నవ్వుకు నేలా ఈ చిత్రం ఉంటుంది. ఓ ఫుల్ లెంగ్త్ కామెడీ మూవీ చేయాలనే లోటు ఈ చిత్రంతో తీరిపోయింది. జంధ్యాలతో ఇలాంటి ఓ పూర్తి వినోదాత్మక సినిమా చేయలేదే? అనే లోటు ఇప్పుడు తీరిపోయింది. కొన్ని చిత్రాలు ఆడియెన్స్‌కి ఎప్పుడూ గుర్తుండిపోతాయి. అలా ఈ 'సారంగపాణి జాతకం చాలా కాలం పాటు గుర్తుండే చిత్రం అవుతుంది. జెంటిల్ మాన్, సమ్మోహానర తరువాత మా కాంబోలో హ్యాట్రిక్ హిట్ రాబోతోంది. మోహనకృష్ణ రాసిన కథ, కథనం ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీతో పాటుగా యూత్ ఆడియెన్స్ అందరినీ మెప్పిస్తుంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని తీశాం. సరైన థియేటర్లు దొరకాలనే ఉద్దేశంతో కాస్త లేటుగా వస్తున్నాం. మంచి సీజన్ దొరకాలనే ఇప్పటి వరకు ఆగాం. సమ్మర్ హాలీడేస్ స్టార్ట్ అయ్యాయి. ఇదే మంచి సీజన్ అనుకుని మేం ఏప్రిల్ 25న వస్తున్నాం. సమ్మర్‌లో వినోదాన్ని పంచేందుకు మా చిత్రం రాబోతోంది. సారంగపాణి జాతకం చిత్రం ఇప్పటికే చాలా మందికి చూపించాం. అందరూ అద్భుతంగా ఉందని అన్నారు. ఫస్ట్ హాఫ్ పూర్తిగా వినోదాత్మకంగా సాగుతుంది. ఇక ద్వితీయార్థం నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది. జాతకం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. చాలా ఇంట్రెస్టింగ్‌గా, సస్పెన్స్‌గా ఉంటుంది. అలా అని మరీ అంత అన్ ప్రిడిక్టబుల్‌గా ఏమీ ఉండదు. అందరినీ హాయిగా ఎంటర్టైన్ చేసేలా మాత్రం ఉంటుంది. కథలో భాగంగానే కారెక్టర్లు వస్తాయి. ఏదో కావాలని ఇరికించినట్టుగా ఎక్కడా అనిపించదు. ప్రతీ పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. వెన్నెల కిషోర్, వైవా హర్ష, నరేష్, అవసరాల శ్రీనివాస్ ఇలా అన్ని కారెక్టర్లు అద్భుతంగా నవ్విస్తాయి. ఈ కథ విన్నాక దర్శి అయితే బాగుంటుందని మేం అనుకున్నాం.



# రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ 'లెవెన్'

రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. నవీన్ చంద్ర హీరోగా నటించిన ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందించడానికి సిద్ధంగా ఉంది. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు వంటి ప్రతిభావంతులైన తారాగణం కీలక పాత్రల్లో నటించిరు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ సంగీతం అందించగా, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటర్‌గా వ్యవహరించడం, ఈ చిత్రం సాంకేతిక నైపుణ్యాన్ని మరింత పెంచుతుంది. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వేసవిలో మే 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రం వచ్చే నెలలో విడుదల కానున్నందున, నిర్మాతలు ప్రమోషన్స్ దూకుడు పెంచబోతున్నారు.



# కోల్‌కతాకు ప్లే ఆఫ్స్ ఆశలు



## 3 గెలుపులు 5 ఓటములు అయినా ఛాన్స్!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025 ప్లేఆఫ్స్ పై కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) భారీ అంచనాలు పెట్టుకుంది. దాదాపు అన్ని జట్ల మధ్య ప్లేఆఫ్స్ రేసు చాలా హోరాహోరీగా సాగుతోంది. ప్రతి జట్టు తమ స్థానాన్ని పదిలపరుచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కెకెఆర్ ఇప్పటికే 8 మ్యాచ్‌లు ఆడి అందులో 5 ఓటములు మూట గట్టుకున్నా ఇంకా ప్లే ఆఫ్ ఆశలు సజీవంగానే ఉన్నాయి. దీనికి అర్హత సాధించాలంటే మిగిలిన 6 మ్యాచ్‌లలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చాలి. ఇందులో కనీసం 5 విజయాలు సాధించడంతో పాటు, తమ నెట్ రన్ రేట్‌ను కూడా మెరుగు పరచుకోవాలి. దీంతో పాటు, ఇతర జట్ల ఫలితాలు కూడా కెకెఆర్ ప్లే ఆఫ్స్ అవకాశాలను ప్రభావితం చేస్తాయి. ఇప్పటికే టోర్నమెంట్‌లో సగం మ్యాచ్‌లు ముగిసిన సంగతి తెలిసిందే. తాజా ఓటమితో కోల్‌కతా ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 7వ స్థానంలో ఉంది. కేకఆర్ ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 3 విజయాలు, 5 ఓటములతో 6 పాయింట్లు సాధించింది. మరోవైపు గుజరాత్ టైటాన్స్ 12 పాయింట్లు సాధించి పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు 10 పాయింట్లతో కెకెఆర్ కంటే ముందున్నాయి. ముంబై ఇండియన్స్ కూడా 8 పాయింట్లతో కెకెఆర్ కంటే కొంచెం మెరుగైన స్థానంలో ఉంది.

రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ వంటి జట్లు కూడా కెకెఆర్‌తో పోటీ పడుతున్నప్పటికీ, ఆ జట్ల స్థానాలు కూడా అంత ఆశాజనకంగా లేవు. ఈ పరిస్థితుల్లో కెకెఆర్ మిగిలినమ్యాచ్‌లలో తనసత్తాను చాటాల్సి ఉంటుంది. కోల్‌కతా ఇంకా ఆరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లన్నీ కెకెఆర్‌కు చాలా కీలకం. ప్రతి మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారానే కోల్‌కతా ప్లేఆఫ్స్ రేసులో నిలవగలదు. ప్రత్యర్థుల బలాబలాలను బట్టి కెకెఆర్ తమ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కోల్‌కతా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే మిగిలిన ఆరు మ్యాచ్‌లలో తప్పక గెలవాల్సిందే. సాధారణంగా, ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించడానికి ఏ జట్టుకు కనీసం 16 పాయింట్లు (8 విజయాలు) అవసరం. కెకెఆర్ ఇప్పటికే 8 మ్యాచ్‌లలో 3 విజయాలు సాధించింది. ఈ ప్రకారం మిగిలిన 6 మ్యాచ్‌లలో కనీసం 5 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఒకవేళ కెకెఆర్ 4 మ్యాచ్‌లు గెలిస్తే, అవకాశాలు గణనీయంగా తగ్గిపోతాయి.

అయితే, కొద్దిగా అవకాశం కూడా ఉంటుంది. అది ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. కెకెఆర్ ప్లేఆఫ్స్ అవకాశాలు కేవలం ఆ జట్టు ప్రదర్శనపై మాత్రమే ఆధారపడి ఉండవు. పాయింట్ల పట్టికలో ముందున్న ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ వంటి జట్లు తమ మిగిలిన మ్యాచ్‌లలో ఎలా రాణిస్తాయనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. ఈ జట్లు కొన్ని మ్యాచ్‌లలో ఓడిపోతే, కేకేఆర్‌కు ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశం పెరుగుతుంది. అలాగే, ముంబై ఇండియన్స్ వంటి ఇతర జట్లు కూడా తక్కువ మ్యాచ్‌లు గెలిస్తే కేకేఆర్‌కు లాభం చేకూరుతుంది. ఇవన్నీ జరిగితేనే నిస్సందేహంగా కోల్‌కతా ప్లేఆఫ్స్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంటుంది..



జస్ప్రీత్ బుమ్రా



స్మృతి మంధాన

## బుమ్రాకు అరుదైన గౌరవం

### క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్‌కు ఎంపిక

### మహిళల్లో స్మృతికి దక్కిన అవార్డు

**న్యూఢిల్లీ:** టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రాకు అరుదైన గౌరవం దక్కింది. 2024 సంవత్సరానికి గాను విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డుకు ఎంపిక కాగా, విజ్డెన్ ఉమెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డుకు భారత్ స్టార్ బ్యాటర్ స్మృతి మంధనకు లభించింది. ఇక గత ఏడాది ఫార్మాట్లకు అతీతంగా అత్యుత్తమ ప్రదర్శన కనపరచినందుకు గాను బుమ్రాకు ఈ గౌరవం దక్కింది. 2024లో బుమ్రా మూడు ఫార్మాట్లలో 86 వికెట్లు (21 మ్యాచ్‌ల్లో 13 సగటున) తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. అంతేకాకుండా గత ఏడాది బుమ్రా టెస్టుల్లో విశేషంగా రాణించి అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఫలితంగా అతను ఐసిసి క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, ఐసిసి టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్, బిసిసిఐ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులు గెలుచుకున్నాడు. అలాగే గత ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతంగా రాణించిన బుమ్రా భారత్‌కు టైటిల్‌ను అందించడంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ మెగా టోర్నీలో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డుతో పాటు, రెండు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. తాజాగా విజ్డెన్ మెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డు గెలవడంతో బుమ్రా భారత్ దిగ్గజ క్రికెటర్ల సరసన చేరాడు. గతంలో విరాట్ కోహ్లి, వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ మాత్రమే ఈ అవార్డును గెలుచుకున్నారు. వీరిలో కోహ్లి అత్యధికంగా 3 సార్లు ఈ అవార్డును గెలుచుకోగా, సెహ్వాగ్ 2, సచిన్ ఓసారి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. కాగా 2024 సంవత్సరానికి గాను విజ్డెన్ ఉమెన్స్ లీడింగ్ క్రికెటర్ ఆఫ్ ద వరల్డ్ అవార్డును భారత్ స్టార్ స్మృతి మందాన దక్కించుకుంది. స్మృతి గత ఏడాది మూడు ఫార్మాట్లలో విశేషంగా రాణించి రికార్డు స్థాయిలో 1,659 పరుగులు చేసింది. మహిళల క్రికెట్‌లో ఓ క్యాలెండర్ ఇయర్‌లో ఇన్ని పరుగులు ఎవరూ చేయలేదు. గత ఏడాది స్మృతి నాలుగు వన్డే శతకాలు, ఓ టెస్ట్ సెంచరీ సాధించింది.

## ఇండియా బ్యాడ్మింటన్ టీముకు..
## సాత్విక్-చిరాగ్ జోడీ దూరం



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక సుదిర్మన్ కప్ ఫైనల్స్ టోర్నమెంట్ ముంగిట ఇండియా బ్యాడ్మింటన్ టీముకు షాక్ తగిలింది. భారత్ డబుల్స్ టాప్ జోడీ సాత్విక్ సాయి రాజ్- చిరాగ్ శెట్టి అనారోగ్యం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) ప్రకటించింది. ఈ నెల 27 నుంచి మే 4 వరకు చైనా లోని షియామెన్లో జరగనున్న ఈ మిక్స్ టీమ్ ఛాంపియన్‌షిప్ ఇండియా అవకాశాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారింది. అయితే సాత్విక్- చిరాగ్ స్థానంలో జట్టులో ఎవ్వరినీ చేర్చలేదని బాయ్ తెలిపింది. దాంతో హరిహరణ్-రూబన్ కుమార్ జోడీ మెన్స్ డబుల్స్‌లో ప్రాతినిధ్యం వహించనుంది. కాగా, గాయాల కారణంగా ఇప్పటికే విమెన్స్ జంట పుల్లెలగాయత్రి-త్రీసా జాలీ ఈ టోర్నీకి దూరంగా ఉంటోంది. ఓవరాల్ వరల్డ్ ర్యాంక్‌తో ఈ టోర్నీకి క్వాలిఫైఅయిన ఇండియా కఠినమైన గ్రూప్-డిలో మాజీ చాంపియన్ ఇండోనేసియా, రెండు సార్లు రన్నరప్ డెన్మార్క్, బలమైన ఇంగ్లండ్‌తో బరిలోకి దిగనుంది.

## మొక్కుబడిగా పాకిస్థాన్ సూపర్ లీగ్

### చెప్పుకోదగ్గ ప్రదర్శనే కరువు



**న్యూఢిల్లీ:** భారత్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)కు పోటీగా దాయాది పాక్ తమ దేశంలో నిర్వహిస్తున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పిఎస్ఎల్) మొక్కుబడిగా సాగుతోంది. ఈ లీగ్‌లో ఇప్పటి వరకూ చెప్పుకో దగ్గ ఒక్క మ్యాచ్ ప్రదర్శన కూడా లేకపోవడం విశేషం. ఆటగాళ్ల మెరుపులు, విధ్వంశాలు లేకుండానే దాయాది లీగ్ చప్పగా జరుగుతోంది. లీగ్ సీజన్‌లో ఊహించని దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు క్రికెట్‌ను ప్రాణంగా ప్రేమించే పాకిస్థాన్ అభిమానులు ఇప్పుడు స్టేడియాలకు రావడం లేదు. పేషావర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య జరిగిన 11వ మ్యాచ్‌కు కరాచీలోని నేషనల్ స్టేడియం పూర్తిగా ఖాళీగా దర్శనమిచ్చింది. మైదానంలో అభిమానుల కంటే భద్రతా సిబ్బంది ఎక్కువగా ఉండటం గమనార్హం. పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు క్రీడకు దూరమవుతున్నారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నెల 11న మొదలైన పిఎఎస్ఎల్ ఇప్పటికి 11 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇందులో కేవలం ఒకే ఒక మ్యాచ్ ఒకింత ఆసక్తికరంగా సాగింది. ఈ నెల 12న జరిగిన సీజన్ మూడో మ్యాచ్‌లో ముల్తాన్ సుల్తాన నిర్దేశించిన 235 పరుగుల భారీ లక్ష్యాన్ని కరాచీ కింగ్స్ ఛేదించింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు మహ్మద్ రిజ్వాన్, జేమ్స్ విన్స్ ఇద్దరూ తలో సెంచరీ నమోదు చేశారు. ఈనెల 14న జరిగిన సీజన్ ఐదో మ్యాచ్ కూడా కాస్త ఫర్వాలేదనిపించినప్పటికీ ఆ మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఆ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇస్లామాబాద్ యునైటెడ్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ సూపర్ సెంచరీతో మెరిశాడు. అనంతరం పెషావర్ జల్మీ 244 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ 141పరుగలకే కుప్పకూలింది. ఈ రెండు మినహా మిగిలిన 8 మ్యాచ్‌లను చూసేందుకు అభిమానులు సైతం కరువయ్యారు.

## రాజస్థాన్ రాయల్స్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2025 సీజన్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య ఈ నెల 19న జరిగిన జరిగిన మ్యాచ్‌లో ఆర్ఆర్ 2 పరుగుల తేడాతో ఓడిపోయింది. కాగా ఈ మ్యాచ్ ఫిక్సైంది అంటూ ఆరోపణలు వస్తున్నాయి. రాజస్థాన్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సిఎ) తాత్కాలిక కన్వీనర్ జైదీప్ బిహాని ఆరోపించారు. విజయం ఖాయమనుకున్న మ్యాచ్‌లో ఆర్ఆర్ ఎలా ఓడిపోయిందంటూ ప్రశ్నించారు. వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్‌సిఎకు రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ విలువ ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీని ఐదోసారి పొడిగించారన్నారు. ఆర్‌సిఎ ఆధ్వర్యంలో జరిగే అన్ని మ్యాచ్‌లు ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహిస్తున్నాం. అయితే ఐపిఎల్‌కు వచ్చే సరికి జిల్లా పరిషత్ బాధ్యతలు తీసుకుంటుందని, ఐపిఎల్ నిర్వహణ కోసం ఆర్‌సిఎకు మాత్రమే బిసిసిఐ లేఖ పంపించిందన్నారు. కానీ సవాయి మాన్సింగ్ స్టేడియం నుంచి మాకు ఎంఒయూ లేదని రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ చెబుతోంది. ఎంఒయూ లేకపోతేనేం ప్రతీ మ్యాచ్‌కు జిల్లా పరిషత్‌కు రెంట్ చెల్లిస్తున్నారు కదా అని జైదీప్ ప్రశ్నించారు.

## వాణిజ్యం

## అమెజాన్, వాల్‌మార్ట్ కోసం భారత్‌పై అమెరికా ఒత్తిడి!



**వాషింగ్టన్, ఏప్రిల్ 22:** దేశీయంగా దాదాపు 125 బిలియన్ డాలర్ల ఈకామర్స్ మార్కెట్లో తమ సంస్థల పట్టు పెంచేందుకు భారత్ పై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ విషయాన్ని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. న్యూఢిల్లీపై దాదాపు 26శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ చర్చల్లో ఇ-కామర్స్ అంశం కూడా వచ్చింది. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కోసం విస్తృతస్థాయిలో జరుగుతున్న సదస్సుల్లో ఇ-కామర్స్ రంగంలోని అన్ని సంస్థలకు సమాన అవకాశాలు, పరిస్థితులు కల్పించే అంశంపై చర్చ జరిగింది. తాజాగా భారత్ పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ చర్చలపై స్పందిస్తూ, ఇరుపక్షాల ప్రయోజనాలను కాపాడేలా చెప్పుకోదగ్గ పురోగతి సాధించాం. ఇంధన, రక్షణ, వ్యూహాత్మక టెక్నాలజీల రంగంలో సహకారాన్ని బలోపేతం చేసు కొంటాం అని పేర్కొన్నారు. వాల్‌మార్ట్ అధినేత మెక్‌మిలన్ కొన్నాళ్ల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా భారత్‌లో ఇ-కామర్స్ కంపెనీ లకు ప్రభుత్వం విధించిన నిబంధనలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. భారత్‌లో ఫ్లిప్‌కార్ట్ యాజమాన్యం వాల్‌మార్ట్ చేతిలో ఉన్న విషయం తెలి సిందే. భారత్‌లో ప్రైస్‌ఓపెన్ విధానం అమలు చేయాలని ఒత్తిడి చేస్తోంది. దీంతో పాటు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలు దేశీయ రిటైల్ దిగ్గజమైన రిలయన్స్‌తో పోటీపడాలని బలంగా భావిస్తున్నారు. భారత్ లో విదేశీ ఇ-కామర్స్ సంస్థలు కేవలం ఇతరులు తయారు చేసిన వస్తువులను కస్టమర్లకు విక్రయించడా నికే వినియోగించాలన్న నిబంధన ఉంది. అదే భారత్‌కు చెందిన కంపెనీలు తయారుచేసిన వస్తువులు సొంత ప్లాట్‌ఫామ్‌ల్లో విక్రయించుకొనే అవకాశం ఉంది. దీనిని టారీఫేతర అడ్డంకిగా అమెరికా ఆరోపిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పరిమితిని కూడా ఇలానేపోలుస్తుంది. 2006 నుంచి భారత్ దేశీయ మార్కెట్లను తమ కంపెనీలకు తెరిపించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. కానీ, దీనికి తీవ్ర ప్రతిఘటనను ఎదు ర్కొంటోంది. ఇక దీనికితోడు భారత్‌లోని విదేశీ ఇ- కామర్స్ వేదికలు తరచూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ తనిఖీలకు లక్ష్యంగా మారుతున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి.

## మైనర్లకు ఆర్‌బిఐ గుడ్‌న్యూస్..



**ముంబై, ఏప్రిల్ 22:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోని అన్ని బ్యాంకులకు ఒక ముఖ్యమైన ఆర్డర్ జారీ చేసింది. దీంతో ఇప్పుడు 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు సొంతంగా సేవింగ్స్ అకౌంట్ అండ్ ఫిక్స్డ్ డిపాజిట్‌ను ఓపెన్ చేయవచ్చు అలాగే అతను/ఆమె తల్లిదండ్రులు లేదా సంరక్షకుడి సహాయం లేకుండానే అకౌంట్ స్వయంగా మెయింటేన్ చేయవచ్చు. ఇంతకుముందు పిల్లలకి ఇలాంటి అకౌంట్ తెరవడానికి తల్లిదండ్రులు, చట్టపరమైన సంరక్షకుడు అవసరం, కానీ ఇప్పుడు 10 సంవత్సరాల వయస్సు తర్వాత సొంతంగా బ్యాంకుల్లో అకౌంట్ ఇంకా ఎప్డిలు తీసుకోవచ్చు. దీనికి సంబంధించి అన్ని వాణిజ్య బ్యాంకులు అలాగే సహకార బ్యాంకులకు ఒక సర్క్యులర్ జారీ చేయడం ద్వారా ఆర్‌బిఐ ఈ సమాచారాన్ని అందించింది. ఏ వయసు వారైనా తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ద్వారా అకౌంట్ తెరవవచ్చని, కానీ 10 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే వాళ్లే స్వయంగా అకౌంట్ ఓపెన్ చేయవచ్చని అందులో పేర్కొంది. అంతేకాదు అతను/ఆమె తల్లిని సంరక్షకురాలిగా చేయడం ద్వారా కూడా అకౌంట్ తెరవవచ్చు. పిల్లల వయస్సు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే అతను/ఆమె సొంతంగా సేవింగ్స్ ఇంకా టర్మ్ డిపాజిట్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు, నిర్వహించవచ్చు. ..అలాగే పిల్లలు ఎంత డబ్బు జమ చేయాలో, ఎంత వరకు విత్ డ్రా చేసుకోవచ్చో బ్యాంకులు నిర్ణయిస్తాయి. ఇదంతా బ్యాంకు రిస్క్ మేనేజ్‌మెంట్ విధానంపై ఆధారపడి ఉంటుంది. ఈ మైనర్లకు 18 సంవత్సరాలు నిండిన తరువాత బ్యాంకు మళ్ళీ అతను/ఆమె నుండి కొత్తగా సంతకం అండ్ అకౌంట్ మెయింటెనెన్స్ పద్ధతిని తీసుకుంటుంది. పిల్లలకు ఇంటర్నెట్ బ్యాంకింగ్, తిగిలీ/డెబిట్ కార్డ్, చెక్ బుక్ వంటి సౌకర్యాలు ఇవ్వాలా వద్దా అనేది బ్యాంకులు సొంతంగా నిర్ణయించుకోవచ్చు.

## మహీంద్రా ఆటోకు కొత్త చీఫ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** మహీంద్రా ఆటో తన కొత్త అధ్యక్షుడిగా ఆర్ వేలుసామిని నియమిస్తున్నట్లు ప్రకటిం చింది. ప్రస్తుతం ఆటోమోటివ్ టెక్నాలజీ అండ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడిగా ఉన్న వేలుసామి, వీజయ్ నక్రా స్థానంలో తన కొత్త పదవిని చేపడతారు. 1996లో మహీంద్రా అండ్ మహీంద్రాలో చేరిన వేలుసామి, వివిధ స్థాయిలలో కీలక పదవులను చేపట్టారు. ఐసిఇ వాహ నాలు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కూడా ఆయన ప్రధాన పాత్ర పోషిం చారు. మహీంద్రా ఆటో అధ్యక్షుడిగా వేలుసామి లాభ,నష్టాలు, డెలివరీతో సహా కంపెనీ ఆటోమో టివ్ కార్యకలాపాలకు పూర్తి బాధ్యత ఉంటుంది. వ్యవసాయ పరికరాల రంగానికి ప్రస్తుత అధ్యక్షుడు హేమంత్ సిక్కాను దాని బోర్డు మహీంద్రా లాజి స్టిక్స్ లిమిటెడ్ మేనే జింగ్ డైరెక్టర్ అండ్ సిఇఒగా నియమించింది. మునుపటి సిఇఒ రామ్ స్వామినాథన్ పదవీ విరమణ చేసి కొత్త వృత్తిపరమైన అవకాశాలను అన్వేషిస్తున్నారు.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.